



జ్ఞాన యోగం


విచారణ

ప్రజ్ఞా పారమిత








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ప్రజ్ఞాపారమిత

(Perfection of Wisdom)

అనువాదం

ఎస్. రామలింగం

This book is published with the financial Assistance of Tirumala Tirupati Devasthanams under their scheme "Aid to publish Religious Books"

"అధ్యాత్మిక గ్రంథప్రచురణకు సహాయం" అనే పథకం క్రింద
తిరుమల-తిరుపతి దేవస్థానం
ఇచ్చిన ద్రవ్యసహాయంతో ఈ గ్రంథం ప్రచురింపబడింది.

విషయసూచిక

		పేజీ
1.	మనవి మాటలు	
2.	పారమితలు	1
3.	హృదయసూత్రం పరిచయం	41
4.	ప్రజ్ఞాపారమిత హృదయసూత్రం	47
5.	వజ్రచ్ఛేదిక పరిచయం	59
6.	ఆరవ గురువు	61
7.	వజ్రచ్ఛేదిక	78
	<u>అనుబంధం</u>	
8.	ఉపమలు	172

మనవి మాటలు

జపాన్‌లో సద్ధర్మ పుండరీక సూత్రం మీదనే ఒక ప్రత్యేక లైబ్రరీ ఉన్నదట! ప్రజ్ఞాపారమిత సూత్రాలు పెద్దవి చిన్నవి మొత్తం ముప్పై ఎనిమిది ఉన్నాయి. ఈ సూత్రాల ఆధారంగా రచింపబడిన గ్రంథాల సంఖ్య చాలా ఎక్కువే. బహుశా రెండతస్థుల లైబ్రరీ అవసరం కావచ్చు! ప్రజ్ఞాపారమిత వర్గంలో రెండు చిన్న సూత్రాలకు గౌరవం ఎక్కువ. మొదటిది ప్రజ్ఞాపారమిత హృదయసూత్రం, రెండవది వజ్రచ్ఛేదిక ప్రజ్ఞాపారమిత సూత్రం. ఈ రెండు కూడా సామాన్యులకు అర్థం కాని సూత్రాలే. అర్థం కాకపోయినా కేవలం పఠనం వల్లనే ఎంతో మేలు కలిగించేవిగా ప్రజలు భావించి రోజూ పారాయణం చేస్తుంటారు. తెలుగు పాఠకులకు ఈ రెండు మహత్తర పారాయణ సూత్రాలను ఒకటిగా అందివ్వాలనే ప్రయత్నం ఇది.

ఈ పుస్తకంలో ఏవో అర్థాలు, వివరణలు ఉన్నా అవి ఈ అనువాదకుడు తనకు తానే చెప్పుకొన్నవి. అధ్యాత్మ గ్రంథాలనుండి తనకు ఉపయోగమైన అర్థాన్ని గ్రహించుకొంటేనే మేలు. పాఠకులు కూడా ఇలానే ఎవరికివారు తమకు ఉపయోగమైన రీతిలో అర్థం గుంజుకోవచ్చు. అసలు ఏమీ అర్థం కాకపోయినా ఫరవాలేదు. కేవలం పఠనం వల్ల కూడా ప్రయోజనం కలుగుతుంది. గంగోత్రి నుండి

సాగరం వరకు ప్రవహించే పుణ్య భాగీరథీ జలంలో మునక వేసి
ం గడించదలచినవాడు ఎక్కడో ఒకచోట తనకు వీలున్నచోట
క వేసి పుణ్యం గడిస్తాడు. అలాగే ప్రజ్ఞాపారమిత సూత్రాల
ంలోనూ. లక్షపంక్తుల గ్రంథం నుండి ఏకాక్షర గ్రంథం వరకు
గ్రంథాలు ప్రజ్ఞాపారమితవర్గంలో ఉన్నాయి. బహుళ ప్రచారంలో
చిన్న గ్రంథాలయిన హృదయసూత్ర మరియూ వజ్రచ్ఛేదిక. బౌద్ధం
న్ని రెండు పదాల్లో కుదించి చెప్పమంటే అహింస, శూన్యత అనే
పదాల్లో చెప్పవచ్చు.* ఈ ప్రజ్ఞాపారమిత సూత్రాల్లో ఏ పేజీ
నా శూన్యతా సింహనాదం తప్ప ఇంకేమీ ఉండదు. మొత్తం
న్ని ఒక క్రమ పద్ధతిలో బోధించే విధానం ఇప్పటికీ అమలులో
ఏకైక దేశం టిబెట్టు. అక్కడి విహారాల్లో చేరినవాళ్లకు మొదట్లోనే
పారమిత చెప్పరు. వసుబంధు విరచిత అభిధర్మకోశం కొన్నేండ్లు
యనం చేశాక ఆపైన ధర్మకీర్తి విరచిత బౌద్ధతర్క గ్రంథాలతో
పడుతారు. ఆపైన ఇతర బౌద్ధ శాస్త్రగ్రంథాలు చదివి మధ్యమక
గ్రంథాలు కూడా ముగించి ప్రజ్ఞాపారమిత సూత్రాలు తీసుకొంటారు.
ఏండ్లపైగా సాగే విద్యావిధానం ఇది! ఈ సూత్రాలు మనకు
కాకపోవడానికి ప్రధాన కారణం పైన తెలిపిన అధ్యయనక్రమం

---

*ం సమాసతో ఽహింసాం వర్ణయంతి తథాగతాః
న్యతామేవ నిర్వాణం కేవలం తదిహోభయమ్
-ఆర్యదేవుని చతుశ్శతకం (12-23)

మనకు లేకపోవడమే. అది మనకు సాధ్యమయ్యేదిగానూ కనిపించడం లేదు. విద్యాశ్రమకు దూరమైన మనకు మిగిలిన ఆశాకిరణం ఒకటే. శ్రద్ధ, వినయం, గౌరవం, శరణగమనం, ప్రార్థన, స్తుతి మొదలగు అంగాలతో విరాజిల్లే భక్తి మార్గము. బౌద్ధంలో ఈ మార్గమూ శ్రద్ధాచరితుల కోసం ఉండనేయున్నది. భక్తులయినవారు ప్రజ్ఞాపారమిత వినడానికి తగినవారు కనుక భక్తుల నడవడిక సాధారణంగా ఏ తీరుగా ఉంటుందో తెలపడం కోసం పారమితలు అనే శీర్షికతో ఈ పుస్తకం మొదలవుతుంది. దీనిని స్వంతంగా చెప్పకుండా శాంతిదేవుని దివ్యబోధల ఆధారంగాను ఇతర బౌద్ధగ్రంథాల ఆధారంగానూ చెబుతాను.

పారమితలు

ప్రజ్ఞాపారమితను సమీపించాలంటే అధ్యాత్మ జీవితం బోధిచిత్తంతో (altruistic mind) *మొదలవ్వాలి. స్వార్థ సంబంధమైన ఆశయాలు ఏవీ లేకుండా "ఇతరులకు నేను ఎలా సహాయపడగలనో" అనే చిత్తం కలిగియుండాలి. బోధిచిత్త స్వీకారం చేసినవాడు మనస్సులో ఇలా అనుకొంటాడు:*

బోధిచిత్తం

"అంధకార బంధురంగా ఉన్న నా జీవితానికి బోధిచిత్తమే సూర్యోదయమయ్యింది. వ్యర్థచింతనలతో నికృష్టమైన ఆశయాలతో అధోగతిముఖంగా పయనిస్తున్న నన్ను అగాధంలో పడిపోనీయకుండా కాపాడిన మాత బోధిచిత్తం. నాకింక భయం లేదు. గతంలో చేసిన పాపాలన్నీ బోధిచిత్త స్వీకారంతో దగ్ధమైపోతాయి. ఈ సంసార సాగరం నాకిక గోష్పదంతో సమానం. బోధిచిత్తానికి పోలిక చెప్పాలంటే హాటక ప్రభాసమే (gold making elixer). దాని స్పర్శ సోకగానే హీనలోహం బంగారం అయిపోతుంది. అలాగే పృథక్ జనుడుగా (worldling) ఉన్న నేను బోధిచిత్త స్పర్శ సోకిన క్షణంలో జినసుతుడను (spiritual son of Buddha) అయిపోతాను. వశిరాజమహామణికి మించిన శ్రేష్ఠవస్తువు లోకంలో లేదు. అలాగే బోధిచిత్తానికి మించిన

ఉన్నతాశయం మరొకటి లేదు. బోధిచిత్తానికి మించిన పుణ్యరత్నం వేరొకటి లేదు. గంగానది ఇసుక రేణువులు ఎన్ని ఉన్నాయో అన్ని స్తూపాలు చైత్యాలు మందిరాలు విగ్రహాలు నిర్మించి పూజలు చేస్తే లభించే పుణ్యంకన్నా కోటిరెట్ల పుణ్యం కేవలం బోధిచిత్త స్వీకారంతోనే లభిస్తుంది.

"బోధిచిత్తం వల్ల కలిగే పుణ్యానికి రూపం (form) ఏర్పడే పక్షంలో దాన్ని ఇముడ్చుకోవడానికి ఈ ఆకాశధాతువు (infinite Space) చాలదు.

"సర్వశ్రేష్ఠమైన బోధిచిత్తరత్నాన్ని కలిగినట్టి బోధిసత్త్వులకు నమస్కరిస్తున్నాను. బిడ్డ తన్నితే తల్లికి కోపం రానివిధంగా అపకారం చేసినవారి పట్ల కూడా మైత్రీభావం (loving kindness) కలిగిన బోధిసత్త్వులను శరణు పొందుచున్నాను."

* * *

ప్రజ్ఞాపారమిత కోసం తపించేవాడికి భక్తి, శరణాగతి, ప్రార్థన, పూజ, శ్రద్ధ అనేవి చాలా అవసరం. భక్తి శ్రద్ధలు అనగానే చైనా అవ్వకథ జ్ఞాపకం వస్తున్నది.

శ్రద్ధ

చైనాదేశంలోని ఒక ఊరి నుండి కొందరు వర్తకులు భారతదేశానికి ప్రయాణమయ్యారు. ఆ ఊరిలో ఒక ముసలావిడ ఆ వర్తకులతో "నాయనలారా, బుద్ధుని జన్మభూమికి వెళ్తున్నారు. మీరెంతో అదృష్టవంతులు! నేనొక అభాగ్యురాలిని. ఆ అదృష్టం నాకు లేదు.

మిమ్మల్ని మరీమరీ ప్రార్థిస్తున్నాను. ఆ దేశం నుండి తిరగి వచ్చేటప్పుడు మరచిపోకుండా నాకోసం బుద్ధుని అవశేషం (relic) ఒకటి తీసుకరావాలి. నా పూజా మందిరంలో ఉంచి పూజించుకొంటాను" అని ప్రాధేయపడింది.

"ఇదొక పిచ్చిది. బుద్ధుని అవశేషాలు భారతదేశం బజారుల్లో లభించే కొనుగోలు వస్తువు అనుకొంటూ ఉంది" అని మనస్సులో అనుకొని పైకి "అలాగే అవ్వా, తప్పక పట్టుకొస్తాము" అన్నారు వర్తకులు.

మూడేండ్ల తరువాత ఆ వర్తకులు తిరిగి స్వస్థలం చేరుకొన్నారు. ఊరి పొలిమేరకు వచ్చాక ఒక వర్తకుడికి ఆ ముసలావిడ విన్నపం జ్ఞాపకం వచ్చింది. అతని ఇల్లు ఆమె ఇంటి ప్రక్కనే. వట్టి చేతుల్తో వెళ్లి ఆ ముసలావిడ తిట్టే తిట్లు తినడం ఎందుకని భావించి అటూ ఇటు చూశాడు. దారికి ప్రక్కగా చచ్చిపడియున్న శునకం కనిపించింది. దాని పంటిని ఒకటి ఊడబెరికి బాగా కడిగి ఒక బరిణలో పెట్టి ఆ అవ్వకిచ్చాడు. ఆమె ఆనందానికి అవధుల్లేవు.

కొన్నాళ్లకు ఆ అవ్వ ఇల్లు ఒక యాత్రాస్థలం అయిపోయింది. బహుదూర ప్రాంతాలనుండి కూడా భక్తులు వస్తున్నారు. అక్కడ వరసలో నిలబడి ఆ దంతాన్ని దర్శనం చేసి పూజించి వెళ్తున్నారు. ఈ భక్తుల వెల్లువను చూసి ఆ వర్తకుడు "మూఢజనులు" అని మొదట ఉపేక్షించి ఊరుకొన్నాడు.

"దంతం ఒకవిధమైన కాంతితో ధగధగ మెరుస్తున్నది" అని చూసివచ్చినవాళ్లు చెబుతుంటే ఉండబట్టలేక తనూ వరసలో నిలబడి చూసివచ్చాడు. అతని మనస్సు గందరగోళం అయింది. పాపభీతి

పట్టుకొనింది. ఆ దంతం తను ఇచ్చిందే. కానీ అప్పుడు లేని కాంతి ఇప్పుడది వెదజల్లుతూ ఉంది. బుద్ధుని దంతం పేరిట శునకదంతానికి పూజలు జరుగడం అతనికి మహాపచారంగా తోచింది. ఇక ఉపేక్షించి ఊరుకోరాదని నిశ్చయించాడు. అతను బాహ్యుడు (outsider) కాదు. త్రిరత్న శరణు పొందిన ఉపాసకుడు. కనుక ఆ అపచారాన్ని ఆపాలని నిశ్చయించి అసలు విషయం బయటపెట్టాడు. కానీ ఏం లాభం? అసలు విషయం బయటపడినా ఆ దంతం కాంతి అలానే ఉంది. మాయమైపోలేదు. ఆ అవ్వ యొక్క భక్తి శ్రద్ధల ప్రభావం వల్ల ఆ దంతానికి కూడా ప్రభావం సంక్రమించి దివ్యమైన చైత్యంగా (divine object of worship) మారిపోయింది!

* * *

ప్రజ్ఞాపారమితను అన్వేషించేవాడు అనుత్తర పూజ (supreme worship) చేసేవాడుగా ఉంటాడు. వందనం, పూజ, శరణగమనం, పాపదేశన (confession of sins), *అనుమోదనం* (rejoicing in good works of others), *అధ్యేషణ (prayer/invitation to Buddha to teach dharma), యాచన (requesting Buddha not to abandon living beings), పరిణామన (transfer of merit) చేసేవాడుగా ఉండాలి. పాపదేశన విధానం ఇలా ఉంటుంది:*

పాపదేశన

"బోధిచిత్త రత్నాన్ని నేను స్వీకరిస్తున్న ఈ శుభసమయంలో ఓ తథాగతులారా, నా పూజను స్వీకరించండి. లోకంలోని పుష్పాలను,

ఫలాలను, పుణ్యజలాలను ఇంకా ఇతర పూజాద్రవ్యాలను మానసికంగా మీ పాదపద్మాలకు సమర్పిస్తున్నాను. మహాకృపాత్ములారా, నేనొక అపుణ్యాత్ముడను. మహాదరిద్రుడను. మీ పూజకోసం ఇవ్వదగినదేదీ సొంతంగా నావద్ద లేదు. లోకనాథులారా, నా మీద కరుణతో నా ఈ మానసిక పూజను స్వీకరించి నన్ను అనుగ్రహించండి. నేను మీకు సమర్పించగలిగినది ఒకటే ఒకటి నా అధీనంలో ఉన్నది. అది ఈ దేహమే. ఓ కరుణా సముద్రులారా, నన్ను మీ దాసానుదాసుడుగా భక్తితో సమర్పించుకొంటున్నాను. ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువులో ఎన్ని అణువులున్నాయో అన్ని సాష్టాంగ నమస్కారములు మీకు చేస్తున్నాను. గతంలో నేను చేసిన తప్పిదాలను మీ ముందు బహిర్గతం (confess) చేస్తున్నాను. దశదిశల్లో ఉన్నట్టి బోధిసత్త్వులారా, చేతులు జోడించి మీకు నమస్కరిస్తున్నాను. నా అత్యయదేశనాన్ని (confession of sins), ఏమీ దాచిపెట్టకుండా మీముందు ప్రకటపరుస్తున్నాను. మీ ఉపదేశాల విలువను గ్రహించలేకపోయినందువల్ల నా గతజీవితం గాఢాంధకారంగా గడిచిపోయింది. మరణం అనేది ఒకటి అవశ్యం ఉందనే సత్యాన్ని గుర్తించనందువల్ల నా గతజీవితంలో అనేక తప్పిదాలు జరిగిపోయాయి. ఇష్టులు, అనిష్టులు; మిత్రులు,శత్రువులు; స్వకీయులు, పరకీయులు–ఇలా విభాగం చేసుకొని లెక్కలేనన్ని అకృత్యాలు చేశాను. చేయించాను. ఇతరులు చేస్తుంటే చూసి ఆనందించాను. ఇపుడు పశ్చాత్తాపంతో తపించిపోతూ మిమ్మల్ని ఆశ్రయిస్తున్నాను.

"ఎప్పుడో ఒకప్పుడు అన్నిటికీ మంగళం పాడేసి (full stop పెట్టేసి) ఇక్కణ్ణుంచి వెళ్లిపోవలసినవాడిననే తెలివి లేకపోవడం వల్ల చాలా అనర్థం జరిగిపోయింది. అనవసరంగా జీవితాన్ని స్పర్ధలు వైషమ్యాలతో పంతాలు పట్టింపులతో పగప్రతీకారాలతో సాధింపులు వేధింపులతో అలజడిపాలు చేసుకొన్నాను. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకొంటే అంతా ఒక కలలాగా అనిపిస్తున్నది. గతకాల అనుభూతులన్నీ (past experiences) ఇప్పుడు కేవలం స్మృతులుగా మిగిలిపోయాయి. ఆయా దశల్లో నా మనస్సును పూర్తిగా ఆక్రమించుకొన్న ఆయా వ్యక్తులు ఇష్టులైతేనేమి అనిష్టులైతేనేమి చాలామంది ఇప్పుడసలు ఈ లోకంలోనే లేరు. మరికొందరు ఇప్పుడు ఎక్కడ ఎలా బ్రతుకులీడుస్తున్నారో కూడా తెలియదు. ఒకరిద్దరు ఎక్కడైనా ఎప్పుడైనా అనుకోనివిధంగా ఎదురవుతారు. కాని నా పట్ల వాళ్ల మాటలో తీరులో చూపులో ఒక అపరిచితవ్యక్తిని చూసేవిధమైన ఉదాసీనత, ముభావం కనిపిస్తుంది. కాని నేను ఆయా దశల్లో వీళ్ల సంబంధంగా నా మనస్సును ఎంత అల్లకల్లోలం చేసుకొన్నాను! మరణ చింతన లేకపోయినందువల్ల కలిగిన అనర్థమిది. ఈ అనిత్య జీవితంలో ఎవరు ప్రియులు? ఎవరు అప్రియులు? ఈ ఆయుష్షు అనే సంపదకు దినదినం వ్యయమే గానీ ఆదాయం లేదు. చావకుండా ఎల్లకాలం ఇక్కడే ఉండబోతున్నానా?

"మరణ సమయంలో త్రాణంగా (protection) వెంట నిలిచే పుణ్యసంపదను ఆర్జించకుండానే వృథాగా జీవితాన్ని నెట్టివేశాను.

జగన్నాథులారా, ఇది తలచుకొంటే నాకు చాలా భయంగా ఉన్నది. మిమ్మల్ని శరణుగోరుతున్నాను. మీ ఉపదేశాలను ఇకమీందట ఉల్లంఘించనని మాట ఇస్తున్నాను. నా తప్పులను క్షమించి నన్ను ఆదుకోండి. ఓ సమంతభద్రా, మంజుఘోషా, అవలోకితేశ్వరా, ఆకాశగర్భా, క్షితిగర్భా, వజ్రపాణీ, నా ఆర్తరవములు మీకు వినిపిస్తూనే ఉన్నాయి. పశ్చాత్తాపతప్తుడనై మీ శరణుగోరి అర్థిస్తున్నాను. మీ కరుణాకటాక్షములను నాపై ప్రసరింపజేసి నన్ను అనుగ్రహించండి. మీ అనుగ్రహబలం వల్లనే నేను ఈ సంసారపంకం నుండి బైటపడగలను. నేను ఏకాకిని, అసహాయుడను. ఏ క్షణంలో ఈ జీవలోకాన్ని వదలి తెలియని లోకాలకు ఒంటరి ప్రయాణం చేయవలసివస్తుందో తెలియదు. నన్ను కరుణించండి. చేతులు జోడించి మరీమరీ ప్రార్థిస్తున్నాను. దయాసముద్రులారా, మీరే నాకు రక్ష. నా భయాందోళనలను శీఘ్రంగా పోగొట్టండి. మీ ఆశ్రయబలం పొందిన నేనిక నిర్భయంగా ఉంటాను.''

* * *

ప్రజ్ఞాపారమితా భక్తుడు తాను గడించే పుణ్యాన్ని కూడా ఎప్పటికప్పుడు పరిణామనం (transfer) చేసి వేస్తుంటాడు.

పరిణామనం

"నా పూజ వలన, పాపదేశనం వలన పుణ్యానుమోదనం వలన నాకు ఇప్పుడు సంక్రమించిన పుణ్యం సర్వసత్త్వహితం కోసం పరిణమించుగాక! వ్యాధిపీడితులకు ఔషధం అగుదునుగాక! వైద్యుడను,

ఉపస్థాయకుడను (nursing person) అగుదునుగాక! ఆకలిదప్పికలచే అలమటించు జీవులకు అన్నపానీయములగుదునుగాక! లేమి వలన బాధపడుచున్న పేదప్రజలకు అక్షయనిధిని అగుదునుగాక! దిక్కులేని దీనజనులకు రక్షకుడనగుదునుగాక! దారి తప్పిన జనులను గమ్యానికి చేర్పించువాడినగుదునుగాక! సంసారనదిని దాటదలచినవారికి నేను నావను, సేతువును (bridge) అగుదునుగాక! ప్రజలకు కల్పవృక్షం, కామధేనువు, చింతామణి, భద్రఘటం, సిద్ధవిద్య, మహోషధి అగుదునుగాక (ప్రజలు కోరినవాటిని తక్షణమే ఇవ్వగల శక్తిమంతుడనగుదును గాక).

"నిర్వాణానికి మరో పేరు సర్వత్యాగం. నా మనస్సు నిర్వాణాన్ని కాంక్షిస్తున్నది. అన్నీ వదలివేయవలసిఉంది. కనుక నా పుణ్యాన్ని సత్త్వహితం (welfare of all living beings) కోసం సమర్పించడం (dedicate చేయడం) మంచిదికదా!

"బోధిసత్త్వులు నడిచిన మార్గంలోనే నేనూ పయనిస్తాను. ఆ మహాత్ములు బోధిచిత్త స్వీకారం చేసి ఎలా ఉద్యమించారో ఆ ప్రకారమే నేను ఉద్యమిస్తాను. బోధిచిత్తాన్ని స్వీకరించిన నా జన్మ ధన్యమయ్యింది. సుదుర్లభమైన మానవజన్మకు న్యాయం చేయగలిగాను. ఈ క్షణం నుండి నేను జినసుతుడను (spiritual son of Buddha). ఇక నా కులం బుద్ధకులం. ఈ నిర్మలమైన బుద్ధకులానికి కళంకం తెచ్చే పని ఏదీ చేయను. నా పురాకృత సుకృతం వల్ల లభించిన రత్నమిది (బోధిచిత్తం). మృత్యువును నాశనం చేసే రసాయనమిది. దారిద్ర్యాన్ని

నిర్మూలించే నిధి ఇది. వ్యాధిని శమింపజేసే దివ్యౌషధమిది. సాంసారిక మరుభూమిలో (desert) పయనించి అలసిన జనులకిది విశ్రామ మహావృక్షం. దుర్గతిని (bad migrations) దాటిపోదలచిన వారికిది సామాన్యసేతువు (universal bridge). క్లేశ ఉపశమనానికి ఉదయించిన చల్లని చంద్రుడిది. అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేసే సూర్యబింబమిది. సద్ధర్మక్షీరాన్ని మథించగా ఉద్భవించిన నవనీతమిది (వెన్న). జగజ్జనులారా, మిమ్మలనందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాను. రండి, త్వరపడండి. బుద్ధత్వం కోసం ఉద్యమించండి. ఆ ఉద్యమంలో మీకు సుఖమూ లభిస్తుంది, సుగతత్వమూ లభిస్తుంది."

*　　*　　*

వాక్శుద్ధి

అజాగ్రత్తగా మాట్లాడే మాటల వల్ల కలిగే అనర్థాలు ఇన్నీ అన్నీ కావు. జీవితంలో ఎక్కువ నష్టం ఈ అజాగ్రత్త వల్లనే. కనుక ప్రజ్ఞాపారమితా ప్రేమికుడు మాటిమాటికీ మాటల విషయంలో ఇలా జ్ఞాపకం చేసుకొంటుంటాడు:

"నా మాటల విషయంలో బహుజాగరూకత వహిస్తాను. అవలీన వచనములు (నిరుత్సాహకరమైన నీరసమైన మాటలు = despondent words) పలుకను. వ్యవకీర్ణ వచనములు (disconnected = అసంబద్ధ వచనములు) పలుకను. అవస్యంద వచనములు (misrepresenting) పలుకును. ఉజ్వాల వచనములు (inflammatory) పలుకను. రాగానునీత వచనములు (provocative of passions) పలుకను.

ప్రాకృత వచనములు (vulgar) పలుకను. న ముఖసాక్ష్యవరోపణా వచనములు (nothing to discredit any eye-witness) పలుకను. అసంరక్షిత వచనములు (unrestrained) పలుకను. వ్యాపాద సంధుక్షి వచనములు (exciting malice, ill will) పలుకను. చంచల వచనములు చపల వచనములు (very loose talk) పలుకను. నటరంగ వచనములు (fiction) పలుకను. క్షుణ్ణవ్యాకరణ వచనములు (confused in de-tails) పలుకను. స్వపక్ష ఉత్కర్షవచనములు (partial to one's own side) పలుకను. పరపక్ష నిగ్రహవచనములు (unfair to the other side) పలుకను. ఆభిమానిక వచనములు (show of self-conceit) పలుకను.

"నా మాటలు స్నిగ్ధంగా (friendly), మృదువుగా (gentle), మనోజ్ఞంగా(pleasant), మధురంగా(sweet), ప్రియకరణిగా(agreeable), కర్ణసుఖంగా (pleasing to the ear), హృదయంగమముగా (reach-ing the heart), ప్రేమణిగా (affectionate), వర్ణవిస్పష్టంగా (clear to the ear), విజ్ఞేయంగా (clear to the understanding) ఉండేవిధంగా జాగ్రత్త పడుతాను."

* * *

క్షాంతి

క్షాంతి లేనివాడు ప్రజ్ఞాపారమిత కోసం ప్రయాస పడడం వృథా. క్షాంతి మూడు రూపాలు కలిగియుంటుంది.

1. దుఃఖఅధివసనాక్షాంతి (patient endurance of pain and hardship),

2. పరాపకారమర్షణక్షాంతి (patient endurance of wrong done by others),

3. ధర్మనిధ్యానక్షాంతి (acceptance/acquiescence by having insight into things and events). *ఈ త్రివిధ క్షాంతిని సాకారంగా (concrete గా) చూడదలిస్తే కుణాలుడు సరిపోతాడు.*

అశోక చక్రవర్తి పట్టమహిషి పద్మావతీదేవి కుమారుడు ధర్మవివర్ధనుడు. అతని నేత్రములకు అసాధారణమైన శోభ (beauty) ఉండడం వల్ల కవుల కావ్యాల్లోని ఉపమానాలు ఏవీ కూడా ఆ నేత్ర రామణీయకతను వర్ణించడానికి సరిపోయేవి కాదు. హిమాలయాల్లో మాత్రమే కనబడే కుణాల పక్షి కన్నుల వంటి సుందరమైన కన్నులు కలిగినవాడని ప్రజలు చెప్పుకోవడంతో అతనికి కుణాలుడు అనే పేరు వాడుకలోకి వచ్చింది.

కుణాలుడు చిన్నప్పటినుండి స్థవిర ఉపగుప్తుని వద్ద అధ్యాత్మ శిక్షణను పొందాడు. జీవితానికి ఎందుకూ పనికిరాని అయోమయవిద్యగా అధ్యాత్మవిద్య మారిపోవడానికి కారణం ఆ విద్యా దోషం కాదు. దానిని ప్రవచించే వక్తల దోషమే. దుఃఖం నుండి విముక్తిని పొందే ఉపాయాలను తెలిపేది అధ్యాత్మ విద్య. శరీరానికి కలిగే ఎలాంటి బాధనైనా (దుఃఖం) తట్టుకొనగలిగే శక్తినిచ్చే ఒకానొక ధ్యానాన్ని ఉపగుప్తుడు కుణాలునికి నేర్పి బాగా అభ్యసింపజేశాడు.

దాని పేరు "సర్వధర్మ సుఖాక్రాంతి సమాధి." మానసికంగా కలిగే బాధలను (శోకం) తట్టుకొనగలిగే ప్రజ్ఞావాక్యాలనూ బోధించి బాగా మననం చేయించాడు. ఉపగుప్తుని శిక్షణ వల్ల కుణాలుడు యౌవన దశకు వచ్చేసరికే మొత్తం జీవితం పట్ల చక్కని అవగాహన కలవాడయ్యాడు. అనాత్మ చింతన, అనిత్య చింతన, దుఃఖసత్య చింతన వల్ల అతని చిత్తం చాలా పరిపక్వత (maturity) చెందింది. ఆ పరిపక్వత వల్ల అతని మాటలో చూపులో నడతలో ఎలాంటి వెకిలితనం కనిపించేది కాదు. అతణ్ణి చూసి ప్రజలు, "మనం బుద్ధుణ్ణి చూడలేదు కానీ బుద్ధుడు ఎలా నడిచేవాడు ఎలా మాట్లాడేవాడు అనే విషయాన్ని కుణాలుణ్ణి చూసి ఊహించుకోవచ్చు" అనుకొనేవారు. కుణాలుణ్ణి చూసినపుడు, తలచినపుడు అశోకచక్రవర్తి ఆనందంతో పరవశించిపోతూ "నా వారసుడు" అనుకొనేవాడు.

విద్యాభ్యాసం పూర్తయ్యాక కుణాలునికి వివాహం అయ్యింది. భార్య పేరు కాంచనమాల. వివాహం అయిన కొంతకాలానికి అశోకుడు అతణ్ణి తక్షశిలకు రాజప్రతినిధిగా నియమించాడు. ప్రయాణానికి ముందు కుణాలుడు అందరి వద్ద సెలవు తీసుకొంటూ పినతల్లి అయిన తిష్యరక్షిత నివాసానికి వెళ్లాడు. తిష్యరక్షిత ప్రౌఢవయస్కురాలు. కుణాలుణ్ణి తన మందిరంలో ఏకాంతంలో చూసిన ఆ క్షణంలో ఆమెలో ఒక వింత కోరిక బలంగా కలిగింది. అంతకు పూర్వం ఎన్నోసార్లు కుణాలుణ్ణి జనం మధ్యలో చూసియున్నది. మాట్లాడియున్నది. అప్పుడు లీలామాత్రంగా కూడా తలెత్తని అనుచితవాంఛ ఇప్పుడు

బలంగా బుసలుకొట్టి పడగ ఎత్తింది. కుణాలుడు బుషితుల్యుడు. తిష్యరక్షిత భగ్నమనోరథ అయింది. ఆమె 'అహం' దెబ్బతినింది. వాంఛ, ప్రతీకారవాంఛగా రూపాంతరం చెందింది. అతణ్ణి సర్వనాశనం చేయాలని నిశ్చయించుకొనింది.

కొన్నేండ్లు గడిచింది. అశోకచక్రవర్తి అస్వస్థుడై కొన్నాళ్లపాటు అపస్మారక స్థితికి లోనయ్యాడు. ఆ సమయంలో తిష్యరక్షిత రాజముద్రికను తన అధీనంలో ఉంచుకొనింది. కుణాలుని మీద పగ సాధించే అవకాశం ఆమెకు అప్పుడు లభించింది. రాజముద్రిక బలంతో కుతంత్రం నడిపింది. ఈ విధ్వంసక కార్యంలో మాత్రం ఆమె భగ్నమనోరథ కాలేదు. కుణాలుడు పదవి కోల్పోయాడు. కన్నులు పెకలింపబడినవాడయ్యాడు. తక్షశిల నుండి గెంటివేయబడినవాడున్నూ అయ్యాడు.

భార్య కాంచనమాల అతణ్ణి నడిపిస్తూ పాటలిపుత్రానికి ప్రయాణమయ్యింది. కొన్ని నెలల పాటు అనేక మజిలీలుగా సాగిన ఆ సుదీర్ఘ ప్రయాణంలో కుణాలుడు తనకు తెలిసిన విద్యతో జీవికను (livelihood) గడిస్తూ ప్రయాణించాడు. వీణను అద్భుతంగా మీటుతూ జనులను ఆ వీణావాదనంతో రంజింపజేస్తూ భిక్షను గడిస్తూ ప్రయాణించాడు. చివరకు భార్యాభర్తలు పాటలిపుత్రం చేరారు. అక్కడెవ్వరూ వీళ్లను గుర్తుపట్టలేదు. ముష్టివాళ్లనే భావమే వాళ్లకు కలిగింది. ఒకనాడు పాటలిపుత్రం రాజమార్గం ప్రక్కన ఉన్న ఒక విశాలవృక్షం క్రింద కూర్చొని కుణాలుడు వీణను మీటుతున్నాడు.

ఏదో పనిమీద హడావిడిగా అటు వెళ్లున్న ఆస్థాన సంగీత విద్వాం
ఆ వీణావాదనను విని ఠక్కున ఆగాడు. "ఆశ్చర్యం! పరమా
ఇంత దివ్యంగా వీణను పలికించగలిగేది ఒక్క కుణాలుడే. ఈ ముష్టి
ఇది ఎలా సాధ్యమయింది? కుణాలుని వద్ద నేర్చుకొన్నాడా? అసం
ఒకరు నేర్పితే మరొకరు నేర్చుకొనే విద్య కాదది. ఒక్క కుణాలు
వచ్చిన విద్య అది. అతనితోనే అంతరించిపోయేదిన్నూ. కానీ ఈ
బిచ్చగాడు అచ్చం కుణాలునిలా వీణను పలికిస్తున్నాడు.
వింత ! కనుక్కొంటాను" అనుకొని అతని సమీపానికి పోయి "
ఈ వీణావాదనను నీకు కుణాలుడు నేర్పాడా?" అని ప్రశ్నించాడు
కంఠధ్వని ఎవరిదో కుణాలుడు గుర్తించి "ఆచార్యా, అభివాదం.
విద్యను ఎవరినుండీ నేర్చుకోలేదు. ఎవరికీ నేర్పనూ లేదు. కుణా
నేనే" అన్నాడు.

* * *

అశోకచక్రవర్తి సభాభవనమది. అమాత్యులు, సేనా
ఇంకా అనేక ప్రముఖులు ఆసీనులై యున్నారు. సింహాసనం ది
తలెత్తి చూడడానికి కూడా వాళ్లలో చాలా మందికి భయం వేస
సింహాసనం మీద వృద్ధసింహంలా రౌద్రాకారంతో అశోకచక్రవర్తి ఆ
యున్నాడు. అక్కడ చాలామందికి అది నమ్మశక్యంకాని కొత్త అన
వృద్ధ సేనాపతులు కొందరికి మాత్రం ఆ రౌద్రరూపం అనుభ
ముప్పై ఏండ్ల క్రిందట కళింగ యుద్ధభూమిలో ! కుణాలుడు
సంగీత విద్వాంసుని దృష్టిలో పడిన తరువాత ఒకటి వెంట

గంగా అనేక సంఘటనలు జరిగాయి. తిష్యరక్షిత నడిపిన కుతంత్రతం లుగులోకి వచ్చింది. ఆమెకు శిక్ష విధించడానికి ఏర్పాటైన సభ అది. ాశోక చక్రవర్తి చండాశోకునిలా మండిపోతున్నాడు. తిష్యరక్షితను ్రతిహింసలు పెట్టి చంపవలసినదిగా ఆజ్ఞ ఇవ్వబోతున్నాడు. "నాన్నా" ునే మధురాతి మధురమైన కంఠస్వరం విని ఆగాడు. ఆ పిలుపు, ుక్కనే మరో ఆసనం మీద కూర్చునియున్న కుణాలునిది. లేచి ేతులు జోడించి ఇలా విన్నవించాడు: "మన ఆచార్యదేవుడు స్థవిర ఉపగుప్తుడు నిరుపధిశేష నిర్వాణం* పొంది ఇప్పటికి సరిగ్గా ుదేండ్లయ్యింది. అయినప్పటికీ ఆ మహానుభావుని మంగళప్రదమైన ూపం నాకు ఇప్పటికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తూనే ఉంది. నా ్కర్మగతిని ముందుగానే చూడగలిగిన అభిజ్ఞా సంపన్నుడాయన. కర్మగతిని మార్చడం సాధ్యం కాదని తెలిసిన ఆయన నాకు దాన్ని తట్టుకొని ిలబడగలిగే శిక్షణ ఇచ్చి వెళ్లాడు. నా శరీరానికి బాధగానీ మనస్సుకు శోకంగానీ హృదయానికి కొరతగానీ ఎవరివల్లా నాకు కలుగలేదు. నేత్రములు లేకపోవడం వల్ల మగధ రాజ్య సింహాసనాసీనతకు అర్హతను కోల్పోయాను కానీ దీన్ని ఒక నష్టంగా నేను భావించడం లేదు. అశోకచక్రవర్తికి పుత్రుడనే భావన కూడా నాకు లేదు. ఉపగుప్తులవారి

---

* దేహంతో జీవించియున్నప్పటి నిర్వాణం సోపధిశేష నిర్వాణం. దేహం వదిలాక నిరుపధిశేష నిర్వాణం.

అనుగ్రహం వల్ల నేను ధర్మరాజపుత్రుడనయ్యాను (spiritual son of Buddha). ఆయన కల్యాణమిత్రత్వ భాగ్యం (spiritual guidance) నాకన్నా మీకే ఎక్కువ లభించిందికదా! ఆయన నిర్దేశించిన విధంగా మీరు ఆసేతుహిమాచల పర్యంతం లెక్కలేనన్ని చైత్యాలు, స్తూపాలు నిర్మించారు. సద్ధర్మవ్యాప్తికి అహోరాత్రాలు శ్రమించారు. మీరు గడించినంత పుణ్యారాశిని ఇంకే చక్రవర్తీ గడించలేదు. గడించబోరు. ఇంతటి పుణ్యరాశి కూడా ఒక్క క్షణ ద్వేషచిత్తం, క్రోధచిత్తం వల్ల దగ్ధమైపోగలదని కదా తథాగత వచనము. ముప్పై ఏండ్ల క్రితం మీ జీవితంలో మహత్తరమైన మార్పుకు కారణమైన భదంత ఉపగుప్తుణ్ణి ఒక్కసారి స్మరించండి. తథాగతుని కరుణా రూపాన్ని కూడా ఒక్కసారి స్మరించండి. మీరు దేశంలో అనేకచోట్ల నెలకొల్పిన శిలాశాసనాల్లో తథాగత బోధనలు ఏడింటిని విశేషించి ప్రశంసించియున్నారు. వాటిని కూడా ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొనండి. మీరు నాకు ఇష్టాన్ని ప్రియాన్ని చేయదలచి అనుగ్రహించే పక్షంలో నా మనవి ఒకటే. నా తల్లి తిష్యరక్షితకు క్షమాభిక్షను అర్థిస్తున్నాను.''

చండాశోకుడుగా మారిపోయిన అశోకుడు ఆ క్షాంతిశీలుని హితవచనములకు ప్రభావితుడై మళ్లీ శాంతాశోకుడుగా ధర్మాశోకుడుగా మారాడు.

* * *

వీర్యపారమిత

ప్రజ్ఞాపారమితను పొందదలచేవాడు వీర్యవంతుడుగా ఉండాలి. కుశల కర్మలయందు ఉత్సాహాన్ని వీర్యం అంటారు. వీర్యాన్ని తలెత్తనీయకుండా అడ్డుకొనే ప్రతిపక్షములు నాలుగు. 1.ఆలస్యం (laziness=bodily and mental laziness = *అకర్మణ్యత*), *2.కుత్సితాసక్తి (హాస్యలాస్యదులయందు ఆసక్తి*(hankering for entertainments), *3. విషాదం* (despondency = *నైరాశ్యం*) *4.ఆత్మావమన్యన (తనను తాను తక్కువగా అంచనా వేసుకోవడం).*

వీరత్వం ఏమిటో ఒక బోధిసత్త్వుని వృత్తాంతం ద్వారా స్పష్టమవుతుంది. బోధిసత్త్వుడు ఒకానొక కాలంలో సార్థవాహుడుగా (caravan leader) ఉండడం జరిగింది. సముద్రంలాంటి విశాలమైన ఎడారికి ఇవతల అవతల ఉన్న దేశాల మధ్య వర్తకం చేసేవాళ్లకు నాయకుడుగా ఉంటూ ఒకసారి వర్తకబృందాన్ని ఎడారిలో నడిపించాడు. ఎడారి, పగటివేళ వేడెక్కిపోయి ప్రయాణం అసాధ్యంగా ఉంటుంది. కనుక ఆయన వర్తకబృందాన్ని రాత్రివేళల్లో నడుపుతూ పగలు ఎక్కడో ఒకచోట డేరాలు వేసి విశ్రాంతి తీసుకొంటూ ప్రయాణిస్తున్నాడు. సముద్రం మధ్యలో ఎలా దిక్కులు తోచవో ఎడారిలోనూ అంతే. ఆయన చాలా అనుభవజ్ఞుడు కనుక రాత్రివేళల్లో కనబడే నక్షత్రాల ఆధారంతో లెక్కలు గట్టి మార్గనిర్దేశం చేసేవాడు. “ఇంత దూరం ప్రయాణం చేశాము. ఇంకా ఇంత దూరం ప్రయాణించవలసి యున్నది”అని కూడా ఖచ్చితంగా చెప్పగలిగేవాడు.

ఒకనాటి ఉదయం ఆయన వర్తకబృందాన్ని ఒకచోట
చేయించి ఇలా అన్నాడు: "సోదరులారా, సుదీర్ఘమైన ఈ
ప్రయాణంలో చివరి మజిలీ చేరాము. సాయంకాలం బండ్ల
కదిలామంటే తెల్లవారేసరికి హిరుక దేశంలో ఉంటాము.
మనం జలాన్ని చాలా పొదుపుగా వాడుకొంటూ వస్తున్నాము.
మీకు నేను స్వేచ్ఛ ఇస్తున్నాను. యథేచ్ఛగా వాడుకోవచ్చు, జలఘ
భారం ఇక అక్కరలేదు."

సాయంత్రం బండ్లు కదిలాయి. జలఘటాల భారం, వం
భారం తగ్గిపోవడంతో బండెనక బండి కాస్త వేగంగా కది
ముందుబండిని నడిపే వ్యక్తికి అవసరమైన అన్ని సూచనలు
బోధిసత్త్వుడు ఆ బండిలోనే కూర్చున్నాడు. నాయకులుగా ఉన్న
చూసి ఇతరులు ఈర్ష్యపడవచ్చుగానీ పాపం వాళ్లకు నిద్రాసుఖం
అంతంత మాత్రమే అనే విషయం ఇతరులకు తెలియదు. అన్ని
ప్రయాణంలో బోధిసత్త్వుడు నిదురించింది చాలా తక్కువ. రాత్రి
పూర్తిగా మేలుకొని నక్షత్రాలను గమనిస్తూ మార్గనిర్దేశం చేస్తూ వ
పగటివేళ కూడా నిద్రకు తగిన సమయం లభించేది కాదు.
ఏర్పాట్ల పర్యవేక్షణ, జల వినియోగ పర్యవేక్షణ, మళ్లీ ప్రయాణ స
- ఇలా పని మీద పని అతణ్ణి నిదురకు దూరం చేసింది. ఆ
కూడా అర్ధరాత్రి దాకా అతి ప్రయత్నంతో మేలుకొనే ఉ
కంటిరెప్పలు చెప్పినమాట వినడం లేదు. మూసుకొంటున
బొటనవేలు చూపుడువేలు సహాయంతో కంటి రెప్పలను మూతపడ

కుండా పట్టి ఉంచుతూ మార్గాన్ని గమనిస్తున్నాడు. "ఇంకో నాలుగైదు గంటల శ్రమే కదా" అనుకొంటుండగానే కునికిపాటుకు గురియైనాడు. చేతులు క్రిందికి జారిపోయాయి. రెప్పలు మూతపడ్డాయి. గాఢనిద్రలోకి వెళ్లిపోయాడు. బండిని నడుపుతున్నవాడు అంతకు మునుపే హాయిగా నడుం వాల్చేసియున్నాడు.

*　　*　　*

ఇంక కొన్ని నిముషాల్లో తెల్లవారబోతుందనగా బోధిసత్త్వునికి మెలకువ వచ్చింది. తటాలున లేచి ముందుకు చూపులు సారించాడు. గుండె ఝుల్లుమనింది. నిన్నటిదినం విడిది చేసిన ప్రదేశం అల్లంత దూరంలో కనిపిస్తూ ఉంది! నిన్న అక్కడ వదలివేసిన ఖాళీ ఘటాలు. చెత్తా చెదారం దర్శనం ఇస్తున్నాయి. బండిని నడిపేవాడు ఇంకా నిదురలోనే ఉన్నాడు. అతణ్ణి ఒక తన్ను తన్ని లేపి "ఏమిటిది?" అని ఆ ప్రదేశాన్ని చూపించాడు. అతడు దాన్ని చూసి స్థాణువులా అయిపోయాడు. నోట మాట పెగల్లేదు. బండెనక బండి అన్నీ బారుగా మొదటిబండి వెనకనే కదిలి వస్తున్నాయి. జరిగిన విషయమేమిటంటే అర్ధరాత్రి దాటాక, సరియైన మార్గనిర్దేశం చేసేవాళ్లు లేకపోయేసరికి ఆ ముందుబండి ఎద్దులు యథేచ్ఛగా పోతూ ఎక్కడో ఒక చోట మలుపు తిరిగి నిన్నటి స్థలానికే ప్రయాణించాయి. వెనుక బండ్లూ ఆ ముందు బండిని అనుసరించాయి.

"అయ్యో ఎంత ఘోరం జరిగిపోయింది! నన్ను నమ్మి నా వెంట నడచిన ఇందరి గతి ఏమి కాను? నేనెలా వీళ్లను ఈ ఘోర

విపత్తునుండి కాపాడగలను? ఇప్పుడు కావలసింది నీళ్లు. పశువ
మనుషులకు అత్యవసరంగా కావలసింది నీళ్లు" అని చింతన చేస్తుంది
తెల్లవారింది. బోధిసత్త్వుడు మహావీర్యవంతుడు. తాను సంకల్పిం
దానికోసం తుది శ్వాస వరకు పోరాడే మనస్తత్వం. ఫలితం
అయినా ఉండనీ, పనిలో మాత్రం ప్రయత్నలోపం ఉండరాదనే పట్టు
మనిషి. ఎడారిని నాలుగు దిక్కులూ జాగ్రత్తగా పరిశీలించి చూశ
దూరంలో ఒక చోటు, కాస్త భిన్నమైన రంగులో కనిపించింది. వే
అక్కడికి వెళ్లాడు. వెనుకనే ఒక యువకుడు అనుసరించాడు.

బోధిసత్త్వునికి అక్కడ దర్భలాంటి చిన్న మొక్కలు
కనిపించాయి. "చుట్టూ ఎక్కడా ఒక గడ్డిపోచ కూడా కనిపించని
ఎడారిలో ఇక్కడ మాత్రం ఈ మొక్కలు మొలిచియున్నాయి.
ఎవరూ నీళ్లు పోసి పెంచలేదు. వీటికి కావలసిన తేమ భూమిన
లభిస్తున్నది. కనుక ఇక్కడ భూగర్భంలో తప్పక జలం లభిస్తు
వెంటనే ఇక్కడ కూపం త్రవ్వే పని ఎత్తుకోవాలి" అని ప్రక్క
యువకునికి చెప్పి వర్తకులను అందర్నీ అక్కడకు రమ్మని చేతులు
పిలిచాడు.

* * *

జీవన్మరణ సమస్య కనుక ప్రతి ఒక్కడిలోనూ అంతర్లీన
ఉన్న శక్తి ఇబ్బడి ముబ్బడిగా వ్యక్తం అయ్యింది. త్రవ్వకం పని మహావే
జరుగుతున్నది. పది అడుగులు ఇరవై అడుగులు ముప్పై నలభై
అడుగులు త్రవ్వారు. నీళ్లు పడలేదు. బోధిసత్త్వుడు వా

ఉత్సాహపరుస్తూ "ఇంకా త్రవ్వండి. తప్పక నీళ్లు పడతాయి" అని పురమాయించాడు. అరవై అడుగుల లోతుకు పోయాక కూడా నీళ్లు పడలేదు. బండ పడింది. ఒక్కసారిగా అందరిలోనూ నిరుత్సాహం కమ్ముకొనింది. ఇక చేసేది ఏమీ లేదని తట్టలు పారలు పలుగులు పారవేసి అందరూ ఒడ్డు మీదికి వచ్చి చతికిలబడినారు. బోధిసత్త్వుడు నిరుత్సాహం చెందలేదు. ఆ బండకు చెవి ఆనించి బహు జాగ్రత్తగా ఆలకించాడు. జలప్రవాహశబ్దం లీలగా వినిపించింది. అందరిలా నిరుత్సాహం చెందకుండా తన వెంటే నిలిచి ఉన్న ఆ యువకునితో "బలభద్రా, ఇక పారలు పలుగులు అవసరం లేదు. ఆ సమ్మెటను చేతికి తీసుకో. కొండలను పిండి చేసే శక్తి నీ కండరాలకున్నది. ఈ బండను పగులగొట్టు" అని ఉత్తేజాన్ని కలిగించాడు. సముద్ర లంఘన సమయంలో ఆంజనేయస్వామి పొందినంత ఉత్తేజం ఆ యువకునికి కలిగింది. సమ్మెటను చేతికి తీసుకొన్నాడు. ఖణీల్ ఖణీల్‌మనే సమ్మెట పోటుల ఉధృతికి ఆ బండ పగుల్లిచ్చింది. భూమాత గర్భం నుండి సకల జీవాధారమైన పుణ్యజలం జివ్వుమని పైకి చిమ్ముతూ ఉబికింది. క్షణాల్లో ఆ కూపం నిండిపోయింది!

* * *

ధ్యానం

ప్రజ్ఞాపారమితయందు చిత్తం లగ్నం చేయదలచినవానికి చిత్తవివేకం (solitude of mind) చాలా అవసరం. చిత్త ఏకాంతతను వితర్కాలు (thoughts) భగ్నం చేస్తుంటాయి. మనోజల్పానికి

(murmering of mind or chattering of mind) వితర్కం అని పేరు. ఇది చేతనా విశేషమే (move of the will). కనుకనే సంప్రజన్యం* (awareness) అనే పనిలో చేతన (will) ఉంటే వితర్కాలు మాయమవుతాయి. ఎందుకంటే చేతన ఏకకాలంలో రెండు పనులు చేయజాలదు. సంప్రజన్యం ఉంటే వితర్కాలుండవు. వితర్కాలున్నప్పుడు సంప్రజన్యం ఉండదు. గోడ మీద బల్లని చూసినట్లు, ఆకాశంలో మేఘశకలాన్ని చూసినట్లు మనస్సులో కదిలే ఆలోచనలను చూడడం చేయాలి. గోడ మీద బల్లి పురుగు దగ్గరకు ఎలా కదులుతున్నది, లబక్‌మని దాన్ని ఎలా పట్టుకొంటున్నది ఊరక చూస్తాము. ఉదాసీనంగా చూస్తాము. రాగద్వేషాలు వగైరా ఏమీ లేకుండా ఊరక చూస్తాము. అలాగే మేఘశకలాన్నీ, ఉన్నదున్నట్లు చూస్తాము. ఆలోచనలను గమనించే విధానం ఏమిటంటే వాటికి పేర్లు పెట్టకూడదు. "ఇది రాగము, ఇది ద్వేషము. ఇది అసూయ, ఇది ఈర్ష్య" అని పేర్లు తగిలించరాదు. (naming చేయరాదు). అదిమివేసే ప్రయత్నం (suppression)

---

* నడుస్తున్నప్పుడు నడుస్తున్నానని, కూర్చున్నప్పుడు కూర్చున్నానని - ఇలా ప్రతి పనిని ఎప్పటికప్పుడు ఒక ప్రక్క గమనిస్తూ ఉండడాన్ని సంప్రజన్యం (full awareness) అంటారు. పనులు మూడు రకాలు. కాయిక వాచిక మానసికములు. మాట్లాడేటప్పుడు ఏమి మాట్లాడుచున్నాను, ఎలా మాట్లాడుచున్నాను గమనిక కలిగియుండడమూ, ఆలోచనలు (thoughts and feelings) ఎలా ఎలా కదులుతున్నాయి గమనిక కలిగియుండడమూ సంప్రజన్యం (awaareness) అవుతుంది. సంప్రజన్యం అలవడితే ఎన్నో అనర్థాలనుండి విముక్తులవుతాము.

చేయరాదు. సమర్థించడము (justifying) చేయకూడదు. వ్యాఖ్యానమూ (interpreting) చేయకూడదు. ఉపేక్షించడమూ (ignoring) చేయకూడదు. ఊరక సాక్షిమాత్రంగా గమనిస్తూ ఉంటే సరిపోతుంది. వితర్కాలు మాయమవుతాయి. మనస్సుకు చల్లదనం చేకూరుతుంది.

* * *

సదాప్రరుదితుడు* (Ever Weeping)

ప్రజ్ఞాపారమిత అనగానే సదాపరుదితుడు అనే బోధిసత్త్వుడు జ్ఞాపకానికి వస్తాడు. బోధిసత్త్వుల అధ్యాత్మ సాహసాలను మాటిమాటికీ స్మరించుకొన్నా చాలు జన్మ ధన్యమవుతుంది. సదాపరుదిత వృత్తాంతంతో ఈ అధ్యాయాన్ని ముగిస్తున్నందులకు ఆనందంగానూ ఉన్నది.

బోధిసత్త్వుడైన సదాప్రరుదితుడు ప్రజ్ఞాపారమితను (perfection of wisdom) పర్యేషించదలచినవాడై (to search), బ్రహ్మచర్యం (holy life) చరించాడు. లాభ (gain), సత్కార (honour), శ్లోకములను (fame= కీర్తి)అతను వాంఛించలేదు. అరణ్యంలో ఏకాంతవాసం చేస్తున్న అతనికి ఒకనాడు అంతరిక్షంనుండి దివ్యవాక్కులు వినిపించింది.

---

* అష్టసాహస్రిక ప్రజ్ఞాపారమిత సూత్రం చివర సదాప్రరుదితుని వృత్తాంతం చెప్పబడింది. ఇదొక అద్భుతమైన అవదానం (edifying story). మొదట్నుంచి చివరిదాక కథ భూమి మీద నడవదు. ఉదాత్తమైన స్వప్నజగత్తులోనే కథ నడుస్తుంది. బస్సు తప్పిపోయినట్లు, రైలు వెళ్లిపోయినట్లు, పరీక్ష వ్రాస్తూ ఇంకా బోలెడు ప్రశ్నలు మిగిలియుండగానే బెల్లు మ్రోగినట్లు, –ఇలా సాదాసీదా కలల స్థాయిలోనే దిగబడిపోయిన చిత్తాన్ని పైకి లేవదీసే శక్తి మహాయాన సూత్రాల్లో ఉన్నది.

"కులపుత్రా (son of a good family), నీవు తూర్పు దిక్కుగా వెళ్లుము. అక్కడ ప్రజ్ఞాపారమితను వినగలవు. నీ ప్రయాణంలో శరీర ఆయాసాన్ని లెక్కబెట్టవద్దు. స్త్యానమిద్ధములకు (sloth and torpor) వశం కావద్దు. అన్నపానీయాల విషయమై ఆలోచనలు వద్దు. ముందుగానే ప్రణాళికలు (making definite plans) వేసుకొని ప్రయాణించకు. దశదిశల్లో ఎన్నో వింతలు విచిత్రాలు జరుగుతూనే ఉంటాయి. నీ ప్రయాణంలో వాటిపట్ల కుతూహలాలు చూపకుండా ప్రయాణించుము. సత్కాయదృష్టి (individuality view) అనే పెనుభారంతో ప్రయాణించకు. ఆ పెనుభారం వల్ల బుద్ధధర్మాలకు దూరమవుతావు. బుద్ధధర్మాలకు దూరమైతే సంసారచక్రంలోనే తిరుగుతూ ఉంటావు. సంసారంలో తిరిగేవాడు ప్రజ్ఞాపారమిత కోసం ప్రయాణం చేయలేడు."

అంతరిక్షంనుండి వెలువడిన దివ్య వాక్కులను ఆలకించిన సదాప్రరుదితుడు ప్రతివచనంగా "భీష్మగర్జితనిర్ఘోషస్వరమా, నీవు ఆదేశించిన విధంగానే నడుచుకొంటాను. ఎందుకంటే నేను సమస్త జీవులకు వెలుగునివ్వగల శక్తిని సంపాయించదలచాను. బుద్ధధర్మాలు నా స్వంతమైనప్పుడే నాకు ఆ శక్తి కలుగుతుంది" అన్నాడు. "సాధు సాధు" (well spoken, well spoken) అని ఆ దివ్యస్వరం సదాప్రరుదితుణ్ణి మెచ్చుకొనింది.

సదాప్రరుదితుడు తూర్పు దిక్కుగా ప్రయాణించాడు. కొంతదూరం ప్రయాణించాక "ఎంత దూరం నేను ప్రయాణించాలో ఆ దివ్యస్వరాన్ని అడిగి తెలుసుకొనకుండా బయలుదేరితినిగదా" అనుకొని

అక్కడే ఆగాడు. "నేనెప్పుడు ప్రజ్ఞాపారమితను వినగలను?" అనే వ్యాకులచిత్తంతో తపించిపోయాడు. ఉన్న ఒక్కగానొక్క పుత్రకుడు హఠాత్తుగా మరణిస్తే తండ్రియైనవాడు ఎలా విలపిస్తాడో అలా సదాప్రరుదితుడు ప్రజ్ఞాపారమితకోసం రోదించాడు, ఆక్రందించాడు, శోకించాడు, పరిదేవమానుడయ్యాడు (lamented).

"ప్రజ్ఞాపారమితను ఎప్పుడు వినగలను?" అని పరితపిస్తున్న సదాప్రరుదితునికి తథాగత విగ్రహం సాక్షాత్కరించి "సాధు సాధు కులపుత్రా, పూర్వకాలీన బోధిసత్త్వులు కూడా నీలాగే ప్రజ్ఞాపారమితను అన్వేషించారు. ఇదే వీర్యంతో ఉత్సాహంతో ముందుకు పొమ్ము. ఇక్కడికి సరిగ్గా ఐదు వందల యోజనాల దూరంలో గంధవతి అనే మహానగరం ఉన్నది. ఆ నగరం మధ్యలో నిత్యప్రముదితం, అశోకం, శోకవిగతం, పుష్పచిత్రం అనే పేర్లు కలిగిన నాలుగు ఉద్యాన వనములున్నాయి. ఆ ఉద్యానవనముల మధ్య ఒక మహాభవనమున్నది. ఆ భవనములో బోధిసత్త్వ ధర్మోద్గతుడు నివసిస్తున్నాడు. ఆయన ఆ నగరవాసులకు ప్రజ్ఞాపారమితను ఉపదేశిస్తుంటాడు. నగరం మధ్యలో ఆయన కోసం ప్రత్యేకంగా ఆ నగరవాసులు బహుసుందరమైన ఆసనాన్ని (pulpit) నిర్మించారు. ఆ ఆసనం మీద ఉపవిష్టుడై ధర్మోద్గతుడు ప్రజ్ఞాపారమితను నగరవాసులకు ఉపదేశిస్తుంటాడు. నగరవాసులు ధర్మం పట్ల అమిత గౌరవంతో, శ్రద్ధతో ఆ ఉపదేశాన్ని వింటారు. వందలు వేలు లక్షల మంది దేవతలు కూడా అక్కడికి వచ్చి చేరుతారు.

ఆ ఉపదేశాన్ని ఆలకించినవారికి ఇక తిరోగమనం అనే దుస్థితి ఉండదు. నీవు ఆయన వద్దకు వెళ్లుము."

తథాగత విగ్రహం పలికిన వాక్యాలు విని సదాప్రరుదితుడు తుష్టి చెందాడు. (contented). ఉదగ్రుడయ్యాడు (elated). ఆత్తమనస్కుడయ్యాడు (joyful). ప్రముదితుడయ్యాడు (over joyed). ప్రీతిసౌమనస్యజాతుడయ్యాడు (jubilant). విషదిగ్ధమైన శల్యం (poisoned arrow) తగిలిన వ్యక్తి ఎలా అన్యమైన చింతలన్నీ మానివేసి "ఈ విషశల్యం నుండి నన్ను కాపాడే వైద్యుణ్ణి అతి త్వరగా పొందాలి" అనే తత్పరత కలిగియుంటాడో అలాగే సదాప్రరుదితుడు కూడా "ఎప్పుడు నేను ధర్మోద్గతుణ్ణి చూడగలను, మనస్సును పూర్తిగా విముక్తం చేసేటువంటి ప్రజ్ఞాపారమితను వినగలను" అని పరమ ఉత్కంఠభరితుడయ్యాడు. ఆ పృథివీ ప్రదేశంలోనే నిలిచియున్న సదాప్రరుదితునికి గంధవతీ నగరంలో ధర్మోద్గతుడు ఉపదేశిస్తున్న ప్రజ్ఞాపారమిత సందేశం వినిపించింది. ఆ ఉపదేశాన్ని వింటుంటే అతనికి అనేక సమాధిముఖములు (doors to concentration) అభిముఖమైనాయి.

అప్పుడు సదాప్రరుదితుణ్ణి దశదిశల్లో ఉన్న అసంఖ్యాక బుద్ధులు సాధుకారం (applauded) చేసి ఇలా అన్నారు: "మేము కూడా పూర్వం నీలాగే ప్రజ్ఞాపారమితను అన్వేషిస్తూ ఈ సమాధులను పొందాము. మా గమ్యాన్ని చేరాము. బుద్ధధర్మాలయందు ప్రతిష్ఠితులమైనాము. సర్వధర్మముల పట్ల అమన్యమానతయే (absence of all self-conceited imaginings) ఈ ప్రజ్ఞాపారమిత. ఈ ప్రజ్ఞాపారమిత వల్లనే

మా దేహములు సువర్ణవర్ణంతో ప్రకాశిస్తున్నాయి. ముప్పైరెండు మహాపురుషలక్షణాలు, ఎనభై అనువ్యంజనాలతో, వ్యామప్రభతో (splendid halo) విరాజిల్లుచున్నాము. అచింత్యమైన (unthinkable), అనుత్తరమైన (supreme) బుద్ధజ్ఞానాన్ని, బుద్ధప్రజ్ఞను, బుద్ధసమాధిని పొందాము. ఈ గుణపారమితల విషయం శ్రావకులకు, ప్రత్యేకబుద్ధులకు గోచరం కాని విషయం. కనుక నీవు ఈ ధర్మాల పట్ల గౌరవాన్ని ఇష్టాన్ని ఉత్సాహాన్ని కలిగియుండుము. కల్యాణమిత్రుని (spiritual guide) పట్ల కూడా ప్రేమ, గౌరవమును కలిగియుండుము. అనుత్తర సమ్యక్ సంబోధిని అచిరకాలంలోనే పొందగలవు."

"నా కల్యాణమిత్రుడెవరు?" అని సదాప్రరుదితుడు ప్రశ్నించాడు. సమాధానంగా ఆ దివ్యమూర్తులు ఇలా అన్నారు: "గంధవతీనగరంలోని ధర్మోద్గతుడే నీ కల్యాణమిత్రుడు. అతని ప్రభావం వల్లనే నీవు ఈ సమాధులను (concentrations) పొందగలిగావు. అతణ్ణి భక్తితో సేవించుము. త్రిసాహస్ర మహాసాహస్ర ధాతువులోని సకల భోగ్యవస్తువులు సమర్పించి అసంఖ్యేయ కల్పాలు అతణ్ణి నీవు సేవించినా నీ ఋణం తీరదు. అతని వల్ల నీవు పొందిన పొందబోయే ప్రయోజనం అటువంటిది.

సదాప్రరుదితుడు సమాధుల నుండి (concentrations) వ్యుత్థితుడై "నాకు గోచరించి తిరిగి అంతర్హితులైన తథాగతులు ఎక్కడ్నుంచి వచ్చారు? ఎక్కడికి వెళ్లారు? దీనికి సమాధానం ధర్మోద్గతుణ్ణి అడిగి తెలుసుకొంటాను. ఆయన ధారణీలు (ధారణి =short formulas which enable us to remember the salient points of

the doctrine) తెలిసినవాడు. పంచ అభిజ్ఞాసంపన్నుడు. నా కల్యాణమిత్రుడు. ఆయన్ను తలచుకొంటేనే ఆయన పట్ల నాలో ప్రేమ (affection), ప్రసాదం (confidence), చిత్రీకారం (esteem), గౌరవం (respect) పొంగిపొరలుతూ తనువు పులకరించిపోతున్నది. నేను ఆయన్ను సమీపించి సాష్టాంగ నమస్కారం చేసినపుడు ఇవ్వడానికి నా వద్ద ఏమీ లేదు. అయ్యో, ఎంత దరిద్రుడను! వస్త్రాలు, రత్నాలు, సువర్ణం, మణులు, ముత్యములు, వైడూర్యములు, శంఖశిలలు, ప్రవాళములు, రజతం, పుష్పం, ధూపం, గంధం, మాల్యం, విలేపనం, చూర్ణం, చీవరం, ఛత్రం, ధ్వజం, ఘంట, పతాకం ఏమీ లేనివాడను. నేను ఎలా ఆయనను సత్కరించగలను? గౌరవించగలను? నా ఈ దరిద్రతను తలచుకొంటే హృదయంలో ప్రీతిగానీ ప్రామోద్యంగానీ కలుగడం లేదు. ఏదో ఒకటి చేయాలి. నన్ను నేను ఎవరికైనా విక్రయించుకొని ఆ వచ్చిన మూల్యంతో ధర్మోద్గతుణ్ణి సత్కరిస్తాను. అనవరాగ్రమైన (beginningless and endless) ఈ సంసారంలో కోటానుకోట్ల ఆత్మభావాలు (bodies) భగ్నములైనాయి, క్షీణించాయి, నశించాయి. కానీ ఇటువంటి ఒక సత్కార్యానికి అవి ఉపయోగపడకుండానే వృథా అయినాయి" అని కృతనిశ్చయుడై ప్రయాణం సాగించాడు.

ప్రయాణంలో అపరాజిత అనే ఒక నగరం చేరాక సదాప్రరుదితుడు విపణివీధుల్లో "ఎవరికి మనిషి కావాలి?" అని ఘోషిస్తూ తిరిగాడు. పాపాత్ముడైన మారుడికి అది నచ్చలేదు. "ఇతను తన్ను

తాను విక్రయించుకొని ధర్మోద్గతుణ్ణి సత్కరించి ప్రజ్ఞాపారమితను విన్నాడంటే అపైన నాకు అసాధ్యుడైపోతాడు. నా అధీనంలో ఉన్న ప్రజలను నా పిడికిలినుండి తప్పించగలిగే శక్తిమంతుడైపోతాడు. కనుక అడ్డుకుంటాను" అని నిశ్చయించి సదాప్రరుదితుని ఘోషణం ఎవరూ ఆలకించనివిధంగా చేశాడు. సదాప్రరుదితుడు తన ప్రయత్నం ఫలించకపోవడం చూసి తీవ్ర పరితాపానికి లోనయి ఏకధారగా కన్నీళ్లు కార్చుతూ నిలబడినాడు.

దేవరాజు శక్రుడు అతని ధర్మకామతను పరీక్షించదలచి, యువకుని రూపం ధరించి అతణ్ణి సమీపించి "కులపుత్రా (son of a good family), ఎందుకు దీనదీనంగా విలపిస్తూ కన్నీళ్లు కార్చుతున్నావు?" అని ప్రశ్నించాడు. "ఆర్యధర్మోద్గతుణ్ణి సత్కరించడానికి, ధర్మపూజ చేయడానికి నన్ను నేను విక్రయించుకోదలచాను. కానీ నా ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాణవకా (young man), నీవైనా నాకు సహాయపడితే ఆనందిస్తాను" అన్నాడు సదాప్రరుదితుడు. "మనిషితో నాకు అవసరం లేదు. కానీ మా నాన్నగారు ఒక యజ్ఞం చేస్తున్నారు. దానికి మనిషి హృదయం, రక్తం, అస్థిమజ్జ (marrow) కావాలి. ఇవ్వడానికి నీవు సిద్ధమేనా?" అన్నాడు అతడు. ఆ మాణవకుని మాటలు వినగానే సదాప్రరుదితుడు హృష్టచిత్తుడయ్యాడు. "ఆహా! ఇప్పటికికదా నా మనోరథం నెరవేరింది! ఈ మాణవకుడు క్రాయకుడుగా (buyer) లభించాడు" అనుకొని పరమ ప్రమోదంతో దుష్కరచర్యకు

వీరిరువురి సంభాషణను ప్రాసాదతలం నుండి వినిన శ్రేష్ఠిదారిక (merchant's daughter) వేగంగా క్రిందికి దిగి వీధిలోనికి వచ్చి సదాప్రరుదితుణ్ణి ఆ దుష్కరచర్యనుండి వారిస్తూ "కులపుత్రా, ఎందుకీ దుష్కరచర్యకు పూనుకొంటున్నావు? దీని వలన నీకు కలిగే ప్రయోజనం ఏమిటి?" అని ప్రశ్నించింది. "దారికా (బాలికా), ధర్మోద్గతుణ్ణి సత్కరించి పూజించి ప్రజ్ఞాపారమితను వినదలచాను. అనుత్తర సమ్యక్ సంబోధిని పొంది సకల జీవులను సముద్ధరించే శక్తిని బడయదలచాను. సువర్ణవర్ణమైన దేహాన్ని ముప్పైరెండు మహాపురుషలక్షణములతోనూ (auspicious signs), ఎనభై అనువ్యంజనములతోనూ (minor signs), అనంత దిశలకు ప్రభలు విరజిమ్మే వ్యామప్రభతోను (splendid halo) విరాజమానంగా ఉండే రూపకాయాన్ని పొందదలచాను. మహామైత్రిని, మహాకరుణను, మహాముదితను, మహాఉపేక్షను పొందదలచాను. నాలుగు వైశారద్యములను (four grounds of self-confidence), నాలుగు ప్రతిసంవిత్తులను (four analytical knowledges), ఐదు అభిజ్ఞలను (five super knowledges), పద్దెనిమిది ఆవేణిక బుద్ధధర్మాలను (eighteen special dharmas of Buddha), దశ బలములను (ten powers of Buddha) పొందదలచాను" అన్నాడు సదాప్రరుదితుడు.

"ఆశ్చర్యం, ఆశ్చర్యం కులపుత్రా, ఆశ్చర్యం! ఉదారములు (exalted), ప్రణీతములు (sublime) అయిన ధర్మాలను పొందదలచావు. నీవు చెప్పిన పెక్కు ధర్మాలలో ఒక్క ధర్మం పొందడానికైనా సరే గంగానదీ ఇసుక రేణువులు ఎన్ని ఉన్నాయో అన్ని కల్పాల్లో (aeons)

సముపార్జించుకొన్న పుణ్యరాశి కూడా సరిపోదు! ధర్మోద్గతుణ్ణి సత్కరించడానికోసం కావలసిన పూజా ద్రవ్యములన్నిటినీ తీసుకొని నేను నీ వెంట వస్తాను. ఆయన అనుగ్రహంతో మన జీవితాలను ధన్యం చేసుకొందాము" అనింది శ్రేష్ఠిదారిక.

మాణవకుడు నిజరూపం ధరించి "సదాప్రరుదితా, నీ దృఢచిత్తాన్ని, ధర్మార్థికతను మెచ్చుకొని నీకు ఒక వరం ఇవ్వదలచాను కోరుకో" అన్నాడు. "అనుత్తరమైన (supreme) బుద్ధధర్మాలను నాకు ఇవ్వండి" అన్నాడు సదాప్రరుదితుడు. "ఇవ్వడానికి నాకు సాధ్యం కాని వరాన్ని కోరావు. నావల్ల కాదు" అని శక్రుడు అంతర్ధానమయ్యాడు.

శ్రేష్ఠిదారిక, సదాప్రరుదితుడు రథారూఢులై గంధవతీనగరానికి బయలుదేరారు. నగరం పొలిమేరలో దివ్యమైన కూటాగారాన్ని (pointed tower) చూశారు. దివ్యమైన మందార పుష్పాలను, చందన చూర్ణాన్ని, సువర్ణ చూర్ణాన్ని ఆ కూటాగారం మీద వెదజల్లుతూ పరమభక్తితో అర్చిస్తున్న అసంఖ్యాక దేవతా గణాన్ని కూడా చూశారు. ఆ దేవతాగణం మధ్యలో ఉన్న ఇంద్రుణ్ణి చూసి సదాప్రరుదితుడు ఆశ్చర్యంతో "ఈ కూటాగారం మీద దేతాగణాలు ఎందుకు ఇంత భక్తిని చూపుతున్నారు?" అని ప్రశ్నించాడు. "దేవతలు భక్తితో పూజింప దగినది ఇంతకన్నా శ్రేష్ఠమైనది ఈ లోకంలో వేరే ఏదీ లేదు. ఈ కూటాగారంలో ధర్మోద్గత లిఖిత ప్రజ్ఞాపారమితా గ్రంథం ఉన్నది. ఆయన బంగారు పట్టీల మీద వైడూర్యం కరిగించి చేసిన సిరాతో ప్రజ్ఞాపారమితను లిఖించి ఏడు ముద్రలతో (seals) ఇందు

భద్రపరచినాడు. ప్రజ్ఞాపారమితామాత దర్శనం మేము చేయలేకపోయినా ఆమె ప్రతిరూపంగా భావించి ఈ కూటాగారాన్ని అర్చిస్తున్నాము" అన్నాడు భక్తిపరవశంతో శక్రుడు. సదాప్రరుదితుడు వెంటనే రథాన్నుంచి క్రిందకు దిగి ఆ కూటాగారానికి ప్రదక్షిణం చేసి "తథాగతజననీ, బోధిసత్త్వమాతా, దేవీ ప్రజ్ఞాపారమితమాతా" అంటూ సాష్టాంగ నమస్కారం చేశాడు. శ్రేష్ఠిదారిక కూడా పూజా ద్రవ్యాలతో ఆ కూటాగారాన్ని పరమ భక్తితో అర్చించింది.

"ధర్మోద్గతుడు నివసిస్తున్న పరమ పావన క్షేత్రానికి వచ్చాము. ఇక రథారూఢులై పయనించడం తగదు. కాలినడకన పోదాము" అని సదాప్రరుదితుడు ముకుళిత హస్తాలతో కాలినడకన బయలు దేరాడు. శ్రేష్ఠిదారిక అతణ్ణి అనుసరించి నడిచింది.

* * *

"తథాగతులు ఎక్కణ్ణుంచి వచ్చారు? ఎక్కడికి వెళ్లారు?" అని సదాప్రరుదితుడు అడిగిన ప్రశ్నకు ధర్మోద్గతుని సమాధానం:

ధర్మోద్గతుడు:- కులపుత్రా, తథాగతులు ఎక్కణ్ణుంచీ రాలేదు, ఎక్కడికీ వెళ్లనూ లేదు. తథతా (suchness) అనేది అచలితము (does not move). తథతా ఏదియో అదియే తథాగతుడు. కులపుత్రా, అనుత్పాదం (non-production) వచ్చేది కాదు, పోయేది కాదు. ఏది అనుత్పాదమో అదియే తథాగతుడు. కులపుత్రా, భూతికోటి (reality-limit) యొక్క ఆగమనమూ (coming) తెలియబడడం లేదు. గమనమూ (going) తెలియబడడం లేదు. భూతికోటి ఏదియో అదియే

తథాగతుడు. కులపుత్రా, అలాగే శూన్యతకు (emptiness) ఆగమనమూ లేదు గమనమూ లేదు. ఏది శూన్యతయో అదియే తథాగతుడు. కులపుత్రా, యథావత్తా (what exists in accordance with fact) ఆగమనం లేనిది. గమనమూ లేనిది. ఏది యథావత్తా అదియే తథాగతుడు. కులపుత్రా, విరాగం (dispassion) ఆగమనం లేనిది, గమనమూ లేనిది. ఏది విరాగమో అదియే తథాగతుడు. కులపుత్రా, నిరోధమునకు (stopping) ఆగమనం లేదు, గమనమూ లేదు. ఏది నిరోధమో అదియే తథాగతుడు. కులపుత్రా, ఆకాశధాతువు (element of space) యొక్క ఆగమనమూ తెలియబడడం లేదు. గమనమూ తెలియబడడం లేదు. ఏది ఆకాశధాతువో అదియే తథాగతుడు. కులపుత్రా, ఈ ధర్మాలకు బాహ్యంగా, భిన్నంగా తథాగతుడు లేడు. ఈ ధర్మముల తథతా (suchness) ఏదియో సర్వధర్మముల తథతా ఏదియో తథాగతుని తథతా ఏదియో ఇదంతా ఒకే తథతా (suchness). తథతాకు ద్వైధీకారం (division) లేదు. ఒకటి రెండు మూడు అనే లెక్కకు అవతలది తథతా ఎందుకంటే అసత్త్వం (it is not) కనుక. కులపుత్రా, వేసవికాలం మధ్యాహ్న సమయంలో ఒకానొకడు దూరంలో స్యందమానమైన (floating) మరీచికను (ఎండమావిని) చూసి "అదిగో అక్కడ నీళ్లు, వెళ్లి త్రాగుతాను" అని అటువైపుగా పరుగెత్తుతాడుకదా! ఆ నీళ్లను గురించి నీవేమనుకొంటున్నావు? ఆ నీళ్లు ఎక్కణ్నుంచి వచ్చాయి? మళ్లీ ఏ సముద్రంలో పోయి కలిశాయి?

సద్భావరుదితుడు:- మరీచికలో నీళ్లే లేనప్పుడు "అవి ఎక్కణ్ణుంచి వచ్చాయి? ఎక్కడికి వెళ్లాయి?" అనే ప్రశ్నకే అవకాశం లేదు. దప్పికతో తపిస్తున్న ఆ బాలజాతీయుడు (foolish fellow), దుష్ప్రజ్ఞజాతీయుడు (stupid fellow) మరీచికను చూసి అక్కడ లేని ఉదకం పట్ల ఉదకసంజ్ఞను (idea of water) పుట్టించుకొని పరుగెత్తుతాడు. కానీ అక్కడ ఉదకం స్వభావతః (in it's own being) లేదు.

ధర్మోద్గతుడు:- కులపుత్రా, నీవన్నది నిజం. అలాగే ఎవరైతే తథాగతునికి రూపాన్ని వాక్కును కల్పిస్తారో వాళ్లు తథాగతుని ఆగమనాన్నీ కల్పిస్తారు (imagine), గమనాన్నీ కల్పిస్తారు. వీళ్లను కూడా బాలజాతీయులు, దుష్ప్రజ్ఞజాతీయులనియే చెప్పవలెను. తథాగతుణ్ణి రూపకాయంగా చూడరాదు. ధర్మకాయంగా చూడవలెను. ధర్మతకు (real nature of dharmas) ఆగమనం లేదు, గమనమూ లేదు. మాయాకార నాటకంలో (magical show) కనిపించిన రథ గజ తురగ పదాతులకు ఆగమనమూ లేదు గమనమూ లేదు. అలాగే తథాగతుని విషయమూ. కులపుత్రా, ఒకానొకడు స్వప్నంలో ఒక తథాగతుణ్ణి, ఇద్దర్ని ముగ్గుర్ని నలుగుర్ని ఐదుగుర్ని ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది పది ఇరవై ముప్పై నలభై ఏభై వంద వేయి ఇంకా అధిక సంఖ్యలోనూ తథాగతులను చూసి మేల్కొన్నాక అతనికి ఒక్క తథాగతుడు కూడా కనిపించడు కదా, నీవేమనుకొంటున్నావు? స్వప్నంలో కనిపించిన ఆ తథాగతులు ఎక్కణ్ణుంచి వచ్చారు? ఎక్కడికి వెళ్లిపోయారు?

సద్భావరుదితుడు:- స్వప్నంలో కనిపించేవి దేనికీ పరినిష్పత్తి

(status of full and perfect reality) లేదు. స్వప్నం కేవలం మృషావాదమే (deceptive).

ధర్మోద్గతుడు:- నీవన్నది నిజం. "సర్వధర్మాః స్వప్నోపమాః" అన్నాడు భగవానుడు. ఇది తెలియనివాళ్లు తథాగతుణ్ణి నామకాయంగా రూపకాయంగా భావించి ఆగమనాన్ని గమనాన్ని కల్పిస్తారు (imagine). ధర్మతను (true nature of dharmas) తెలియనివాళ్లందరూ బాలజాతీయులైన పృథక్‌జనులు (foolish common people). వీళ్లు సంసారచక్రంలోనే తిరుగుతూ ఉంటారు. ప్రజ్ఞాపారమితకు, బుద్ధధర్మాలకు దూరం అవుతారు. భగవానుని ఉపదేశాన్ని యథాతథంగా గ్రహించినవాళ్లు దేనియొక్క ఆగమనాన్నీ కల్పించరు. గమనాన్నీ కల్పించరు. ఉత్పాదమును (production) కల్పించరు, నిరోధమునూ (stopping) కల్పించరు. అనుత్తర సమ్యక్ సంబోధికి సమీపంలో చరించేవాళ్లవుతారు. ప్రజ్ఞాపారమితకు సమీపంగా చరించేవాళ్లవుతారు. రాష్ట్రపిండానికి (alms) న్యాయయం చేకూర్చేవాళ్లవుతారు. దక్షిణీయులవుతారు (worthy of gifts). కులపుత్రా, వీణ నుండి శబ్దం పుట్టినపుడు అది ఎక్కణ్ణుంచో రాలేదు. ఆగినపుడు ఆ శబ్దం ఎక్కడికో వెళ్లిపోలేదు. హేతు ప్రత్యయ సామగ్రిని (causes and conditions) అపేక్షించి (depending) శబ్దం ఉత్పన్నమయింది. ద్రోణిని (boat shaped hollow body of the veena) అపేక్షించి, చర్మాన్ని (parchment sounding board) అపేక్షించి, తంత్రులను (strings) అపేక్షించి, దండాన్ని (hallow arm

of the veena) అపేక్షించి, ఉపధానములను (bindings) అపేక్షించి, కోణమును (plectrum) అపేక్షించి, పురుష వ్యాయామాన్ని (exertion of the person who plays it) అపేక్షించి వీణాశబ్దం వెలువడుతుంది. హేతు (causes) ప్రత్యయ (conditions) అధీనంగా శబ్దం వెలువడుతుంది. ద్రోణినుండి మాత్రమే వెలువడదు. అలాగే ఇతరములనుండి మాత్రమే వెలువడదు. అన్నిటి సమాయోగం (combination) వల్ల శబ్దం వెలువడుతుంది. శబ్దం వెలువడినపుడు అది స్వభావతః (in it's own being) ఎక్కణ్ణుంచో రాలేదు. శబ్దం ఆగినపుడు అది స్వభావతః (in its own being)ఎక్కడికో వెళ్లిపోలేదు. అలాగే భగవంతులైన తథాగతుల దివ్యశరీరములు హేతు ప్రత్యాయాధీనములు. అనేక కుశల మూల ప్రయోగ పరినిష్పన్నములు (it has been brought to perfection through exertions which have led to many wholesome roots). ఒక హేతువు వల్ల ఒక ప్రత్యయం వల్ల ఒక కుశలమూలం వల్ల బుద్ధకాయం ప్రభవించలేదు. అహేతుకమూ (without cause) కాదు. అనేక హేతు ప్రత్యయముల వల్ల సముత్పన్నమయింది. సముత్పన్నమైనప్పుడు స్వభావతః (in it's own-being) ఎక్కణ్ణుంచో రాలేదు. అంతర్ధానమైనపుడు స్వభావతః (in it's own-being) ఎక్కడికో వెళ్లిపోలేదు. కులపుత్రా, అలాగే సర్వధర్మములలోనూ నీవు ఈ ధర్మతనే (true nature of all dharmas) చూడాలి. తథాగతులను మరియూ సర్వధర్మములను అనుత్పన్నములుగా (neither produced) అనిరుద్ధములుగా (nor stopped) నీవు తెలుసుకొన్నావు కనుక అనుత్తర

సమ్యక్ సంబోధికి అర్హుడవయ్యావు. ప్రజ్ఞాపారమితలోనూ ఉపాయ కౌశల్యంలోనూ (skill in means) చరిస్తావు.

తథాగత ఆగమన గమనములను నిషేధిస్తూ ధర్మోద్గతుడు చేసిన పరమగంభీరమైన ఆ భాషణమునకు మహాపృథ్వి మరియు త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువు (great trichiliocosm) ఆరు విధములుగా చలించిపోయింది. కంపించిపోయింది. మారభవనములన్నీ సంక్షోభం చెందాయి. త్రిసాహస్రమహాధాతువులో ఉన్నట్టి తృణ (grasses) గుల్మ (shrubs) ఔషధి (herbs) వనస్పతులు (trees) అన్నీ కూడా ధర్మోద్గతుడు ఉపవిష్టుడై ఉన్నట్టి దిక్కునకు భక్తితో వంగినాయి. అంతరిక్షంనుండి ఇంద్రుడు, దిక్పాలకులు దివ్యచందనచూర్ణాలను దివ్యపుష్పాలను వెదజల్లుతూ ధర్మోద్గతుణ్ణి అర్చించి ఇలా అన్నారు: "నేడు కదా మన జన్మ ధన్యమయినది. మహాసత్త్వుడైన ఈ బోధిసత్త్వ ధర్మోద్గతుడు చేసిన పరమార్థ ప్రసంగం మహా గంభీరంగా ఉన్నది. సర్వలోక విప్రత్యనీకంగా (contrary to the whole world) ఉన్నది. సత్కాయదృష్టిలో (individuality view) నాటుకుపోయినట్టివారికి, దృష్టిపరావర్తల్లో (speculative or dogmatic views) చిక్కుకుపోయినట్టివారికి ఈ పరమగంభీర భాషణము ఒక ముక్క కూడా అర్థం కాదు."

* * *

సూర్యాస్తమయమయ్యింది. ధర్మోద్గతుడు ఆసనంనుండి లేచి తన నివాసభవానికి వెళ్లాడు. సదాప్రరుదితుడు ఆ చోటు వదలిపెట్టలేదు.

“ధర్మకాముడనైన నేను జాగరూకుడనై ఉంటాను. ధర్మోద్గతుడు మళ్ళీ ధర్మాసనం మీదికి వచ్చేవరకు నేను కూర్చోను, పడుకోను. నిలిచి ఉంటాను లేదా నడుస్తుంటాను” అనుకొని ఆ రెండు ఈర్యాపథముల (bodily postures) యందే దేహాన్ని ఉంచుతూ ఆ రాత్రి జాగరం చేశాడు. స్త్యానమిద్ధములకు (sloth and torpor), కామవితర్కములకు (preoccupation with sense desires), వ్యాపాదవితర్కానికి (ill-will) చిత్తంలో చోటివ్వలేదు. “ధర్మోద్గతుడు మళ్ళీ ఎప్పుడు వస్తాడు, ఎప్పుడు మళ్ళీ ఆ దివ్య సందేశాన్ని వినగలుగుతాను?” అనే తత్పరతతో జాగరం చేశాడు. శ్రేష్ఠిదారిక కూడా అతణ్ణి అనుసరించి జాగరం చేసింది.

* * *

ధర్మోద్గతుడు మళ్ళీ ధర్మాసనం మీదికి వచ్చే వేళ అయ్యింది. సదాప్రరుదితుడు చక్కగా ఆసనాన్ని అమర్చి పరిసరాలను శుభ్రం చేసి ఆ మహాసత్త్వుని రాక కోసం కాచుకొన్నాడు. గాలికి దుమ్ము రేగడం చూశాడు. “అయ్యో, ఈ దుమ్ము ఆ మహాసత్త్వుని మీదికి పోతుందికదా! ఎలా?” అనుకొని నీళ్లు చిమ్మదలచి నీటి కోసం చూశాడు. పాపాత్ముడైన మారుడు సదాప్రరుదితుని చిత్తాన్ని క్రుంగదీసి దౌర్మనస్యం (dejection) పాలు చేసి అతని ధర్మోత్సాహాన్ని దెబ్బతీయాలనుకొని సదాప్రరుదితునికి ఒక బొట్టు నీళ్లు కూడా లభించకుండా చేశాడు. మహాసత్త్వుడైన బోధిసత్త్వ సదాప్రరుదితుని చిత్తం వికారం చెందలేదు. “నీళ్లు దొరక్కపోతే ఏమి? ఈ భూప్రదేశాన్ని నా రక్తంతో తడుపుతాను. అనవరాగ్రమైన (beginningless and endless) ఈ సంసారంలో ఎన్నో

సార్లు ఈ దేహం వృథాగా భగ్నం అయ్యింది. ఇంతటి పుణ్యకార్యం కోసం ఇప్పుడు భగ్నం చేయడానికి విచారం ఎందుకు? ధర్మోద్గతుని వీుదికి దుమ్ము పోరాదు. ఇదియే నాకు ముఖ్యం" అనుకొని ఉద్యుక్తుడయ్యాడు. అతని త్యాగనిశ్చయాన్ని దివ్యదృష్టితో తెలిసికొనిన ఇంద్రుడు "సదాప్రరుదితుడు అనుకొన్నది తక్షణం చేసివేస్తాడు. అతణ్ణి అనుసరిస్తూ శ్రేష్ఠిదారిక కూడా అలానే త్యాగానికి సిద్ధపడుతుంది. దీన్ని నివారించాలి" అనుకొని తన ప్రభావంతో ఆ భూప్రదేశాన్ని వెంటనే దివ్య చందనఉదకంతో తడిపివేశాడు.

* * *

అనేక లక్షల సంఖ్యలో గుమికూడిన ఆ పర్షదంలో (సభ= assembly) ధర్మోద్గతుడు గావించిన ప్రజ్ఞాపారమితాదేశన (demon-stration of perfection of wisdom) వినిన సదాప్రరుదితునికి అరవై లక్షల ముప్పై సమాధులు (concentrations) కలిగాయి.

-----X-----

సదాప్రరుదితుణ్ణి స్మరించగానే నామధేయ సామ్యం వల్ల వెంటనే మరో బోధిసత్త్వుడు జ్ఞాపకానికి వస్తాడు. ఈ బోధిసత్త్వుని వృత్తాంతం విపులంగా సద్ధర్మపుండరీక సూత్రంలో ఉన్నది. ఇక్కడ దాన్ని సంక్షిప్తం చేసి పాఠకులకు అందిస్తున్నాను.

సదాపరిభూతుడు (Ever Despised) అనే బోధిసత్త్వుడుండే వాడు. ఎవరైనా దారిలో ఎదురైతే చాలు వినయంగా నమస్కరించి "మీమీద నాకు చాలా గౌరవం ఉన్నది. మిమ్మల్ని నేను ఎప్పటికీ

అసహ్యించుకోను. భవిష్యత్తులో మీరు తథాగతులు అర్హతులు సమ్యక్ సంబుద్ధులు కాబోతున్నారు" అని పలికేవాడు. ప్రజలు మొదట్లో అతణ్ణి, అతని మాటలను ఉపేక్షించి ఊరుకున్నారు. కానీ ఎదుట పడినప్పుడల్లా అతడు అదే వరసగా వ్యాకరిస్తుంటే (predict చేస్తుంటే) వాళ్లకు చిరాకు వేసి "ఎవడ్రా నీవు? మాకొక తలనొప్పిగా తయారయ్యావు. మాకు బుద్ధత్వం కలుగుతుంది, బుద్ధత్వం కలుగుతుంది అని ఊదరగొట్టున్నావు. బుద్ధత్వాన్ని మేమేమీ కోరుకోవడం లేదు. పోరా పో" అని కసిరికొట్టూ అవమానించేవాళ్లు. అయినా అతడు తన పద్ధతిని మార్చుకోలేదు. ఆ తరువాత అతను కనిపిస్తే చాలు దగ్గరకు రానీయకుండా రాళ్లు తీసుకొని అతని మీదికి రువ్వేవాళ్లు. సదాపరిభూతుడు పారిపోయి ఒక చెట్టు వెనకో గోడ వెనకో దాక్కొని అక్కడ్నుంచే వాళ్లకు వినిపించేవిధంగా ఉచ్చైఃస్వరంతో "మీమీద నాకు చాలా గౌరవం ఉన్నది, పూజ్యభావం ఉన్నది. భవిష్యత్తులో మీరు తథాగతులు, అర్హతులు, సమ్యక్ సంబుద్ధులు కాబోవుచున్నారు" అని అరచి చెప్పేవాడు.

ఇది ఈనాటి కథ కాదు. ఈ లోకధాతువులో జరిగినదీ కాదు. వినిర్భోగ కల్పకాలంలో మహాసంభవ లోకధాతువులో జరిగిన కథ!

హృదయసూత్రం పరిచయం

హృదయసూత్రం ఇరవైఐదు పంక్తుల రూపంలోనూ పద్నాలుగు పంక్తుల రూపంలోనూ* ఉన్నది. ఇక్కడ 25 పంక్తుల సూత్రాన్ని తెలుగు అనువాద సహితంగా పాఠకుల ముందుంచుతాను. ఆ రోజుల్లో లేఖకులకు రుసుము చెల్లించడానికి ఈ పంక్తుల లెక్కలు అవసరమయ్యాయి.

ఈ ఒక పేజీ చిన్న సూత్రానికి వేయి పేజీల వివరణమూ వ్రాయువచ్చు. ఒక పేజీకి ఒక పేజీ మాత్రమే అనువదించి సరిపెట్టుకోనూవచ్చు. ఈ రచయిత రెండవ పద్ధతి అవలంబించాడు.

నూరుకోట్ల పంక్తుల ప్రజ్ఞాపారమిత సూత్రం గంధర్వలోకంలో భద్రపరుపబడియున్నది. కోటి పంక్తుల గ్రంథం దేవలోకంలో ఉన్నది. ఇంత పెద్దవి మానవులకు అవసరం లేదని నాగలోకంలో భద్రపరచ బడియుండిన లక్షపంక్తుల గ్రంథాన్ని నాగార్జునుడు వెలుగులోకి తెచ్చాడు. మానవుల్లోనూ రుచిభేదాలున్నాయి. కొందరికి విస్తారంగా విషయం

---

* ప్రారంభంలో కొన్ని పంక్తులు, ముగింపులో కొన్ని పంక్తులు తీసివేస్తే పద్నాలుగు పంక్తుల రూపం అవుతుంది.

స్తున్నాడు. నీ గానం వినాలని ఉవ్విళ్లూరుతూ నిన్ను తోడ్కొనిరమ్మని పంపాడు."

హోయిచి అతని వెంట వెళ్లాడు. రాచశిబిరంలో ప్రవేశించాడు. ...రం చాలా సందడిగానే ఉన్నది. రాజు ఉన్నచోట ఉండే సందడి హోయిచీని భటులు రాజుగారి ముందుకు తీసుకెళ్లి ఒక మెత్తని ... పరచి అతణ్ణి కూర్చోమన్నారు. హోయిచీ ఆ తివాచీ మీద ...డైనాడు. హైకీ తెగవారి వీరమరణాన్ని వర్ణించే చివరి విషాద ...లను గానం చేయమని రాజు కోరాడు.

ఆ సభలో అంగనాజనం కూడా ఉన్నారు. హోయిచి గానం ...లుపెట్టగానే మెచ్చికోలు శబ్దాలు అన్ని వైపులనుండి వినిపించాయి. ... కొనసాగే కొలది మెచ్చికోలు శబ్దాలు అణిగిపోయి సభ మొత్తం ...ల ఏడుపుల ధ్వనులతో నిండిపోయింది. గానం ముగిశాక రాజు ...యిచీని మరో ఆరుదినాల పాటు వచ్చి గానం చేయమని కోరాడు. ...రువాత సమురాయి వీరుడు హోయిచీని అమిదాజీ దేవాలయంలో ...పెట్టి "మళ్లీ రేపు వస్తాను" అని సెలవు తీసుకొన్నాడు.

మరునాటి రాత్రి కూడా ఆ వీరుడు వచ్చి హోయిచీని ...బెట్టుకొని వెళ్లాడు. ఆ చీకటిలో హోయిచీ బైటకు వెళ్తుంటే ఆ ...లయ పరిచారకులు గమనించి "ఈ గుడ్డోడు చీకట్లో ఒంటరిగా ...కి వెళ్తున్నాడు?" అనుకొని అతణ్ణి అనుసరించారు. కానీ దట్టమైన ...ంచు కారణంగా అతను పోతున్న జాడ కనుక్కోలేక నలువైపుల ...డం ప్రారంభించారు. అలా వెతుకుతుండగా వారికి దూరం

నుండి హోయిచీ గానం వినిపించింది. గానం వినిపించిన దిశగా నడుస్తూ వాళ్లు ఒక శ్మశానం చేరారు. ఆ శ్మశానంలో ఒక మూల హోయిచీ ఒంటరిగా కూర్చొనియున్నాడు. ఆ పరిచారకులు అతణ్ణి లేవదీసి అమిదాజీ ఆలయానికి తీసుకొచ్చి ఆ ఆలయ విహార పెద్ద భిక్షువుకు జరిగిన విషయం చెప్పారు.

హోయిచీ గానం చేసింది రాజదర్బారులో కాదు శ్మశానంలోని దెయ్యాలకు అని పెద్ద భిక్షువు గ్రహించాడు. ఇలానే వదలివేస్తే ఏడవదినం రాత్రి గానం తరువాత హోయిచీ బ్రతుకడు, చంపబడుతాడు అని కూడా పెద్ద భిక్షువు గ్రహించి దెయ్యాలకు కనబడనీయకుండా హోయిచీని దాచే ఉపాయం ఆలోచించి మరుసటి దినం పొద్దు పోయాక చిన్న భిక్షువుతో ఇలా అన్నాడు: "హోయిచీ దేహం అంతా హృదయసూత్రను వ్రాసి పెట్టు." చిన్న భిక్షువు వెంటనే బ్రష్షు, ఇంకు తెచ్చి అతని దేహమంతా హృదయసూత్ర పంక్తులతో నింపివేసి అతణ్ణి ఆ రాత్రంతా మౌనంగా కూర్చోమని ఆదేశించి వెళ్లిపోయాడు. హోయిచీ మౌనంగా కూర్చొన్నాడు. సమురాయి వీరుడు వచ్చిన అలికిడి అయ్యింది. అయినా మౌనాన్ని వీడలేదు. ఉన్నట్లుండి తన రెండు చెవులు ఎవరో పుటుక్కున తెంపివేసినారు. భరించరాని బాధ! అంత బాధను అతను దిగమింగాడు. "అయ్యో, అమ్మా" అని అరవలేదు. "అరిస్తే చస్తాను" అని అతనికి తెలుసు.

మరుసటి దినం తెల్లవారగానే పెద్ద భిక్షువు, చిన్న భిక్షువు వచ్చి చూశారు. చెవులు రెండూ తెగి రక్తం కారుతున్న హోయిచీ

కనిపించాడు. తను చేసిన తప్పిదం అప్పుడు జ్ఞాపకం వచ్చి చిన్న భిక్షువు చాలా పశ్చాత్తాపం చెందాడు. హృదయసూత్రంలోని మొదటి వాక్యం "ఏవం మయా శ్రుతమ్" హోయిచీ దేహం మీద వ్రాయబోతూ ఆ వాక్యాన్ని చెవుల మీద వ్రాస్తే బాగుంటుందనుకొని మిగతా సూత్రాన్ని దేహమంతా వ్రాసి చివర చెవుల సంగతి అతడు మరచిపోయాడు. ఇంతకీ ఈ కథ వల్ల తెలిసేది ఏమిటంటే భూతప్రేత పిశాచాదులను దగ్గరకు రానీయకుండా నిలువరించే అద్భుతశక్తి హృదయసూత్రకు ఉందని. హృదయసూత్ర ప్రభావాన్ని తెలిపే మరొక ఇతివృత్తం:

హ్యూయన్‌త్సాంగ్

హ్యూయన్‌త్సాంగ్(600-664) తన జీవితంలో ఎదురైన ఇక్కట్లులన్నిటినీ అధిగమించడానికి ప్రజ్ఞాపారమిత హృదయసూత్రాన్ని (Heart Sutra) నమ్ముకొన్నాడు. నైరుతి చైనాలోని షుహ్ ప్రాంతంలో ఆయన నివసించినపుడు ఒళ్లంతా కురుపులతో బాధపడుచున్న ఒక వృద్ధుణ్ణి తన కుటీరానికి తీసుకువచ్చి ఆశ్రయం ఇచ్చి సపర్యలు చేసి అతనికి ఉపశమనం కలిగించాడు. ఆ వృద్ధుడు, హ్యూయన్‌త్సాంగ్‌పట్ల కృతజ్ఞతను ప్రకటించి తన వద్ద ఉన్న ఒక చిన్న పుస్తకాన్ని కానుకగా ఇచ్చి సెలవు తీసుకొన్నాడు. ఆ చిన్న పుస్తకమే హృదయసూత్రం. దాన్ని పఠించగానే హ్యూయన్‌త్సాంగ్ జీవితం ఒక మలుపు తిరిగింది. భారతదేశానికి స్వయంగా వెళ్లి సూత్ర గ్రంథాలన్నిటినీ సేకరించి చైనాకు తీసుకరాదలచి ప్రయాణమయ్యాడు. భయంకరమైన ఒక ఎడారిలో

ఒంటరిగా ప్రయాణిస్తుండగా వింత వింత ఆకారాలతో భీతిని కలిగించే భూతప్రేతపిశాచాలు హ్యూయన్‌త్సాంగ్‌ని చుట్టుముట్టాయి. మొదట ఆయన క్వాన్-యిన్ నామమును స్మరించాడు. ప్రయోజనం కనిపించలేదు. ఆపైన హృదయ సూత్రాన్ని పఠించడం మొదలు పెట్టాడు. హృదయసూత్ర పదాల ధ్వని ఆయన కంఠం నుండి వెలువడగానే తక్షణమే భూతప్రేతపిశాచాలు మాయమయ్యాయి.

The Buddha-Dhamma is a moral and philosophical system which expounds a unique path of Enlightenment, and is not a subject to be studied from a mere academic standpoint.

The Doctrine is certainly to be studied, more to be practised, and above all to be realized by oneself.

Mere learning is of no avail without actual practice. The learned man who does not practise the Dhamma, the Buddha says, is like a colourful flower without scent.

He who does not study the Dhamma is like a blind man. But, he who does not practise the Dhamma is comparable to a library.

- *NARADA*

ప్రజ్ఞాపారమితహృదయసూత్రం

ఓం నమో భగవత్యై ఆర్యప్రజ్ఞాపారమితాయై

1

ఏవం మయా శ్రుతమ్. ఏకస్మిన్ సమయే భగవాన్ రాజగృహే విహరతిస్మ గృధ్రకూటే పర్వతే మహతా భిక్షుసంఘేన సార్థం మహతా చ బోధిసత్త్వసంఘేన. తేన ఖలు సమయేన భగవాన్ గంభీరావసంబోధం నామ సమాధిం సమాపన్నః. తేన చ సమయేన ఆర్యావలోకితేశ్వరో బోధిసత్త్వో మహాసత్త్వో గంభీరాయాం ప్రజ్ఞాపారమితాయాం చర్యాం చరమాణః ఏవం వ్యవలోకయతిస్మ. పంచస్కంధాంస్తాంశ్చ స్వభావశూన్యం వ్యవలోకయతి.

అనువాదం

నేను వినిన విధంబెట్టిదనిన, ఒకానొక సమయమున భగవానుడు రాజగృహ నగర సమీపంలోని గృధ్రకూట పర్వతం మీద పెద్ద భిక్షు సంఘంతోనూ గొప్ప బోధిసత్త్వసంఘంతోనూ ఆసీనుడైయుండినాడు. అప్పుడు భగవానుడు "గంభీరావసంబోధం"(perception of the profound) అనే పేరు కలిగిన సమాధిలో లీనమయ్యాడు. అప్పుడు మహాసత్త్వుడు బోధిసత్త్వుడు అయిన ఆర్య అవలోకితేశ్వరుడు ప్రజ్ఞాపారమితయందు చిత్తాన్ని చరింపజేస్తూ పంచస్కంధాలను స్వభావశూన్యములుగా దర్శించినాడు.

వివరణము: మొదటి వాక్యం "ఏవం మయా శ్రుతమ్" అనేది ఆనందుని వాక్యంగా సంప్రదాయం చెబుతుంది. చారిత్రకదృష్టి కలిగినవాళ్లు హృదయసూత్రను క్రీ.శ.4వ శతాబ్దం నాటిదని చెబుతారు. ఏ కాలం నాటిదైతేనేమి బంగారం బంగారమే! ధర్మకాయాన్ని (ultimate reality) స్పృశించిన ఋషుల వాక్యాలు ఇవి అనుకొంటే సరిపోతుంది. "యత్కించిత్ సుభాషితమ్ తత్ సర్వం బుద్ధభాషితమ్" అని ఒక నానుడి ఉన్నది. ఎక్కడ ఏ చిన్న మంచిమాట విన్నా అదంతా బుద్ధభాషితమే అని పై సంస్కృత వాక్యానికి అర్థం. బోధిసత్త్వులు ధ్యానంలో అనుభవించి ఆనందించే దివ్యరూపానికి సంభోగకాయం అని పేరు. ఈ సంభోగకాయం నుండియే మహాయాన సూత్రాలు ఆవిర్భవించాయి. సమాధిస్థితుల నుండి ఆవిర్భవించిన దివ్య సూత్రాలకు కాల పరిమితులు విధించుకోవడం అధ్యాత్మికంగా సరియైన ధోరణి కాదు.

మంజుశ్రీ, అవలోకితేశ్వర, సమంతభద్ర, గగనగంజ, వజ్రపాణి, సర్వనీవరణవిష్కంభి, క్షితిగర్భ, ఆకాశగర్భ, వ్యూహరాజ, ఇంద్రజాలి, రత్నగర్భ, భైషజ్యగురు, మహాస్థామప్రాప్త మొదలగు బోధిసత్త్వుల్లో మంజుశ్రీ, అవలోకితేశ్వరులు చాలా ప్రసిద్ధులు. ప్రజ్ఞకు సాకారమూర్తి మంజుశ్రీ. కరుణకు సాకారం అవలోకితేశ్వరుడు.

ఈ భూమి మీద ఒక సంవత్సరం కాలం పాటు విడువకుండా వర్షం పడుతుందనుకొందాము. ఎన్ని చినుకులో లెక్కించడం సాధ్యమా? అలాగే అవలోకితేశ్వరుని పుణ్యసంభారాన్ని లెక్కించడం, కొలవడం

ఎవరి తరమూ కాదు. నిరుపధిశేష నిర్వాణ ధాతువులో ప్రవేశించడం ఆయనకు చిటిక వేసినంత తేలిక కానీ నిర్వాణం వద్దనుకొన్నాడు. దీనులకు, దుఃఖితులకు, బాధితులకు సహాయపడడమే లక్ష్యంగా పెట్టుకొన్నాడు. "అవలోకితేశ్వరా" అంటూ ఒక పుష్పం అర్పించినా చాలు దేవలోకం వెళ్లేంత పుణ్యం కలుగుతుంది. పర్షచ్ఛారాద్యభయం (సభాకంపం) ఉన్నవాళ్లు మనస్సులో అవలోకితేశ్వరుణ్ణి స్మరిస్తే చాలు భయం పోతుంది. చక్కగా ఉపన్యాసం ఇచ్చి దిగిరాగలరు. మోక్షానికి సులభోపాయంగా ఆయన "ఓం మణి పద్మే హూం" అనే దివ్య మంత్రాన్ని ప్రపంచానికి కానుకగా ఇచ్చియున్నాడు. టిబెట్టులో ఎక్కడ చూసినా ఈ మంత్రం శిలల మీద గోడల మీద లిఖింపబడియుండడం కనిపిస్తుంది. ఈ హృదయసూత్రం చివర కూడా ప్రజ్ఞాపారమిత మంత్రాన్ని మనకు ప్రసాదించియున్నాడు. ప్రజ్ఞాపారమితా స్థాయినుండి చూసిన ఆయన దృష్టికి పంచస్కంధములు స్వభావ శూన్యములుగా కనిపించాయి. సంవృతిసత్యాన్ని, పరమార్థసత్యాన్ని* ఏకకాలంలో చూడగలగడం ఒక్క బుద్ధునికి మాత్రమే సాధ్యం. బుద్ధుని అంతటివాడైన అవలోకితేశ్వరునికి సాధ్యం. మనకు కేవలం సంవృతి మాత్రమే గోచరమవుతుంటుంది. శూన్యతా యోగులకు ధ్యానంలో పరమార్థం మాత్రమే గోచరిస్తుంది.

---

* ద్వే సత్యే సముపాశ్రిత్య బుద్ధానాం ధర్మదేశనా

లోకసంవృతిసత్యం చ సత్యం చ పరమార్థతః

Buddha's teaching of the Dharma is based on two truths: A truth of worldly convention and an ultimate truth.

-ఆచార్య నాగార్జునుని మధ్యమకశాస్త్రం (25-8)

ధ్యానం నుండి లేచాక మనకు వలె వాళ్లకు కూడా మళ్లీ సంవృతియే గోచరమవుతుంది. రెంటినీ ఏకకాలంలో చూడగలిగితే అదే బుద్ధత్వం.

శారిపుత్రుడు శ్రావకయానీయులలో అగ్రేసరుడు. శూన్యతా సింహనాదం వినదగు యోగ్యుడు. కనుక బుద్ధుడు అతణ్ణి అనుగ్రహింపదలచి తన అనుభావం (power) ద్వారా శారిపుత్రునికి ప్రశ్నించే ప్రేరణ ఇవ్వబోతున్నాడు.

2

అథాయుష్మాన్ శారిపుత్రో బుద్ధానుభావేన ఆర్యావలోకితేశ్వరం బోధిసత్త్వమేతదవోచత్-యః కశ్చిత్ కులపుత్రో గంభీరాయాం ప్రజ్ఞాపారమితాయాం చర్యాం చర్తుకామః కథం శిక్షితవ్యః? ఏవముక్తే ఆర్యావలోకితేశ్వరో బోధిసత్త్వో మహాసత్త్వః ఆయుష్మంతం శారిపుత్రమేతదవోచత్-యః కశ్చిచ్ఛారిపుత్ర కులపుత్రో వా కులదుహితా వా గంభీరాయాం ప్రజ్ఞాపారమితాయాం చర్యాం చర్తుకామః తేనైవం వ్యవలోకితవ్యం. పంచస్కంధాంస్తాంశ్చ స్వభావశూన్యాన్ సమనుపశ్యతిస్మ.

అనువాదం

ఆ పిమ్మట బుద్ధానుభావం (power of Buddha) చేత ప్రేరితుడై శారిపుత్రుడు ఆర్యఅవలోకితేశ్వరస్వామిని ఇలా ప్రశ్నించాడు: "ప్రజ్ఞాపారమితలో చరింపదలచిన కులపుత్రుడు ఏ విధమైన శిక్షణను (training) గడించవలెను?" అవలోకితేశ్వరస్వామి ఇలా అన్నాడు: "శారిపుత్రా, ప్రజ్ఞాపారమితలో చరింపదలచిన కులపుత్రుడు పంచస్కంధాలను స్వభావశూన్యములుగా దర్శించవలెను."

3

రూపం శూన్యతా, శూన్యతైవ రూపం. రూపాన్న పృథక్ శూన్యతా, శూన్యతాయా న పృథక్ రూపం. యద్రూపం సా శూన్యతా, యా శూన్యతా తద్రూపం. ఏవం వేదనా సంజ్ఞా సంస్కార విజ్ఞానాని చ శూన్యతా. ఏవం శారిపుత్ర సర్వధర్మాః శూన్యతాऽలక్షణా అనుత్పన్నా అనిరుద్ధా అమలా విమలా అనూనా అసంపూర్ణాః.

అనువాదం

రూపం (matter / body) శూన్యత. శూన్యతయే రూపం. రూపానికి వేఱుగా శూన్యత ఉండదు. శూన్యతకు వేఱుగా రూపం ఉండదు. ఏది రూపమో అది శూన్యత. ఏది శూన్యతయో అది రూపం. ఇట్లే వేదన, సంజ్ఞ, సంస్కార, విజ్ఞానములు కూడా శూన్యతయే. శారిపుత్రా, ఈ విధంగా అన్ని ధర్మములున్నూ శూన్యతయే; లక్షణములు లేనివియే (without characteristic marks); అవి ఉత్పన్నములు కానివి (unproduced); అనిరోధములు (unceased); అమలములు (stain-less); విమలములు (not stainless); సంపూర్ణములు (without de-crease); అసంపూర్ణములు (without increase).

4

తస్మాత్తర్హి శారిపుత్ర శూన్యతాయం న రూపం, న వేదనా, న సంజ్ఞా, న సంస్కారాః, న విజ్ఞానం. చ చక్షుర్న శ్రోతమ్ న ఘ్రాణం న జిహ్వా న కాయో న మనో న రూపం న శబ్దో న గంధో న రసో న స్ప్రష్టవ్యం న ధర్మాః. న చక్షుర్ధాతుర్యావన్న మనోధాతుర్న ధర్మధాతుర్న

మనోవిజ్ఞానధాతుః. న అవిద్యా న అవిద్యాక్షయో యావన్న జరామరణం న జరామరణక్షయః. న దుఃఖసముదయనిరోధమార్గా. న జ్ఞానం న ప్రాప్తిర్నాప్రాప్తిః. తస్మాచ్ఛారిపుత్ర అప్రాప్తిత్వేన బోధిసత్త్వానాం ప్రజ్ఞాపారమితామాశ్రిత్య విహరత్యచిత్తావరణః. చిత్తావరణనాస్తిత్వాదత్రస్తో విపర్యాసాతిక్రాంతో నిష్ఠనిర్వాణః. త్ర్యధ్వవ్యవస్థితాః సర్వబుద్ధాః ప్రజ్ఞాపారమితామాశ్రిత్య అనుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధాః

అనువాదం

కనుక శారిపుత్రా, శూన్యతయందు రూపం లేదు, వేదన లేదు, సంజ్ఞ లేదు, సంస్కారములు లేవు, విజ్ఞానము లేదు, చక్షువు లేదు, శ్రోతము లేదు, ఘ్రాణం లేదు, జిహ్వా లేదు, కాయం (స్పర్శేంద్రియం) లేదు, మనస్సు లేదు, రూపం లేదు, శబ్దం లేదు, గంధం లేదు, రసం లేదు, స్ప్రష్టవ్యం లేదు, ధర్మములు (mind objects) లేవు. చక్షుర్ధాతువు.... మనోధాతువు లేదు, ధర్మధాతువు లేదు, మనోవిజ్ఞానధాతువు లేదు. అవిద్య లేదు, అవిద్యాక్షయం లేదు. జరామరణములు లేవు. జరామరణ క్షయమూ లేదు. దుఃఖం లేదు, సముదయం లేదు, నిరోధం లేదు, మార్గం లేదు. జ్ఞానం లేదు, ప్రాప్తి లేదు, అప్రాప్తి లేదు. ప్రాప్తి లేదు కనుక బోధిసత్త్వుల చిత్తం ప్రజ్ఞాపారమితను ఆశ్రయించి ఆవరణరహితం అవుతుంది. ఆవరణరహితచిత్తులు కనుక భయాలు భ్రమలు లేకుండా నిర్వాణంలో నిలిచినవారవుతారు. మూడు కాలాలోని బుద్ధులు అందరు కూడా

ప్రజ్ఞాపారమితను ఆశ్రయించియే అత్యుత్తమమైన సమ్యక్సంబోధిని పొందినారు.

వివరణము: "ఏమీ లేదు, ఏమీ లేదు" అని నిషేధించు కొంటూపోతే ఇక మిగిలియున్నదేమిటి? దృక్ స్వరూపమా? కాదు. దృక్కు-దృశ్యం సాపేక్షికములు. దృశ్యం ఉంటేనే దృక్. దృక్ ఉంటేనే దృశ్యం. కనుక ఈ రెండింటి ఉపశమనమే శూన్యత. వినేవాళ్ల భయాన్ని, విముఖతను తగ్గించే ఉపాయంగా దీన్ని ధర్మకాయం అనీ, భూతకోటి (reality limit) అనీ, తథతా అనీ చెప్పడం ఉంటుంది. శూన్యత అనే పదం ఇష్టం లేనివాళ్లు పూర్ణత అనే పదాన్ని పర్యాయపదంగా తీసుకోవచ్చు. (శూన్యత = పూర్ణత). ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే. పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే.*

5

తస్మాద్ జ్ఞాతవ్యః ప్రజ్ఞాపారమితామహామంత్రో మహావిద్యా మంత్రోఽనుత్తరమంత్రోఽసమసమమంత్రః సర్వదుఃఖప్రశమనః సత్యమమిథ్యత్వాత్ ప్రజ్ఞాపారమితాయాముక్తో మంత్రః. తద్యథా గతే గతే పారగతే పారసంగతే బోధి స్వాహా

అనువాదం

కనుక ప్రజ్ఞాపారమిత మహామంత్రాన్ని మహావిద్యామంత్రంగా, సాటిలేని మంత్రంగా, అసమసమ (equal to the unequalled)

---

*మనకు భయం ఉండదు కానీ ప్రథమశ్రేణి యోగులెవరైనా ఉంటే వారికి ఇదంటే భయమే. వణికిపోతారు. (అభయే భయదర్శినః)

మంత్రంగా, సర్వదుఃఖ ప్రశమనంగా తెలియవలెను. మిథ్య కాదు కనుక ఇది సత్యమని తెలియవలెను. ప్రజ్ఞాపారమితలో చెప్పబడిన ఆ మంత్రం: గతే గతే పారగతే పారసంగతే బోధి స్వాహా.

వివరణం: హృదయసూత్రం మరియూ ఇతర మహాయాన సూత్రాలు చీనాభాష, టిబెట్టుభాష, జపాన్‌భాష మొదలగు ఇతర భాషలలోనికి అనువదింపబడినపుడు మంత్రాలు, ధారణిలకు అనువాదం జరుగలేదు. మంత్రాలు, ధారణీల్లోని పదాలకు అర్థం తెలుసుకొనే విధానం సరికాదేమో! ఇవి శబ్దశక్తి కలిగినవి కనుక శబ్దాలకే ప్రాధాన్యం. కనుక ఇతర భాషలవారు మంత్రాలను, ధారణీలను యథాతథంగా వాళ్ల లిపిలో వ్రాసుకొన్నారు (transliteration). మంత్రం మీద వివరణం కొంచంగానైనా పాఠకులు ఆకాంక్షిస్తారు కనుక వజ్రపాణి అనే వ్యాఖ్యాత వివరణం కొంచంగా ఇక్కడ చూపుతాను. రెండవ ధ్యానంలో చిత్తం, వితర్క విచారాలనుండి (thought process) విముక్తమవుతుంది కనుక ఆ స్థితిలో చిత్తం వాగుడు నుండి విముక్తమవుతుంది. (గతే గతే). నాలుగవ ధ్యానంలో శ్వాసప్రశ్వాసలు ఆగిపోతాయి కనుక కాయిక వ్యాపారం నుండి చిత్తం ఆ స్థితిలో విముక్తమవుతుంది. (పారగతే). సంజ్ఞా వేదనీయ నిరోధ సమాపత్తిలో చిత్తం దుఃఖం నుండి విముక్తమవుతుంది కనుక పారసంగతే. మనస్సు పూర్తిగా ఉపశమించాక బోధి. దేవీ మంత్రం కనుక ముగింపుగా స్వాహా.

శూన్యతాధ్యానం వీలుపడనివారిని కూడా అనుగ్రహిస్తూ హృదయసూత్రం చివర అవలోకితేశ్వరుడు మహాకరుణతో ఈ మంత్రాన్ని

ప్రసాదించాడు. పెదవులు, నోరు, నాలుక కదిలించకుండా జపించడానికి వీలయ్యే మంత్రం ఇది. భక్తి, శ్రద్ధ, వినయం, గౌరవం తప్పించి ఇతర నియమాలు అక్కర్లేదు. చేయవలసిన దైనందిన పనులు వదలివేసి జపం చేయవలసిన అవసరం లేదు. ఏమీ పని చేయకుండా ఊరక కూర్చొన్న సమయాల్లో లేదా పడుకొన్నాక నిద్ర పట్టేంతవరకూ చేయవచ్చు. ఏమీ పనిలేని సమయాల్లోనే మనస్సు పనికిమాలిన ఆలోచనలు చేస్తుంది. కనుక అట్టి సమయాల్లో ఈ మంత్రాన్ని ఉపయోగించుకొంటే సరిపోతుంది. జపించడం అనేది ఒక విధిగా కర్తవ్యంగా భావించరాదు. బరువుగా యాంత్రికంగా చేయనే చేయకూడదు. ఏదో లభిస్తుంది అనే లోభంతో (greed) అసలే చేయకూడదు. ప్రార్థన విషయంగానూ ఇంతే. జపానికి ముందు కొంతసేపు ఉదాత్తమైన భావన చేస్తే చేసుకోవచ్చు. నిర్వాణానికి రాచబాట ఇది అనీ, ధర్మకాయ ప్రవేశానికి ద్వారాలు తెరచేది ఇది అనీ, బుద్ధులు, బోధిసత్త్వులు, యోగులు, ఋషులు మొదలగువారి చిత్తాలతో తన చిత్తాన్ని అనుసంధింపజేసేది ఇది అనీ, మారసైన్యాన్ని దూరంగా ఉంచేది ఇది అనీ ఇంకా ఇలా తోచిన రీతిలో కాసేపు ఊహించాక జపం మొదలుపెట్టే బాగుంటుంది. జపించేటప్పుడు మౌనంగా జరిగే శబ్దోచ్చారణ మీదనే మనస్సు పెట్టాలి. కాలనియమం, సంఖ్యానియమం, ఆసననియమం అక్కర్లేదు. ఈ రచయిత ఈ వివరణాన్ని తనకు తానే ఇచ్చుకొంటున్నాడు కనుక పాఠకులు అవశ్యం స్వీకరించవలసిన అగత్యం ఏమీ లేదు. అధ్యాత్మికంగానూ ఎవరికివారు ప్రయోగాలు చేయడం, స్వానుభవాన్ని చూసుకోవడం చేయాలి. క్లిక్

అయితే సరి కాకపోతే వదలివేయువచ్చు. గతే గతే పారగతే పారసంగతే బోధి స్వాహా

6

ఏవం శారిపుత్ర గంభీరాయాం ప్రజ్ఞాపారమితాయాం చర్యాయాం శిక్షితవ్యం బోధిసత్త్వేన.

అథ ఖలు భగవాన్ తస్మాత్సమాధేర్వ్యుత్థాయ ఆర్యావలోకితేశ్వరస్య బోధిసత్త్వస్య సాధుకారమదాత్-సాధు సాధు కులపుత్ర ! ఏవమేతత్ కులపుత్ర, ఏవమేతద్ గంభీరాయాం ప్రజ్ఞాపారమితాయాం చర్యాం చర్తవ్యం యథా త్వయా నిర్దిష్టమ్. అనుమోద్యతే తథాగతైరర్హద్భిః.

ఇదమవోచద్భగవాన్. ఆనందమనా ఆయుష్మాన్ శారిపుత్రః ఆర్యావలోకితేశ్వరశ్చ బోధిసత్త్వః సా చ సర్వావతీ పరిషత్ సదేవమానుషాసురగంధర్వశ్చ లోకో భగవతో భాషితమభ్యనందన్.

ఇతి ప్రజ్ఞాపారమితాహృదయసూత్రం సమాప్తమ్

అనువాదం

శారిపుత్రా, బోధిసత్త్వులయినవారు గంభీరమైన ప్రజ్ఞాపారమితను పైన తెలిపిన విధంగా తెలుసుకొనవలెను.

ఆ పిమ్మట భగవానుడు సమాధి నుండి వ్యుత్థితుడై అవలోకితేశ్వరుణ్ణి ఈ విధంగా మెచ్చుకొన్నాడు: "సాధు సాధు (well done well done) కులపుత్రా అవును అది అటులనే. నీవు తెలిపిన విధంగానే గంభీరమైన ప్రజ్ఞాపారమితయందు చరించవలెను. తథాగతులు,

అర్హతులచే ఇది అనుమోదింపబడినదియే."

భగవానుడు ఇట్లు పలికిన తరువాత శారిపుత్రుడు, అవలోకితేశ్వరుడు, ఆ పరిషత్తు మొత్తమూ, దేవతలు, మనుష్యులు. అసురులు, గంధర్వులు అందరూ ఆనందంతో భగవంతుని భాషితమును అభినందించిరి.

ప్రజ్ఞాపారమిత హృదయసూత్రం సమాప్తం

వివరణ: బుద్ధుని బోధనలు ఎక్కడ వినిపిస్తాయో అక్కడికి దేవతలు ఆలకించడానికి వస్తారని నమ్మకం. చతుర్మహారాజికులు, త్రయస్త్రింశులు, యామలు, తుషితులు, నిర్మాణరతులు, పరనిర్మితవశవర్తినులు, బ్రహ్మకాయికులు, బ్రహ్మపురోహితులు, మహాబ్రాహ్మణులు, పరీత్తాభులు, అప్రమాణాభులు, ఆభాస్వరులు, పరీత్తశుభులు, అప్రమాణశుభులు, శుభకృత్స్నులు, అనభ్రకులు, పుణ్యప్రసవులు, బృహత్ఫలులు, అబృహులు, అతపులు, సుదృశులు, సుదర్శనులు, అకనిష్ఠులు- ఈ ఇరవైమూడు వర్గాల దేవతలకు కూడా బుద్ధుని సూత్రములంటే చాలా ఇష్టము. మహాయాన సూత్రములు- అందులోనూ సద్ధర్మపుండరీకసూత్రం అంటే దేవతలకు మరీ ఇష్టమని కొందరి నమ్మిక. ఉదాహరణగా జపాన్‌దేశం కథ ఒకటి.

జపాన్‌దేశంలో హోగెన్ అనే భిక్షువు అవతంసకసూత్ర (Garland Sutra) భక్తుడు. హోగెన్ సూత్రపఠనం పట్ల ప్రీతి చెంది ఒక దేవత రోజూ అతనికి ఆహారం తెచ్చి ఇచ్చేది. ఒకనాడు అతణ్ణి

చూడడానికి అతని మిత్రుడు రెంజో వచ్చాడు. రెంజో సద్ధర్మ పుండరీకసూత్ర (Lotus Sutra) భక్తుడు. కుశలప్రశ్నలు వేసుకొని కొంతసేపు మాట్లాడుకొన్నాక రెంజో సెలవు తీసుకొంటూ లేచాడు. హోగెన్ అతణ్ణి వెళ్లనివ్వలేదు. "కాసేపు ఆగు, దేవతా భోజనం వస్తుంది. ఆరగించి వెళ్లవచ్చు" అన్నాడు. రెంజో కూర్చున్నాడు. సమయానికి సరిగ్గా భోజనం తెచ్చి అందించే దేవత ఆ దినం ప్రత్యక్షం కాలేదు. మిట్టమధ్యాహ్నం గడిచింది. భోజనం రాలేదు. మధ్యాహ్నం దాటితే బౌద్ధభిక్షువులు ఆహారం తీసుకోరాదు గనుక "ఇక ఈ వేళకి ఉపవాసమే" అంటూ రెంజో లేచి తన నివాసానికి బయలుదేరాడు. హోగెన్ ఆలోచనలో పడ్డాడు: "ఏమిటి ఈ రోజు ఇలా అయ్యింది? దేవత అనుగ్రహాన్ని కోల్పోయానా? లేక రెంజోలో ఏమైనా లోపం ఉండి దేవత రాలేదా?" ఇలా నానా విధాలుగా చింతల పాలయ్యాడు. మరునాడు దేవత ప్రత్యక్షమయ్యింది. "నిన్న ఎందుకు భోజనం తీసుకురాలేదు?" అని హోగెన్ అడిగాడు. "అది నీ తప్పు. ఆ రెంజోని ప్రక్కన కూచోబెట్టుకొన్నావు. అతడు సద్ధర్మపుండరీకాన్ని ధారణ చేసి పారాయణం చేసేవాడు. అతడు ఎక్కడుంటే అక్కడ దేవతలు క్రిక్కిరిసి గుమికూడుతారు. నిన్న ఇక్కడ అలాగే అయ్యింది. సద్ధర్మపుండరీకసూత్ర ప్రియులైన దేవతల రద్దీ వల్ల నేను లోనికి రాలేకపోయాను!"

వజ్రచ్ఛేదిక పరిచయం

వజ్రచ్ఛేదిక (Diamond that cuts through illusion) మూడు వందల పంక్తుల చిన్న గ్రంథం. దీని ఉపయోగమేమిటంటే: మనలో లోతుగా పాతుకొనిపోయిన సత్కాయదృష్టి (individuality view) అనే అజ్ఞాన మహాపర్వతాన్ని- ఇరవై శిఖరాల మహాపర్వతాన్ని-తుత్తునియలు చేయడమే.

ప్రపంచంలో తొట్టతొలుతగా ముద్రితమైన గ్రంథం వజ్రచ్ఛేదిక. క్రీ.శ.864వ సంవత్సరం, మే నెల 11వ తేదీనాడు చైనాలో ముద్రణ పొందింది. మహాయానం వ్యాపించిన దేశాల్లో ఇది నిత్యపారాయణ గ్రంథం. చైనా, టిబెట్, మంగోలియా, కొరియా, జపాన్, వియత్నామ్ దేశాల్లోని బౌద్ధులు ఈ గ్రంథాన్ని భక్తి శ్రద్ధలతో పఠిస్తారు.

బుద్ధవచనాన్ని భక్తి శ్రద్ధలతో పఠిస్తే కలిగే ప్రయోజనాన్ని ఇంత అంత అని కొలవలేము. వేయిమైళ్ల దూరం నడచిపోదలచినవాడు చేయవలసిన మొదటి పని అడుగు వేయడమే. ఈ గ్రంథాన్ని పఠించడం ద్వారా మనం అధ్యాత్మికంగా ముందడుగు వేసి ముందుకు పోదాము.

ఈ గ్రంథం చిన్నదైనా చైనా బౌద్ధాచార్యులు దీనిని ముప్పైరెండు భాగాలుగా విభజించారు. మనకు ఈ గ్రంథం నిండా పునరుక్తులే కనిపిస్తాయి కానీ కుమారజీవుడు, వసుబంధువు మొదలగు

బౌద్ధాచార్యుల దృష్టి వేరు. వారికి మొదటి పదమూడు భాగాల్లో పదిహేడు స్థూలసంశయాల తొలగింపు, మిగిలిన భాగాల్లో పద్దెనిమిది సూక్ష్మసంశయాల తొలగింపు జరిగినట్లు కనిపించింది.!

వజ్రచ్ఛేదిక చదివే పాఠకులకు ముందుగానే హెచ్చరిక ఇవ్వడం బాగుంటుందని అష్టసాహస్రిక ప్రజ్ఞాపారమితనుండి కొన్ని వాక్యాలు:

ప్రజ్ఞాపారమిత మీద సుభూతి చేస్తున్న ప్రసంగం వింటున్న దేవకుమారుల్లో కొందరు మనస్సులో ఇలా అనుకొన్నారు:- "యక్షులు పరస్పరం గొణుక్కునే "కకబికొ" భాష కూడా సులభంగానే మనకు అర్థం అవుతుంది. ఈ సుభూతి ఏమి చెబుతున్నాడో ఏమి బదులిస్తున్నాడో ఏమి ఉపదేశిస్తున్నాడో కొంచం కూడా తెలియడం లేదు."

దేవకుమారులు మనస్సులో ఏమి అనుకొంటున్నారో గ్రహించిన సుభూతి ఇలా అన్నాడు:- "దేవకుమారులారా, ఇక్కడ తెలుసుకొనేందుకు ఏమీ లేదు, ఏమీ లేదు."

పాఠకులను మొదట్లోనే ఇలా హెచ్చరిక చేసి పుస్తకాన్ని మూసివేయించడం తగదు కనుక పఠనం పట్ల పాఠకుల్లో ఉత్సాహాన్ని కలిగించడం కోసం ఆరవ గురువుగారి ఆత్మకథతో వజ్రచ్ఛేదిక మొదలుపెట్టున్నాను.

ఆరవ గురువు

దక్షిణాది జెన్ (ధ్యాన) సంప్రదాయానికి చైనాలో హుయ్-నెంగ్ ఆరవ గురువు. సంప్రదాయాన్ని బుద్ధుని నుండి లెక్కిస్తే హుయ్-నెంగ్ 33వ గురువు అవుతాడు. ఈ సంప్రదాయాన్ని చైనాలో ప్రవేశపెట్టిన బోధిధర్ముడు జెన్‌కు చైనాలో మొదటి గురువయ్యాడు. అసలు మూల గురువు బుద్ధుడు. ఒకనాటి భిక్షు సమావేశంలో బుద్ధుడు ఏమీ మాట్లాడకుండా ఒక పుష్పాన్ని చేతిలోకి తీసుకొని దాన్ని తదేకంగా చూస్తూ ఉండినాడట! అక్కడ సమావేశమైన భిక్షువులలో మహాకాశ్యపుడు ఒక్కడు మాత్రమే ఆ సంకేతం యొక్క పరమార్థాన్ని గ్రహించి మందహాసం చేస్తూ తక్షణమే ముక్తుడయ్యాడట! జెన్ సంప్రదాయం ఇలా మొదట బుద్ధుని హృదయం నుండి మహాకాశ్యపుని హృదయానికి ఆ తరువాత మహాకాశ్యపుని నుండి ఆనందునికి ఇలా సంక్రమిస్తూ (heart to heart transmission) ఆ పరంపరలో 28వ వాడైన బోధిధర్మునికి సంక్రమించింది. బోధిధర్ముడు హిమాలయాలు దాటి చైనాకు వెళ్లి అక్కడ ఈ సంప్రదాయానికి మొదటి గురువయ్యాడు. ఇక ఆరవ గురువుగారి ఆత్మకథ.

* * * * *

ఒకనాడు ఆరవ గురువుగారు కాంటన్ నగరంలోని పావ్‌లిన్ విహారానికి వేంచేశారు. అప్పుడు ఆ నగరపాలకుడు ఇంకా ఇతర ఉన్నతాధికారులు గురువుగారిని సందర్శించి ఆ నగరంలోని ట-ఫన్

దేవాలయం హాలులో బౌద్ధం గురించి ప్రసంగాలు చేయవలసినదిగా మనవి చేశారు. గురువుగారు అంగీకరించారు.

ప్రసంగం వినడం కోసం నగరపాలకుడు, అధికారులు, కన్ఫ్యూషియన్ విద్వాంసులు, టావోయిస్టులు, భిక్షువులు, భిక్షుణీలు ఇంకా ఇతర ప్రముఖ పురజనులు మొత్తం ఓ వేయి మంది హాలులో గుమికూడారు. గురువుగారు వచ్చి ఆసనం మీద కూర్చోగానే అందరూ ఒక్కసారిగా లేచి నమస్కరించి బౌద్ధధర్మాలను చెప్పవలసినదిగా మనవి చేశారు. గురువుగారు అక్కడ చేసిన ప్రసంగ పరంపరలో ఇది మొదటిది:

విద్వజ్జనులారా, బోధిబీజం (seed of enlightenment) మన మనస్సులోనే ఉంది. మనస్సు ద్వారానే మనం బుద్ధత్వం పొంద వలసియున్నది. కనుక మొత్తం ధార్మిక జీవితం మనస్సును చక్కజేసుకోవడం* తప్పించి అన్యమేమీ కాదు. నిగూఢమైన (esoteric)

---

* మనస్సును చక్కజేసుకోవడం మీద శాంతిదేవుడు బోధిచర్యావతారంలో చెప్పిన రెండు శ్లోకాలు గమనించదగినవి:

భూమిం ఛాదయితుం సర్వాం కుతశ్చర్మ భవిష్యతి
ఉపానచ్చర్మమాత్రేణ ఛన్నా భవతి మేదిని

ఈ భూమి నడవడానికి సుఖంగా లేదు. రాళ్లు రప్పలు గాయపరుస్తాయి. ఏమి చేయాలి? మొత్తం భూమిని మెత్తని చర్మంతో (leather) కప్పగలమా? అసాధ్యం, కాని ఉపాయం ఉన్నది. ఒక జత చెప్పులు కాలికి తొడుక్కుంటే మొత్తం భూమిని మెత్తని చర్మంతో కప్పివేసినట్లే!

బాహ్యే భావా మయా తద్వచ్ఛక్యా వారయితుం న హి
స్వచిత్తం వారయిష్యామి కిం మమాన్యైర్నివారితైః

బాహ్యజగత్తును (external events)నాకు అనుకూలంగా త్రిప్పుకోవడం అసాధ్యమైన పని. కానీ సుఖంగా శాంతంగా జీవించడానికి ఉపాయం ఉన్నది. స్మృతి సంప్రజన్యములనే (mindfulness and awareness) జత చెప్పులను మనస్సుకు తొడుక్కోవడమే.

మన జెన్ సంప్రదాయానికి నేను ఎలా వారసుడనయ్యానో ఇప్పుడు చెబుతాను.

మానాన్న ఫన్-యాంగ్ ప్రాంతీయుడు. అక్కడ ఒక అధికారిగా ఉండేవాడు. ఏదో కారణం వల్ల ప్రభుత్వం అతని అధికారాన్ని ఊడబెరికి ఆ ప్రాంతం నుండి బహిష్కరించింది. ఆయన కువాంగ్‌టుంగ్‌కు వలసపోయి అక్కడ మామూలు పౌరుడుగా జీవిస్తూ ఉండగా దురదృష్టవశాత్ నా చిన్న వయస్సులోనే ఆయన అకాలమరణం చెందారు. ఆ దుర్ఘటన తరువాత నా తల్లికి అక్కడ జీవనం కష్టమయి నన్ను తీసుకొని కువాంగ్‌చౌ చేరింది. కుటుంబ పోషణ కోసం నేను చాలా చిన్న వయస్సులోనే చదువుసాములకు బదులు ఏదో ఒకటి చేయవలసి వచ్చింది. కట్టెలు కొట్టి అమ్మే పని చేపట్టాను.

ఒకనాడు బజారువీధిలో ఒక కొట్టులో కట్టెలమోపు దింపి చిల్లర తీసుకొని వెనుదిరిగి వస్తుండగా ఆ వీధిలో ఒక తిన్నె మీద కూర్చొని ఒకడు పుస్తకాన్ని చదువుతూ ఉండడం వినిపించింది. కాసేపు అలానే నిలుచుని విన్నాను. "ఇంద్రియ విషయాలైన రూప శబ్ద రస గంధ స్పృష్టవ్యాలలో మనోవిషయములైన ధర్మాలలో (mind–objects) చిత్తాన్ని తగుల్కొనీయరాదు" అనే వాక్యం వినగానే ఆ క్షణంలోనే నా చిత్తం విముక్తమయిపోయింది. "పుస్తకం పేరేమిటి?" అని అతణ్ణి అడిగాను. "వజ్రచ్ఛేదిక ప్రజ్ఞాపారమిత సూత్రం" అన్నాడతడు. "నీవు ఏ ఊరివాడవు? ఇక్కడ కూర్చొని దీన్నెందుకు చదువుచున్నావు?" అని అడిగాను. "హుయమాంగ్‌మి జిల్లాలో ఉన్న టుంగ్-షన్ విహారంలో

కొన్నాళ్లుండి వచ్చాను. అక్కడ ఐదవ గురువు హుంగ్-జెన్ ఉంటున్నారు. ఆయనకు అక్కడ వేయిమంది శిష్యులున్నారు. గృహస్థులను, భిక్షువులను అందరినీ వజ్రచ్ఛేదికను పఠిస్తూ ఉండమని ప్రసంగాల్లో చెబుతుంటారు. ఆ పఠనం వల్ల ప్రకృతి ప్రభాస్వరచిత్తం (perfectly pure and translucent in it's own nature) అనుభవానికి వస్తుంది అని కూడా చెబుతుంటారు" అన్నాడు ఆ ఆగంతకుడు.

ఆనాడు ఆ వీధిలో ఆ విధంగా వజ్రచ్ఛేదిక సూత్రం వినడం అనే మహాభాగ్యం నా పూర్వజన్మల సుకృత ఫలమే. టుంగ్-షన్ విహారానికి వెళ్లమని నా హృదయం తొందర పెట్టింది. కానీ నా తల్లిని నిస్సహాయురాలిగా వదలి వెళ్లడం తగదని భావించి ఆగాను. ఆమె పోషణకు తగిన ఏర్పాటు చేసిగానీ పోరాదని నిశ్చయించాను. మరొక అద్భుతం వెంటనే జరిగింది. ఒకనాడు బజారులో ఒక అపరిచిత వ్యక్తి నన్ను ఆపి "అబ్బాయ్, నీవు ఐదవ గురువు వద్దకు వెంటనే వెళ్లాలి. నీ తల్లి పోషణ ఏర్పాట్లకు దీనిని ఉపయోగించు" అని నా చేతిలో నాణాల సంచిని ఉంచి వెళ్లిపోయాడు.

ఒక నెల ప్రయాణం తరువాత టుంగ్-షన్ విహారం చేరి గురువుగారిని దర్శించి నమస్కరించాను. "నీవు ఎక్కడ్నుంచి వచ్చావు? ఏమి ఆశించి వచ్చావు?" అని ఆయన ప్రశ్నించారు. "నేను క్యాంగ్‌టుంగ్ ప్రాంతీయుడను. సాధారణ పౌరుడను. మీ దర్శనం కోసం అంత దూరం నుండి వచ్చాను. బుద్ధత్వం తప్పించి నేనింకేమీ ఆశించడం లేదు" అన్నాను. "క్యాంగ్‌టుంగ్ వాడవా నీవు? ఒక మ్లేచ్ఛుడవు

(barbarian) కదా! బుద్ధత్వాన్ని ఎలా ఆశించగలవు?" అన్నారు గురువుగారు. "ఉత్తరాది వాళ్లున్నారు, దక్షిణాది వాళ్లున్నారు. కానీ ఈ ఉత్తరం దక్షిణం తేడాలు బుద్ధత్వానికి లేదుకదా!" అన్నాను నేను. ఆయన ఏదో చెప్పాలనుకొన్నారు కానీ అక్కడ శిష్యులు చాలా మంది ఉండడం వల్ల ఆపివేసి "పనిలోకి దిగు" అన్నారు. "గురువుగారికి ఒక విషయం మనవి చేస్తాను. విజ్ఞప్తిమాత్రతాసిద్ధి (pure awareness) నుండి చలించనివాడు పుణ్యక్షేత్రం అవుతాడుకదా! ఈ పుణ్యక్షేత్రానికి మీరు ఏ పని అప్పగిస్తారో నాకు తెలియదు" అన్నాను. "ఈ మ్లేచ్ఛుడు అతి తేజస్వి" అని గురువుగారు మెల్లగా పలికి ఆపైన గట్టిగా "నోరు మూసుకొని దొడ్లోకి వెళ్లి కట్టెలు కొట్టే పనో వడ్లు దంచే పనో ఏదో ఒకటి చెప్పింది చేయి" అని కసిరారు.

ఎనిమిది నెలలు గడిచింది. కట్టెలు చీల్చే పని, వడ్లు దంచే పని చేస్తూ ఉండిపోయాను. ఒకనాడు గురువుగారు ఏకాంతంగా నావద్దకు వచ్చి "మ్లేచ్ఛుడా, బౌద్ధంలో నీకు మంచి జ్ఞానం ఉందని నాకు తెలుసు. కానీ నీతో మాట్లాడను. ఎందుకో తెలుసా? ఇక్కడున్న పాపకర్ముల వల్ల నీకు అపాయం కలుగరాదని" అన్నారు. "ఆ విషయం నాకూ తెలుసు. కనుకనే మీ నివాసం దరిదాపులకు కూడా నేను రావడం లేదు" అన్నాను.

గురువుగారు ఒకనాడు శిష్యులనందరినీ సమావేశపరచి "దుఃఖ సముద్రం నుండి బైటపడే మార్గం చూసుకోవాలి. ఏవో పుణ్యకార్యాలు,

కర్మకాండలు చేయడం చాలదు. చిత్తాన్ని నిరావరణంగా (unobstructed, unobscured) చేసుకోవాలి. ఇక మీమీ కుటీరాలకు వెళ్లి మీ మనస్సులో ఉన్న ప్రజ్ఞను వెలికి తీయండి. ఆపైన ఒక గాథను (stanza) వ్రాసి నాకు చూపండి. ప్రజ్ఞ (insight) మీద ఎవడు చక్కని గాథను వ్రాస్తాడో అతనికి గురుచీవరాన్ని (robe, the insignia of the partriarchte) మరియూ ధర్మరహస్యాలను (esoteric teachings of dhyana school) అప్పగించి ఆరవ గురువుగా నియమిస్తాను. గాథను వ్రాయడానికి దీర్ఘకాల మీమాంస (deliberation) అవసరం లేదు. స్వీయ చిత్తగ్రంథాన్ని చక్కగా చదివినవాడు, అర్థం చేసుకొన్నవాడు గాథను క్షణంలో చెప్పగలడు. ఇక వెళ్లండి" అన్నారు.

శిష్యులు తమతమ నివాసాలకు వెళ్తూ ఒకరితో ఒకరు "గాథను వ్రాసి చూపడం వృథా శ్రమ. గురుపీఠాన్ని ఎక్కబోయేది మన అధ్యాపకుడు షెన్–ష్యూగారే. ఆయన గాథ ముందు నిలువగల గాథను వ్రాసే మొనగాడెవడున్నాడు ఇక్కడ?" అని చెప్పుకొంటూ షెన్–ష్యూగారిని ప్రశంసిస్తూ వారి వారి కుటీరాలు చేరి పడకలు వేసుకొని పడుకొని హాయిగా నిదురించారు.

అధ్యాపకుడు షెన్–ష్యూ పరిస్థితి భిన్నంగా ఉంది. "ఈ గాథా పోటీలో నేనున్నానని నా విద్యార్థులెవరూ ఇందులో పాల్గొనరు. గాథ వ్రాసి గురువుగారికి చూపాలా? వద్దా? చూపకపోతే గురువుగారికి ఎలా తెలుస్తుంది–నా జ్ఞానం గంభీరమా మిడిమిడియా అనే విషయం?

కానీ ముందుగా నేను నా మనస్సులో ఏముందో చూసుకోవాలి. ధర్మరహస్యాలు తెలుసుకోవాలనే సదాశయం ఒకటే ఉంటే గాథ వ్రాసి చూపడం మంచిదే. గురుపీఠం మీద మక్కువ మనస్సులో దాగియుంటే మాత్రం గాథ వ్రాసి చూపడం మంచిది కాదు. నన్ను నేను పృథక్జన (worldling) స్థాయికి దించుకోవడం అవుతుంది. మరి గాథ వ్రాసి చూపకపోతే ధర్మరహస్యాలు తెలుసుకొనే అవకాశం కోల్పోతాను. ఇది నిజంగా చిక్కు సమస్యే. ఎలా చేయడం? వ్రాస్తామా? వద్దా? " అని డోలాయమానమానసుడయ్యాడు.

గురువుగారి సభామందిరానికి మూడు ప్రవేశద్వారాలున్నాయి. ఆ ప్రవేశద్వారాల గోడల మీద త్వరలోనే లు-చెన్ అనే ప్రసిద్ధ ఆస్థాన కళాకారుడు లంకావతార సూత్రానికి సంబంధించిన వర్ణచిత్రాలను మరియూ ఐదుగురు గురువుల చిత్రాలను చిత్రించబోతున్నాడు.

షెన్-షూ్యగారు ఎట్టకేలకు గాథను వ్రాసి చూపడమే మంచిదనే నిశ్చయానికి వచ్చి వెంటనే ఒక గాథను వ్రాసి గురువుగారి సభా మందిరానికి వెళ్లాడు. కానీ లోనికి ప్రవేశించి ఆ గాథను గురువుకు చూపించే సాహసం చేయలేకపోతున్నాడు. ఆ తరువాత వరుసగా నాలుగు రోజుల్లో మొత్తం పదమూడు సార్లు ద్వారం వద్దకు రావడం ఆగిపోవడం వెనుదిరగడం చేశాడు. ఇక లాభం లేదనుకొని వేరే విధానం ఆలోచించాడు. "ఈ ప్రవేశద్వారం గోడ మీద గాథను వ్రాసేస్తే అది తప్పక గురువుగారి దృష్టిలో పడుతుంది. ఆయన ఈ గాథను

చూసి ఆమోదిస్తే "గాథను వ్రాసింది నేనే" అని ప్రకటిస్తాన
ఇది గురువుగారి ఆమోదానికి నోచుకోకపోతే నేను చేసేది
ధర్మరహస్యాలు వినే యోగ్యత నాకు లేదు అని సరిపెట్టుక

ఆ రాత్రి సరిగ్గా పన్నెండు గంటలకు షెన్-షూ
దీపాన్ని తీసుకొని రహస్యంగా సభామందిరం దక్షిణద్వార
వెళ్లి గోడ మీద క్రింది గాథను* వ్రాసి వచ్చేశారు.

ఈ శరీరమే ఒక బోధివృక్షము
ఈ మనస్సు ఒక మెరిసే అద్దము
మసకబారనీయరాదు దీనినెప్పుడూ
తుడవాలి వాలే దుమ్మును గంట

షెన్-షూగారికి ఆ రాత్రి నిదుర పట్టలేదు. "గు
గాథను చూసి ఎలా స్పందిస్తారో" అనే ఉత్కంఠతో జాగరం

మరుసటి దినం ప్రొద్దున గురువుగారు ఆస్థాన క
వెంటబెట్టుకొని దక్షిణద్వారం గోడవద్దకు రాగానే ఆ గాథ కని
చదివాక కళాకారునితో "ప్రస్తుతానికి ఈ గోడల మీద చి

---

* ఇంగ్లీషు మాతృక:
Our body is the bodhi tree,
And our mind a mirror bright.
Carefully we wipe them hour by hour,
And let no dust alight.

వద్దనుకొంటున్నాను. 'సర్వసంస్కారాశ్చ మృషా మోషధర్మాణః' (all products are false and deceptive) అని భగవానుడు చెప్పియున్నాడుకదా! మన బొమ్మల కోసం ఈ గాథను తుడిచి వేయడం నాకు నచ్చదు. ఇక్కడికి వచ్చేవాళ్లందరూ ఈ గాథను చదివి మననం చేసుకోవాలి. ఆచరణలో పెట్టి దుర్గతి నుంచి తప్పించుకోవాలి. పుణ్యసంపదను ఆర్జించాలి" అన్నారు.

ఆ తరువాత గురువుగారు శిష్యులనందరినీ అక్కడకి పిలిపించి ఆ గాథకు ధూపదీపారాధన చేసి శిష్యులను ఏకకంఠంతో ఆ గాథను పఠించమన్నారు. శిష్యులందరూ ఆ గాథను పఠించి "సాధు సాధు" (well spoken, well spoken) అని మెచ్చుకొన్నారు.

ఆ దినం అర్ధరాత్రి గురువుగారు షెన్-ష్యూగారిని తన నివాసానికి పిలిపించి "ఆ గాథను వ్రాసింది నీవే కదూ! బోధిమందిరద్వారం దరిదాపులకు వచ్చావు కానీ ఇంకా లోనికి ప్రవేశించలేదు. ఇంకా కొన్నాళ్లు బాగా ధ్యానం చేసి ఆపైన మరో గాథను వ్రాసి నాకు చూపించు. విమోక్షముఖంలో (door of liberation) నీవు ప్రవేశించినవాడుగా నాకనిపిస్తే ఈ గురుపీఠ చీవరాన్ని (robe), ధర్మరహస్యాలను నీకు సంక్రమింపజేస్తాను" అన్నారు.

రెండు రోజుల తరువాత ఒక శ్రామణేరుడు (novice) ఆ గాథను బిగ్గరగా పఠిస్తూ నేను పని చేస్తున్న చోటికి రావడం చూశాను. ఆ గాథను వినగానే నాకర్థమయిపోయింది-ఆ గాథను రచించిన వ్యక్తికి

చిత్తధర్మతా (real nature of mind) తెలిసి రాలేదనే విషయం. "ఎవరి గాథ ఇది?" అని అతణ్ణి అడిగాను. "మ్లేచ్ఛుడా (you barbarian), వడ్లు దంచడం, ముద్దలు మింగడం, నిదురించడం తప్ప ఇతర సంగతులు నీవెందుకు పట్టించుకొంటావు? నీలోకం నీదిగా ఉన్నావు. షెన్-ష్యూగారి అమోఘమైన గాథా రత్నమిది. రేపోమాపో ఆయన ఆరవ గురువు కాబోతున్నారు" అన్నాడు ఆ శ్రామణేరుడు. "సోదరా, ఆ గాథ ఏ గోడ మీద వ్రాసి ఉన్నదో నాకు తెలియదు. సభామందిరం ఏది ఎక్కడుందో కూడా తెలియదు. నీవు నన్ను అక్కడికి తీసుకెళ్లు. ఆ గాథను నేను కూడా ధూపదీపాలతో పూజించాలనుకొంటున్నాను" అన్నాను.

ఆ పిల్లవాడు నన్ను అక్కడికి తీసుకెళ్ళి గాథను చూపించాడు. నాకు చదువు రాదు. చియాంగ్-చౌ జిల్లా నుండి వచ్చిన ఒక క్రింది స్థాయి అధికారి అక్కడ కనిపిస్తే దాన్ని చదివి వినిపించమని కోరాను. అతడు చదివి వినిపించాడు. "నేనొక గాథను చెబుతాను. ప్రక్కనే వ్రాయి" అని అతణ్ణి కోరాను. "వింతల్లో వింత! నీవూ గాథను వ్రాసేవాడివా?" అన్నాడు అతడు చాలా అపనమ్మకంతో. "బోధిని కాంక్షించేవాడివి నీవయిన పక్షంలో మొదట నీవు చేయవలసిన పని నిమ్నవర్గీయుల పట్ల చిన్న చూపు వదిలించుకోవడం. నిమ్నులు ఉన్నతులు అనే తూకం బుద్ధి వల్ల చాలా పాపాన్ని మూటగట్టుకుంటావు" అన్నాను. నా చూపుల తీక్షణతకు, మాటల వేడిమికి అతడు అదిరిపోయి "నీ

గాథను పఠించు. వ్రాస్తాను. కానీ ఒక నిబంధన. నీవు గురుపీఠం అధిరోహించి ధర్మరహస్యాలు తెలుసుకొంటే వాటిని నాకూ చెప్పాలి" అని వ్రాసేందుకు సిద్ధమయ్యాడు. నేను ఈ గాథను* పఠించాను.

బోధివృక్షమూ లేదు
మెరిసే అద్దము లేదు
అంతా శూన్యతయే
దుమ్ము వాలే చోటేదీ?

ఆ గాథ ఒక కలకలాన్ని అక్కడ కలిగించింది. అయ్యారే, బాపురే లాంటి ఆశ్చర్యద్యోతక పదాల చప్పుడు విని గురువుగారు అక్కడికి వచ్చి ఆ కలకలానికి కారణం తెలుసుకొని కాలినుండి చెప్పును ఊడదీసి నిరసన భంగిమను ముఖం మీద తీవ్రంగా ప్రదర్శిస్తూ ఆ చెప్పుతో గాథను చెరపివేసి "వెర్రిమొర్రి గాథ" అని తిడుతూ వెళ్లిపోయారు.

మరుసటి దినం గురువుగారు ఎవ్వరికంటా పడకుండా నేను పని చేస్తున్న చోటికి తటాలున వచ్చి "ముముక్షువుగా ఉన్నవాడు ధర్మం కోసం ప్రాణాపాయాన్ని కూడా లెక్క చేయరాదుకదా! నీవేమనుకొంటున్నావు? బియ్యం సిద్ధమేనా?" అని ప్రశ్నించారు. "చాలా నాళ్ల క్రితమే సిద్ధమయ్యింది. జల్లెడ కోసం ఎదురు చూస్తున్నది"

---

* ఇంగ్లీషు మాతృక:
There is no bodhi tree,
Nor stand of a mirror bright.
Since all is void,
where can the dust alight.

అన్నాను. గురువుగారు మళ్లీ ఏమీ మాట్లాడకుండా నాచేతిలో ఉన్న రోకలి మీద తన బెత్తంతో మూడు సార్లు కొట్టి వెళ్లిపోయారు.

ఆ సంకేతానికి అర్థం ఏమిటో నాకు తెలిసింది కనుక ఆ రాత్రి మూడవ జామున రహస్యంగా ఆయన గదికి వెళ్లాను. నేను వెళ్లిన సమయంలో ఆయన తలుపులు లేని తన గదికిటికీలకు అడ్డంగా గుడ్డలను వ్రేలాడదీస్తున్నారు. ఆపైన నన్ను ఒక ఆసనం మీద కూర్చోమని చెప్పి మెల్లగా వజ్రచ్ఛేదిక ప్రజ్ఞాపారమిత సూత్రాన్ని నాకు వినిపించడం మొదలు పెట్టారు. "*న రూపప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం. న శబ్ద రస గంధ స్ప్రష్టవ్య ధర్మ ప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం*" వాక్యం వద్ద నాకు ఆశ్రయ పరావృత్తి (revolution at the basis) కలిగిపోయింది.

"చిత్తధర్మతను (essence of the mind = తథతా) తెలుసుకొన్నవానిగా నిన్ను నేను గుర్తిస్తున్నాను. బోధిధర్ముని వారసత్వాన్ని నీకు సంక్రమింప జేస్తున్నాను. ఇప్పుడు నీవు ఈ సంప్రదాయంలో ఆరవ గురువు అయ్యావు" అని ఆయన యుగపత్ విముక్తి శాఖ (sudden enlightenment school) ధ్యానరహస్యాలను నాకు బోధించి గురుపీఠానికి చెందిన చీవరాన్ని, భిక్షాపాత్రను నాకు అప్పగించి మళ్లీ ఇలా అన్నారు. "ఇక నిన్ను నీవు కాపాడుకొంటూ సాధ్యమైనమేరకు సోదర సత్త్వులను (sentient beings) విముక్తి పథానికి మళ్లించు. నీకు సంక్రమించిన ధర్మాన్ని వ్యాపింపజేయి. మొదటి గురువు బోధిధర్ముడు ఈ దేశానికి వచ్చినపుడు ఆయనను ఎవరూ నమ్మలేదు. ఎన్నో ఏండ్లు

పట్టుదలగా కృషి చేసి ఆయన ఇక్కడ ధర్మాన్ని వ్యాపింపజేశారు. ఆయననుండి సంక్రమించిన ఈ చీవరం, భిక్షాపాత్రను నీ అనంతరం మరెవరికీ సంక్రమింపజేయకు. వెంటనే నీవు ఇక్కడ్నుంచి వెళ్లిపోవాలి. ప్రాణాపాయం పొంచి ఉంది" అన్నారు.

"ఎక్కడికి వెళ్లాలి?" అని అడిగాను. "హుయ్‌కి వెళ్లి అక్కడ కొంతకాలం అజ్ఞాతంగా ఉండు. నీకు ఈ ప్రదేశం కొండదారులు తెలియదు కనుక రేవు వరకు తోడుగా వస్తాను" అన్నారు గురువుగారు.

రేవుకు చేరి పడవలో కూర్చున్నాక తెడ్డు వేసే పని ఆయనే తీసుకొన్నారు. "ఈ పని మీరు చేయడం సబబు కాదు. నేను చేస్తాను" అన్నాను. నిన్ను నదిని (సంసారనదిని) దాటించడం నా కర్తవ్యం" అన్నారు ఆయన. "నేను సంసార బద్ధుడను కాను గదా" అన్నాను. "నీవన్నది సరియైన మాటే" అని ఆయన తెడ్డును నా చేతికిచ్చి "ధ్యానమార్గం నీవల్ల లోకంలో వ్యాప్తి చెందుతుంది. ఇక సరిగ్గా మూడేండ్ల తరువాత నా ఆయుష్షు తీరిపోయి ఈ దేహం అంతరించిపోతుంది. ఇకనుండి నీదే బాధ్యత. దక్షిణంగా వెళ్లగలిగినంత దూరం వెళ్లు. తొందర వద్దు. బౌద్ధప్రచారం తేలిక వ్యవహారం కాదు" అన్నారు. ఆవలితీరంలో నన్ను దింపి వీడ్కోలు చెప్పి ఆయన పడవలో వెనుదిరిగాక నేను దక్షిణంగా రెండు నెలలు ప్రయాణించి టా-యు కొండను చేరాను.

ఆ కొండను చేరాక కొన్ని వందల మంది నన్ను వెంబడించి వస్తూ ఉండడం గమనించాను. చీవరాన్ని, భిక్షాపాత్రను నానుండి

లాక్కోవడానికి వస్తున్నారని గ్రహించి పరుగెత్తడం మొదలుపెట్టాను. కానీ హ్యూ-మింగ్ అనే భిక్షువు నన్ను పట్టుకొనేంత సమీపానికి వచ్చేశాడు. అతడు పూర్వాశ్రమంలో సైన్యంలో నాలుగవ స్థాయి నాయకుడుగా పని చేసినవాడు. నేను చీవరాన్ని, భిక్షాపాత్రను ఒక బండ మీదికి విసిరివేసి అతని దృష్టిని వాటి మీదికి మళ్లించి ఒక పొదలో దాక్కున్నాను.

హ్యూ-మింగ్ పరమానందంతో వాటిని తీసుకోదలచాడు. అతని చేతికి అవి రాలేదు. వెంటనే అతనిలో పరివర్తనం కలిగి "సోదరా సోదరా, నీవెక్కడున్నావు? ఈ చీవరం భిక్షాపాత్రల కోసం నేను రాలేదు. ధర్మరహస్యాల కోసమే వచ్చాను. సోదరా సోదరా, ధర్మమేఘాన్ని నా మీద వర్షింపజేసి నా తాపాన్ని చల్లార్చు" అని ప్రాధేయపడినాడు. నేను పొదనుండి బయటకు వచ్చి అతనికి ధర్మాన్ని బోధించి మెంగ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ ధర్మసేవకు అంకితం కమ్మని చెప్పి పంపివేశాను.

ఆ తరువాత నేను జు-హూయ్ అడవిలో ఒక వేటగాళ్ల గుంపులో చేరిపోయి పదిహేనేండ్లు అజ్ఞాతవాసం చేశాను. నన్ను వాళ్లు ఒక వెట్టిబాగులవాడుగా భావించినందువల్ల నాకు ఇబ్బందులు కలుగలేదు. వలలు ఉచ్చుల వద్ద నన్ను కాపలా ఉంచితే వాటిలో పడి చిక్కుకున్న జీవాలను తప్పించివేసేవాడిని. వాళ్లు మాంసం వండుకొనే పాత్రలోనే నాకోసం కాయకసురులు వేసి ఉడకబెట్టుకొనేవాణ్ణి.

పదిహేనేండ్ల అజ్ఞాతవాసం తరువాత ఈ నగరానికి వచ్చి ఇదే దేవాలయం చేరాను. ఆ రోజుల్లో ఇక్కడ భిక్షు ఇన్-ట్స్యుంగ్ ధర్మభాణకుడుగా (preacher of dharma) ఉండేవాడు. నేను ఇక్కడికి చేరిన సమయంలో ఆయన శ్రోతలకు మహాపరినిర్వాణసూత్రాన్ని చెబుతున్నాడు. ఒక విషయంగా వాదోపవాదానికి దిగిన ఇద్దరు భిక్షువులు తటాలున లేచి నిలబడినారు. ఆ ఇద్దరిలో ఒకడు ధర్మభాణకునితో "భదంతా (venerable sir), మన దేవాలయం మీద బౌద్ధపతాకం గాలికి కదులుతూ ఉంటుందికదా! 'పతాకం కదులుతూ ఉంది' అన్నాను నేను. ఇతడు అంగీకరించడం లేదు. 'పతాకం కదలడం లేదు. గాలియే కదులుతూ ఉన్నది' అని వాదిస్తున్నాడు..." అని ఇంకా ఏమో అతడు చెప్పబోతుంటే నేను అడ్డు తగిలి "పతాకమూ కదలడం లేదు, గాలీ కదలడం లేదు. కదులుతున్నవి మీ మనస్సులే" అన్నాను. సభ అదిరిపోయింది. ధర్మభాణకుడు నన్ను వేదిక మీదికి ఆహ్వానించి ప్రక్కనే కూర్చోబెట్టుకొని మహాపరినిర్వాణసూత్రంలో చిక్కుముడులు లాంటి కొన్ని జటిల అంశాల మీద ప్రశ్నలు వేశాడు. ఆ చిక్కుముడులను విప్పివేస్తున్న విధంగా నేను సమాధానాలు చెప్పడంతో అతడు పరమాశ్చర్యంతో "సోదరా, గ్రంథాల్లో లభించని చక్కని సమాధానాలు నీ నోట వింటున్నాను. నీవు సామాన్య వ్యక్తివి కావు. ఐదవ గురువు నుండి చీవరం, భిక్షాపాత్ర, ధర్మరహస్యం స్వీకరించిన ఒక నిమ్నజాతీయుడు దక్షిణాదికి వచ్చాడని చాలా ఏండ్లుగా వింటున్నాను. సంశయం లేదు. ఆ వ్యక్తివి నీవే" అన్నాడు. అవునని

తెలుపుతూ నేను తల ఊపాను. చీవరాన్ని, భిక్షాపాత్రను చూపమన్నాడు. చూపాను.

అప్పటివరకు నేను ఉపాసకుడినే (lay disciple). ధర్మభాణకుడు నాకు ఉపసంపద (ordination) ఇచ్చి భిక్షువును చేసి ఆపైన నాకు నమస్కరించి శిష్యుడయ్యాడు.

ఆనాడు టుంగ్–షన్ విహారంలో బాలుడుగా ధర్మాన్ని గ్రహించి నప్పటినుండి ఇప్పటికి చాలా ఏండ్లు గడిచాయి. బాలుడు వృద్ధుడయ్యాడు. బుద్ధభగవానుడు బోధించిన అనిత్యతా సత్యానికి ఇంతకన్నా వేరే నిదర్శనం ఎందుకు? నీటిబుడగవంటి ఈ జీవితం టప్‌మని పగిలిపోకుండా ఇప్పటిదాక నిలిచియుండడం కన్నా పెద్ద అద్భుతం ఇంకేమున్నది? సోదరులారా, మనం గతించిన జన్మల్లో ఎంతో పుణ్యం ఆర్జించినందువల్లనే ఇప్పుడు ఇక్కడ కూర్చొని ధర్మాన్ని గురించి మాట్లాడుకొనుచున్నాము. మనందరి చిత్తాల్లో దాగి ఉన్న బోధిని బయటకు ప్రకాశపరచడమే మన జీవితాలకు పరమ ప్రయోజనం. ఐదవ గురువు నుండి నాకు సంక్రమించిన ధర్మాన్ని రేపటి నుండి మీకు చెబుతాను.

Note:- ఆరవ గురువు జీవిత చరిత్ర పూర్తిగా చెప్పాలంటే విడిగా పుస్తకమే వ్రాయవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు చెప్పినంతవరకు చూస్తేనూ పూర్తి జీవిత చరిత్ర చెప్పినట్లే అనిపిస్తూ ఉన్నది. ఆ షెన్–ష్యూగారు ఏమయ్యారు? అనే జిజ్ఞాస కొందరికి కలుగవచ్చు. గురుపీఠానికి వారసుడు కాలేకపోవడంతో

షెన్-ష్యూగారు తీవ్రంగా కుమిలిపోయి ఉత్తరాదికి ప్రయాణం అయి చాలా ఏండ్లు ఏకాంతవాసం చేసి ఆపైన ఆయన కూడా జెన్ సంప్రదాయాన్ని తనదైన శైలిలో బోధించడం ప్రారంభించారు. ఈయన ప్రారంభించిన ఉత్తరాది జెన్ విధానానికి అనుపూర్వ విముక్తి శాఖ (gradual enlightenment school) అనే పేరు ఏర్పడింది. షెన్-ష్యూగారు, హుయ్-నెంగ్‌గారు ఎప్పుడూ ఒకర్నొకరు విమర్శించుకోలేదు. కానీ ఈ ఇరువురి అనుచరవర్గంలో కొందరు వీరాభిమాన దురభిమానులుగా మారారు. షెన్-ష్యూగారి వీరాభిమాని శిష్యుడొకడు హుయ్-నెంగ్‌గారిని హతమార్చదలచి దక్షిణాదికి ప్రయాణమయ్యాడు. ఆరవ గురువు దివ్యదృష్టికి ఇది తెలిసి తన గదిలో బల్ల మీద కొన్ని నాణాలు ఉంచి అతని రాక కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. అతడు రాగానే "రా బాబూ" అని సాదరంగా ఆహ్వానించి "ఈ దేశంలో కసాయివాళ్లకు ఒక జీవాన్ని వేటు వేస్తే లభించే కూలి ఒక రూక. కసాయి పని మీద నీవు ఇంత దూరం వచ్చావు కనుక దారిఖర్చుల కోసం అదనంగా పది రూకలు మొత్తం పదకొండు రూకలు ఆ బల్ల మీద ఉంచాను. నీ పని కానించి అవి తీసుకెళ్లు" అన్నారు. అతడు కత్తిని పారవైచి శిష్యుడయ్యాడు.

* * * * *

1. జేతవనం*

నమో భగవత్యా ఆర్యప్రజ్ఞాపారమితాయై

ఏవం మయా శ్రుతమ్. ఏకస్మిన్ సమయే భగవాన్ శ్రావస్త్యాం విహరతి స్మ జేతవనేఽనాథపిండదస్యారామే మహతా భిక్షుసంఘేన సార్ధమర్ధత్రయోదశభిర్భిక్షుశతైః సంబహులైశ్చ బోధిసత్త్వైర్మహాసత్త్వైః. అథ ఖలు భగవాన్ పూర్వాహ్ణకాలసమయే నివాస్య పాత్రచీవరమాదాయ శ్రావస్తీం మహానగరీం పిండాయ ప్రావిక్షత్. అథ ఖలు భగవాన్ శ్రావస్తీం మహానగరీం పిండాయ చరిత్వా కృతభక్తకృత్యః పశ్చాద్ భక్తపిండపాతప్రతిక్రాంతః పాత్రచీవరం ప్రతిశామ్య పాదౌ ప్రక్షాల్య న్యషీదత్ప్రజ్ఞప్త ఏవాసనే పర్యంకమాభుజ్య ఋజుం కాయం ప్రణిధాయ ప్రతిముఖీం స్మృతిముపస్థాప్య. అథ ఖలు సంబహులా భిక్షవో యేన భగవాంస్తేనోపసంక్రామన్. ఉపసంక్రమ్య భగవతః పాదౌ శిరోభిరభివంద్య భగవంతం త్రిష్ప్రదక్షిణీకృత్య ఏకాంతే న్యషీదన్.

అనువాదం

నేను వినిన విధంబెట్టిదనిన, ఒకనొక సమయమున

---

* శీర్షికల పేర్లు మూలంలో లేవు. అనువాదకుడు పెట్టినవి.

భగవానుడు శ్రావస్తి నగరమునందు అనాథపిండదుని ఆరామమైన జేతవనములో ఉండినాడు. ఆయనతో బాటు 1250 భిక్షువులు మరియూ మహాసత్త్వులైన బోధిసత్త్వులు అనేకమంది ఉండినారు. ఒకనాటి ప్రొద్దున భగవానుడు భిక్షాపాత్రను తీసుకొని చీవరమును కప్పుకొని భిక్షాటనము కొరకు శ్రావస్తి నగరమును ప్రవేశించినాడు. భిక్షాటన చేసి భుజించిన తరువాత భిక్షాపాత్రను చీవరమును యథాస్థానములో ఉంచి పాదప్రక్షాళనము చేసుకొని తన కొరకు ఏర్పాటయిన ఆసనము మీద పద్మాసనము వేసుకొని నడుమును నిటారుగా ఉంచి శ్వాసను గమనించుచు(ఆనాపానసతి చేస్తూ) కూర్చుండినాడు. ఆ తరువాత చాలా మంది భిక్షువులు భగవానుడు ఆసీనుడైయున్న ఆ ప్రదేశమునకు వచ్చి భగవంతుని పాదపద్మములకు శిరస్సు వంచి వందనము చేసి భగవంతునికి మూడు పర్యాయములు ప్రదక్షిణము చేసి ఒక వైపున ఒదిగి కూర్చుండినారు.

వివరణం: మనస్సును కలుషితం చేసేవాటికి క్లేశములు అని పేరు. 1. లోభం (greed) 2. ద్వేషం (hate) 3. మోహం (delusion) 4. మానం (conceit) 5. దృష్టి (dogmatic views) 6. విచికిత్స (doubt) 7. స్త్యాన (mental torpor) 8. ఔద్ధత్య (restlessness) 9. అహ్రీక (shamelessness) 10. అనపత్రాప్య (unconscientiousness). ఇవిగాక ఇరవైదాక ఉపక్లేశములు కూడా ఉన్నాయి. వీటిని వదిలించుకొని చిత్తాన్ని శుద్ధంగా ఉంచుకొనే వ్యక్తిని భిక్షువు (సన్న్యాసి) అంటారు.

ఇటువంటి వ్యక్తులకు స్వంత సంపాదన, స్వంత ఆస్తి ఏమీ ఉండదు కనుక సమాజమే వీళ్ళ జీవిత అవసరాలను తీర్చుతుంది. ఇందులో సందేహం అక్కర్లేదు. పైన తెలిపిన క్లేశాలను ఇంకా తొలగించుకోనప్పటికీ తొలగించుకొనే ప్రయత్నం చేస్తున్నవాళ్ళనూ సమాజమే బాగా చూసుకొంటుంది-సమాజానికి ఇటువంటివారు కూడా అవసరం కనుక. వజ్రచ్ఛేదిక బుద్ధుని భిక్షాటనతో మొదలవుతున్నది కనుక ఈ ప్రస్తావన.

KALAMA SUTTA

Do not believe in anything (simply)
because you have heard it.
Do not believe in traditions because they
have been handed down for many generations.
Do not believe in anything because it is
spoken and rumoured by many.
Do not believe in anything (simply) because
it is found written in your religious books.
Do not believe in anything merely on the authority
of your teachers and elders.
But after observation and analysis,
when you find that anything agrees with reason
and is conducive to the good and benefit of one and all
then accept it and live up to it.

2. అధ్యేషణ (request)

తేన ఖలు పునః సమయేనాయుష్మాన్ సుభూతిస్తస్యామేవ పర్షది సంనిపతితోఽభూత్సంనిషణ్ణః. అథ ఖల్వాయుష్మాన్ సుభూతిరుత్థాయాసనాదేకాంసముత్తరాసంగం కృత్వా దక్షిణం జానుమండలం పృథివ్యాం ప్రతిష్ఠాప్య యేన భగవాంస్తేనాంజలిం ప్రణమ్య భగవంతమేతదవోచత్- ఆశ్చర్యం భగవన్, పరమాశ్చర్యం సుగత, యావదేవ తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన బోధిసత్త్వా మహాసత్త్వా అనుపరిగృహీతాః పరమేణానుగ్రహేణ. ఆశ్చర్యం భగవన్ యావదేవ తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన బోధిసత్త్వా మహాసత్త్వాః పరీందితాః పరమయా పరీందనయా. తత్కథం భగవన్ బోధిసత్త్వయానసంప్రస్థితేన కులపుత్రేణ వా కులదుహిత్రా వా స్థాతవ్యం కథం ప్రతిపత్తవ్యం కథం చిత్తం ప్రగ్రహీతవ్యం?

ఏవముక్తే భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్- సాధు సాధు సుభూతే, ఏవమేతత్సుభూతే, ఏవమ్ తద్యథా వదసి. అనుపరిగృహీతాస్తథాగతేన బోధిసత్త్వా మహాసత్త్వాః పరమేణానుగ్రహేణ. పరీందితాస్తథాగతేన బోధిసత్త్వా మహాసత్త్వా పరమయా పరీందనయా. తేన హి సుభూతే శృణు, సాధు చ సుష్ఠు చ మనసి కురు, భాషిష్యేఽహం తే-యథా బోధిసత్త్వయాన

సంప్రస్థితేన స్థాతవ్యం యథా ప్రతిపత్తవ్యం యథా చిత్తం ప్రగ్రహీతవ్యం. ఏవం భగవన్ ఇత్యాయుష్మాన్ సుభూతిర్భగవతఃప్రత్య శ్రౌషీత్.

అనువాదం

ఆ సమయమున గౌరవనీయుడైన సుభూతి కూడా ఆ పర్షదమునకు *(assembly)* వచ్చి కూర్చొనియున్నాడు. ఆ పిమ్మట సుభూతి ఆసనము నుండి లేచి రెండు మూపులను కప్పికొనియున్న చీవరమును ఒక మూపునకు చేర్చి కుడి మోకాలును భూమి మీదికి ఆన్చి రెండు చేతులతో అంజలి ఘటించి భగవంతునికి ప్రణమిల్లి ఇట్లు పలికినాడు: "భగవాన్, ఆశ్చర్యము! సుగతా, పరమాశ్చర్యము! తథాగతులు అర్హతులు సమ్యక్ సంబుద్ధులు అయిన మీచేత మహాసత్త్వులయిన బోధిసత్త్వులు అనుగ్రహింపబడిన తీరు ఆశ్చర్యము! కరుణింపబడిన తీరు పరమాశ్చర్యము! భగవాన్, బోధిసత్త్వ యానములో ప్రయాణించుచున్న కులపుత్రుడుగానీ కులదుహితగానీ ఎట్లు నిలిచియుండవలెను? (అనివర్తుడుగా ఎట్లుండవలెను?). ఎట్లు పురోగమించవలెను? ఎట్లు చిత్తమును బోధిచర్యయందు లగ్నము చేయవలెను?"

భగవానుడు: సాధు సాధు సుభూతీ. యథార్థమునే పలికితివి. తథాగతునిచే మహాసత్త్వులైన బోధిసత్త్వులు మిక్కిలి అనుగ్రహింపబడినారు. కరుణింపబడినారు. సుభూతీ, చెప్పెదను

వినుము. మనస్సు పెట్టి చక్కగా వినుము. బోధిసత్త్వయానములో ప్రయాణించుచున్నవారు ఎట్లు స్థిరము చెందవలెను? ఎట్లు పురోగతి చెందవలెను? ఎట్లు చిత్తమును అదుపు చేయవలెను? చెప్పెదను.

వివరణము: బుద్ధునికి శాస్త (teacher) అని కూడా పేరు. వినేయ జనులను (trainess) చక్కని బోధనల ద్వారా బుద్ధుడు అనుగ్రహించియున్నాడు. వినేయజనుల్లో ఎవరికి ఏది హితమో దానిని వారికి బోధించాడు. బోధిసత్త్వులకు మహాయాన సూత్రాలు ప్రవచించి అప్పగించాడు. ఈ అప్పగింతకే పరీందనం (entrusting) అని పేరు.

అధ్యేషణ (prayer/request/invitation to the Buddha to expound the dharma) అనేది అనుత్తరపూజలో (supreme worship) ఒక అంగం. ఈ ప్రార్థనను, బుద్ధుడు ఎదుట లేకపోయినా చేయవచ్చు. శాంతిదేవుని అధ్యేషణ గమనించండి: "దశదిశల్లోని బుద్ధులారా, మీకు చేతులెత్తి నమస్కరించి వేడుకొంటున్నాను. ఈ లోకం అంధకారంలో పడిపోరాదు. ధర్మదీపాన్ని వెలిగించండి. అది ఆరిపోనీయకుండా చూడండి."

పఠనం కోసం తీసుకొన్న అధ్యాత్మగ్రంథం పట్ల భక్తి, వినయం, అధ్యేషణ, గౌరవం లేకపోతే చదవడం వృథా. అధ్యాత్మికమైన తపన అనేది లేకుండా కేవలం కుతూహల పఠనం వల్ల ప్రయోజనం లేదు. పూర్వం ఒకానొకడు "ఏ గుహలో ఏ గురువున్నాడో చూస్తాము" అనే

కుతూహలంతో బయలుదేరి చివరికి ఏమయ్యాడో చూడండి:

గుహాలలోన జొచ్చి గురువుల వెదకంగ
క్రూరమృగమొకండు తారసిలిన
ముక్తిమార్గమదియె ముందుగా జూపురా
విశ్వదాభిరామ వినుర వేమ

Emptiness and Friendliness

For hatred, friendliness is the antidote, and not to see unpleasant people; or by encouraging the pleasure that comes from association in such matters as common meals. Friendliness means to have hopes for the welfare of others, to long for it, to crave for it, to delight in it. It is affection unsullied by motives of sense-desire, passion or hope of a return.

In the holy Akshayamati Sutra friendliness is explained as threefold: In Bodhisattvas who have first raised their hearts to enlightenment it has beings for its object. In Bodhisattvas who progress on the course it has dharmas for its object. In Bodhisattvas who have acquired the patient acceptance of dharmas which fail to be produced it has no object at all.

- *Sikshasamuccaya,*

3. మహాయానం

భగవానస్యైతదవోచత్-ఇహ సుభూతే బోధిసత్త్వయాన సంప్రస్థితేనైవం చిత్తముత్పాదయితవ్యమ్-యావంతః సుభూతే సత్త్వాః సత్త్వధాతౌ సత్త్వసంగ్రహేణ సంగృహితా అండజా వా జరాయుజా వా సంస్వేదజా వా ఔపపాదుకా వా రూపిణో వా అరూపిణో వా సంజ్ఞినో వా అసంజ్ఞినో వా నైవ సంజ్ఞినో నాసంజ్ఞినో వా యావాన్ కశ్చిత్సత్త్వధాతుః ప్రజ్ఞప్యమానః ప్రజ్ఞప్యతే, తే చ మయా సర్వేఽనుపధిశేషే నిర్వాణధాతౌ పరినిర్వాపయితవ్యాః. ఏవమ పరిమాణానపి సత్త్వాన్ పరినిర్వాప్య న కశ్చిత్సత్త్వః పరినిర్వాపితో భవతి. తత్కస్య హేతోః? సచేత్సుభూతే బోధిసత్త్వస్య సత్త్వసంజ్ఞా ప్రవర్తేత, న స బోధిసత్త్వ ఇతి వక్తవ్యః. తత్కస్య హేతోః? న స సుభూతే బోధిసత్త్వో వక్తవ్యో యస్య ఆత్మసంజ్ఞా ప్రవర్తేత సత్త్వసంజ్ఞా వా జీవసంజ్ఞా వా పుద్గలసంజ్ఞా వా ప్రవర్తేత.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, బోధిసత్త్వయానములో ప్రయాణించుచున్నవాడు ఈ విధముగా బోధిచిత్తమును కలిగించుకొన వలెను: "ఈ త్రైధాతుకములో సత్త్వులుగా ఏవేవి తెలియబడుచున్నవో అవి అండజములుగానీ, జరాయుజములుగానీ, సంస్వేదజములుగానీ,

సంస్వేదజములుగానీ, ఔపపాదుకములుగానీ, రూపిణులుగానీ, అరూపిణులుగానీ, సంజ్ఞినులుగానీ, అసంజ్ఞినులుగానీ నైవసంజ్ఞానాసంజ్ఞినులుగానీ ఇంకనూ ఏవేవి సత్త్వలుగా తెలియబడుచున్నవియో ఈ అందరినీ నేను నిరుపధిశేష నిర్వాణములో చేర్పించవలసిన బాధ్యతను తీసుకొనుచున్నాను." సుభూతీ, ఈ విధమైన నిశ్చయముతో బోధిసత్త్వుడు అసంఖ్యాకమైన సత్త్వులను నిర్వాణము చెందించినప్పటికీ అతనిచేత ఒక సత్త్వుడు కూడా నిర్వాణము చెందింపబడలేదు. ఎందువలన? బోధిసత్త్వునిలో సత్త్వసంజ్ఞ తలెత్తినచో ఇక అతనిని బోధిసత్త్వుడనరాదు. ఎవనియందు ఆత్మసంజ్ఞ, సత్త్వసంజ్ఞ, జీవసంజ్ఞ, పుద్గలసంజ్ఞ తలెత్తినదో అట్టి వానిని బోధిసత్త్వుడని చెప్పతగదు.

వివరణము:- ఉచ్ఛేదవాదం, శాశ్వతవాదం అని రెండు వాదాలున్నాయి. ఈ వాదాలు బయట లేవు. మన మనస్సులోనే ఉన్నాయి. "ఓ మనసా, ఎందుకు ఈ ఆయాసం నీకు? వ్యక్తుల గురించి సమాజం గురించి దేశం గురించి ప్రపంచం గురించి వ్యాఖ్యానాలు ఎందుకు? ఏది ఎట్లయితే అవనీ. నీకేమిటి సంబంధం? ఈ జీవితంలో ఇన్నేండ్లు పెంచుకొన్న సంబంధాలను అన్నిటిని త్రెంపివేసే మృత్యువు త్వరలో రానేరాబోతుంది-" ఈ తీరుగా ఆలోచిస్తూ నిరాసక్తతను, నైరాశ్యాన్ని, నిష్క్రియతను పెంచుకోవడం జరిగిందంటే మనస్సు ఉచ్ఛేదవాదానికి మొగ్గిందన్నమాట. "నా అనంతరం ఈ పుస్తకాల గతి ఏమికాను? ఎవరు ముద్రిస్తారు? ఏదైనా

సంస్థకు ఇచ్చివేస్తే బాగుంటుంది"- ఈ తీరుగా ఆందోళన తలెత్తిందంటే మనస్సు శాశ్వతవాదానికి మొగ్గిందన్నమాట. ఇప్పుడు జీవించియుండగానే మనస్సును మరణానంతర భవిష్యత్తుకు ప్రసరింపజేసి మరణాంతరం కూడా తన ఇప్పటి సంబంధాల కొనసాగింపును ఊహించుకొనే ధోరణి శాశ్వతవాదం. దీనివల్ల ఆసక్తి, అనవసరమైన ఆందోళనలు, ఔద్ధత్యము (restlessness) వగైరా బలపడుతాయి. ఈ రెండు వాదాలు ఆధ్యాత్మికంగా మంచిది కాదు. "రెండింటిలో దేని వైపునకూ మొగ్గనట్టి చిత్తస్థితి కలిగియుండుము. అదియే మధ్యమ మార్గము" అని మహాయానం చెబుతుంది. సత్కాయదృష్టి (individuality view) ఉన్నంతవరకు ఉచ్ఛేదవాదమో శాశ్వతవాదమో ఏదో ఒకటి మనస్సును గుంజుతుంది. సత్కాయదృష్టిని ఛేదించేందుకే ఈ వజ్రచ్ఛేదిక!

Spiritual light shines on in solitude
Disentangling the sense organs from sense data.
Experience of true eternity
Depends not just on books.
Mind-nature being taintless
Fundamentally is perfect.
Freedom from falsehood-producing causes
Is the same as absolute Buddhahood.

-Pai Chang

4. పారమితలు

అపి తు ఖలు పునః సుభూతే న బోధిసత్త్వేన వస్తుప్రతిష్ఠితేన దానం దాతవ్యం, న క్వచిప్రతిష్ఠితేన దానం దాతవ్యం. న రూప ప్రతిష్ఠితేన దానం దాతవ్యం. న శబ్దగంధరసస్ప్రష్టవ్యధర్మేషు ప్రతిష్ఠితేన దానం దాతవ్యం. ఏవం హి సుభూతే బోధిసత్త్వేన మహాసత్త్వేన దానం దాతవ్యం యథా న నిమిత్తసంజ్ఞాయామపి ప్రతితిష్ఠేత్. తత్కస్య హేతోః? యః సుభూతే బోధిసత్త్వో అప్రతిష్ఠితో దానం దదాతి, తస్య సుభూతే పుణ్యస్కంధస్య న సుకరం ప్రమాణముద్గ్రహీతుమ్. తత్కిం మన్యసే సుభూతే సుకరం పూర్వస్యాం దిశి ఆకాశస్య ప్రమాణముద్గ్రహీతుమ్? సుభూతిరాహ నో హీదం భగవన్. భగవానాహ- ఏవం దక్షిణపశ్చిమోత్తరాసు అధఊర్ధ్వదిగ్విదిక్షు సమంతాద్దశసు దిక్షు సుకరమాకాశస్య ప్రమాణముద్గ్రహీతుమ్? సుభూతిరాహ- నో హీదం భగవన్. భగవానాహ ఏవమేవ సుభూతే యో బోధిసత్త్వోఽప్రతిష్ఠితో దానం దదాతి, తస్య సుభూతే పుణ్యస్కంధస్య న సుకరం ప్రమాణముద్గ్రహీతుమ్. ఏవం హి సుభూతే బోధిసత్త్వయానసంప్రస్థితేన దానం దాతవ్యం యథా న నిమిత్తసంజ్ఞాయామపి ప్రతితిష్ఠేత్.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, బోధిసత్త్వుడయినవాడు వస్తుప్రతిష్ఠితుడై దానము చేయరాదు. దేనియందునూ ప్రతిష్ఠితుడై దానము చేయరాదు. రూప ప్రతిష్ఠితుడై దానము చేయరాదు. శబ్ద గంధ రస స్ప్రష్టవ్యములయందు మరియూ ధర్మములయందు (mind-objects) ప్రతిష్ఠితుడై దానము చేయరాదు. ఈ విధముగా బోధిసత్త్వుడు ఏ నిమిత్త సంజ్ఞయందునూ ప్రతిష్ఠితుడు కాకుండా దానము చేయవలెను. ఎందులకనగా, ఏ బోధిసత్త్వుడు అప్రతిష్ఠితుడై దానము చేయునో దానివలన అతనికి కలిగెడి పుణ్యరాశి యొక్క పరిమాణమును అంచనా వేయుట సాధ్యము కాదు. సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తూర్పు దిశగా విస్తరించియున్న ఆకాశము యొక్క పరిమాణమును తెలుసుకొనుట సాధ్యమా?

సుభూతి:- కాదు భగవాన్.

భగవానుడు:- అటులనే దక్షిణము, పశ్చిమము, ఉత్తరము, అధోదిశ, ఊర్ధ్వదిశ, ఆగ్నేయ, నైరుతి, వాయువ్య ఈశాన్య మొత్తము పది దిశలయందు విస్తరించియున్న ఆకాశము యొక్క పరిమాణమును తెలుసుకొనుట సాధ్యమా?

సుభూతి:- కాదు భగవాన్

భగవానుడు:- ఆ విధముగానే సుభూతీ, ఏ బోధిసత్త్వుడు అప్రతిష్ఠితుడై దానము చేయునో దానివలన అతనికి కలిగెడి పుణ్యరాశి యొక్క పరిమాణమును అంచనా వేయుట సాధ్యము

కాదు. కనుకనే సుభూతీ, బోధిసత్త్వయానములో ప్రయాణించు వారలు నిమిత్త సంజ్ఞలయందు ప్రతిష్ఠితులు కాకుండా దానము చేయవలెను.

వివరణం:- హుయ్-నెంగ్ అనే జెన్ గురువు ప్రసిద్ధుడు. కౌమారావస్థలో ఉండగానే ముక్తుడయిపోయిన అదృష్టశాలి. ఎవరో చదువుచున్న వజ్రచ్ఛేదికలోని పై పేరా వినగానే ఆయన చిత్తం విముక్తమయి పోయిందట! ఏ పని చేస్తున్నాసరే చిత్తాన్ని మాత్రం శూన్యతా స్థితిలో ఉంచుకోమని ఈ పేరా సందేశంగా ఉండవచ్చేమో! ఇలా అర్థం చెప్పడం తేలికే కానీ చేయడం ఎలా? చిత్తం నిర్విషయముగా (contentless గా) ఉండడం లేదు. సంజ్ఞలు (perceptions) కలుగుతుంటాయి. వేదనలు (sensations) కలుగుతుంటాయి. రాగం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, మానం (conceit)- ఇలా ముప్పైరకాల క్లేశాలు (pollutions) విజృంభిస్తుంటాయి. సంకల్ప వికల్పాలకు ఇక లెక్కే లేదు. చిత్తంలో స్మరణశకలాలు (memory bits) కూడా లెక్కకు మిక్కిలి తలెత్తుతుంటాయి. ఇంత రద్దీగా (crowded) ఉన్న చిత్తాన్ని శుద్ధి చేసే పని ఎలా? చిత్తాన్ని అసంబాధం (uncrowded) చేయాలంటే చిత్తసముద్రంలో తలెత్తే అలలను ఎప్పటికప్పుడు సాక్షిమాత్రంగా గమనిస్తూ ఉండడం తప్పించి ప్రస్తుతానికి నాకు ఇతర సులభోపాయాలు గోచరించడం లేదు. ఈ గమనిక వల్ల చిత్తాన్ని చిత్తదృశ్యం నుండి వేఱు చేయడం జరుగుతుంది. ఇలా చిత్తదృశ్యం నుండి చిత్తాన్ని ఎప్పటికప్పుడు

వేస్తుంటే చిత్తం శుద్ధి కావడమూ (emptying of the mind) వుతుంది.

చిత్తాన్ని తేలిక (emptying) చేసుకోమని ధమ్మపదంలోని ఒక ూడా ఇలా చెబుతున్నది:

సించ భిక్షో ఇమాం నావం సిక్తా తే లఘుత్వమేష్యతి
ఛిత్వా రాగం చ ద్వేషం చ తతో నిర్వాణమేష్యసి
(25-10)

భిక్షూ, నావలోకి చేర్తున్న నీళ్లను చిమ్మివేస్తూ ఉండుము. వేశావంటే నావ తేలిక అయి త్వరగా తీరం చేరుతుంది.

ిమాలయంలోని ఒక మర్కటంలాగా కాకుండా తామరపువ్వులాగా జీవించమని ి (unattached) వాక్యం చెబుతున్నది. తామరపువ్వు నివాసం నీటిలోనే, కానీ నీటిని ుయదు. హిమాలయంలోని ఆ మర్కటాన్ని తలచుకొంటే జాలి వేస్తుంది. కోతులను ందుకు వేటగాడు హిమాలయంలో ఒక చోట జికటఉచ్చును (sticky trap) ఉంచాడు. ్న్న కోతులు దాని జోలికి వెళ్లలేదు. మూర్ఖమైన ఒక మర్కటం పేరాశ ప్రేరేపించగా ుముకుతూ వెళ్లి దాన్ని ఒక చేత్తో పట్టుకొనింది. ఆ చేయి అతుక్కుపోయింది. ిపించడం కోసం మరో చేతితో ప్రయత్నిస్తే అదీ అతుక్కుపోయింది. ఆ రెండు విడిపించడం కోసం ఒక పాదంతో trapని తన్నింది. ఆ పాదమూ అతుక్కుపోయింది. డింటిని విడిపించడం కోసం మరో పాదంతో ఆ trapని బలంగా తన్నగానే అదీ పోయింది. ఈ నాలిగింటినీ విడిపించడం కోసం చివరి ఉపాయంగా మూతితో ఆ ుమ్మే ప్రయత్నం చేయగా అదీ అతుక్కుపోయింది. ఆపైన ఇక చేసేది ఏమీలేక కుయ్యో' అని దీనంగా కూతలు పెట్టసాగింది.

(సంయుక్త నికాయం నుండి)

5. మహాపురుష లక్షణాలు

తత్కిం మన్యసే సుభూతే లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః? సుభూతిరాహ-నో హీదం భగవన్. న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః. తత్కస్య హేతోః? యా సా భగవన్ లక్షణసంపత్తథాగతేన భాషితా సైవాలక్షణసంపత్. ఏవముక్తే భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్-యావత్సుభూతే లక్షణసంపత్ తావన్మృషా. యావదలక్షణసంపత్ తావన్న మృషేతి హి లక్షణాలక్షణస్తథాగతో ద్రష్టవ్యః

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? లక్షణసంపద కలిగినవాడుగా తథాగతుని చూడదగునా?

సుభూతి:- చూడరాదు భగవాన్. తథాగతుడిని లక్షణసంపద కలవాడుగా చూడరాదు. ఎందులకనగా తథాగతులవారు భాషించిన లక్షణ సంపద ఏదియో అది వాస్తవమునకు అలక్షణసంపద.

భగవానుడు:- అవును సుభూతీ. లక్షణసంపద అనునది మృషా (fraud). అలక్షణసంపద మృషా కాదు. కనుక సుభూతీ, తథాగతుడిని లక్షణశూన్యుడుగా చూడవలెను.

వివరణం: నిర్మాణకాయం, సంభోగకాయం, ధర్మకాయం అని బుద్ధునికి మూడు కాయాలు (bodies). నిర్మాణకాయం లుంబినిలో జనించి కుశీనగరంలో అంతరించింది. ధర్మకాయం అనేది పరమార్థ స్వరూపం. ఇక సంభోగకాయం అనేది బోధిసత్త్వులకు గోచరించే దివ్యరూపం. మహాయాన సూత్రాలు చాలా వరకు ఈ సంభోగకాయం నుండి వెలువడినట్టివియే. బోధిసత్త్వులు దర్శించి ఆనందించే ఈ దివ్యరూపం ముప్పైరెండు మహాపురుష లక్షణాలతోనూ ఎనభై అనువ్యంజనాలతోనూ గోచరించే అద్భుతరూపం. బుద్ధుణ్ణి, నిర్మాణకాయానికి సంభోగకాయానికి పరిమితం చేయకుండా ధర్మకాయంగా చూడమని ఈ పేరా ఉద్దేశంగా ఉండవచ్చు.

దివ్యరూపం చూసేందుకూ తగిన పుణ్య విశేషం ఉండాలి. ఒకసారి ఆనందుడు, బుద్ధుడు కలిసి వెళ్తుంటే శ్రావస్తినగర ముఖద్వారం దగ్గర ఒక ముసలావిడను ఆనందుడు చూసి చాలా జాలిపడి ఆమెను అధ్యాత్మమార్గం లోనికి తీసుకరాదలచి బుద్ధుణ్ణి వేడుకొంటాడు- 32 మహాపురుష లక్షణాలతోనూ 80 అనువ్యంజనాలతోనూ (minor marks) విరాజమానంగా ఉండే దివ్యరూపాన్ని ఆమెకు చూపమని. వృథాప్రయాస అవుతుందంటాడు బుద్ధుడు. ఆనందుడు పట్టుబట్టాడు. సరే అని సమ్మతించి బుద్ధుడు దివ్యరూపంతో ఆమె ముందుకు వెళ్లి నిలబడతాడు. ఆమె

ఆ క్షణంలోనే వెనక్కి ముఖం తిప్పి అటువైపు దేన్నో చూస్తుంది. బుద్ధుడు అటు వైపు వెళ్లి నిలుస్తాడు. ఆ క్షణంలోనే ఆమె ఎందుకో మరి చూపులు పైకి సారించి దేనిమీదనో దృష్టి పెట్టుంది. సరే కానిమ్మని బుద్ధుడు ఆమె దృష్టికి అభిముఖంగా ఆకాశంలో నిలబడతాడు. ఆమె ఆ క్షణంలోనే చూపులను క్రిందకు సారించి దేన్నో చూస్తుంది. ఇక లాభం లేదనుకొని బుద్ధుడు తన దివ్యరూపాన్ని అన్ని వైపులా కనిపింపజేశాడు. ఆమె ఆ క్షణంలోనే ఎందుకో మరి తటాలున కన్నులు గట్టిగా మూసుకొనింది.

"ఆనందా, నన్నింకేం చేయమంటావు?" అంటాడు నిస్సహాయంగా బుద్ధుడు. "ఆ గోత్రలక్షణం అలా తెల్లవారుతుంటే మీరు మాత్రం ఏం చేయగలరు? ఇక రండి పోదాం" అంటాడు ఆనందుడు.

6. భవిష్యత్తులో

ఏవముక్తే ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-అస్తి భగవన్ కేచిత్సత్త్వా భవిష్యంత్యనాగతేఽధ్వని పశ్చిమే కాలే పశ్చిమే సమయే పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవిప్రలోపకాలే వర్తమానే, యే ఇమేష్వేవంరూపేషు సూత్రాంతపదేషు భాష్యమాణేషు భూతసంజ్ఞాముత్పాదయిష్యంతి? భగవాన్ ఆహ మా సుభూతే త్వమేవం వోచః. అస్తి కేచిత్సత్త్వా భవిష్యంత్యనాగతేఽధ్వని పశ్చిమే కాలే పశ్చిమే సమయే పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవిప్రలోపే వర్తమానే, య ఇమేష్వేవంరూపేషు సూత్రాంతపదేషు భాష్యమాణేషు భూతసంజ్ఞాముత్పాదయిష్యంతి. అపి తు ఖలు పునః సుభూతే భవిష్యంత్యనాగతేఽధ్వని బోధిసత్త్వా మహాసత్త్వాః పశ్చిమే కాలే పశ్చిమే సమయే పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవిప్రలోపే వర్తమానే గుణవంతః శీలవంతః ప్రజ్ఞావంతశ్చ భవిష్యంతి, యే ఇమేష్వేవంరూపేషు సూత్రాంతపదేషు భాష్యమాణేషు భూతసంజ్ఞాముత్పాదయిష్యంతి. న ఖలు పునస్తే సుభూతే బోధిసత్త్వా మహాసత్త్వా ఏకబుద్ధపర్యుపాసితా భవిష్యంతి, నైకబుద్ధావరోపిత కుశలమూలా భవిష్యంతి. అపి తు ఖలు పునః సుభూతే అనేక బుద్ధ శతసహస్రపర్యుపాసితా అనేకబుద్ధ శతసహస్రావరోపి

తకుశలమూలాస్తే బోధిసత్త్వా మహాసత్త్వా భవిష్యంతి, యే ఇమేష్వేవంరూపేషు సూత్రాంతపదేషు భాష్యమాణేషు ఏకచిత్తప్రసాదమపి ప్రతిలప్స్యంతే. జ్ఞాతాస్తే సుభూతే తథాగతేన బుద్ధజ్ఞానేన, దృష్టాస్తే సుభూతే తథాగతేన బుద్ధచక్షుషా, బుద్ధాస్తే సుభూతే తథాగతేన . సర్వే తే సుభూతే అప్రమేయమసంఖ్యేయం పుణ్యస్కంధం ప్రసవిష్యంతి, ప్రతిగ్రహీష్యంతి. తత్కస్య హేతోః? న హి సుభూతే తేషాం బోధిసత్త్వానాం మహాసత్త్వానామాత్మసంజ్ఞా ప్రవర్తతే, న సత్త్వసంజ్ఞా, న జీవసంజ్ఞా, న పుద్గలసంజ్ఞా ప్రవర్తతే. నాపి తేషాం సుభూతే బోధిసత్త్వానాం మహాసత్త్వానాం ధర్మసంజ్ఞా ప్రవర్తతే, ఏవం నాధర్మసంజ్ఞా. నాపి తేషాం సుభూతే సంజ్ఞా నాసంజ్ఞా ప్రవర్తతే. తత్కస్య హేతోః? సచేత్సుభూతే తేషాం బోధిసత్త్వానాం మహాసత్త్వానాం ధర్మసంజ్ఞా ప్రవర్తతే, స ఏవ తేషామాత్మగ్రాహో భవేత్, సత్త్వగ్రాహో జీవగ్రాహః పుద్గలగ్రాహో భవేత్. సచేదధర్మసంజ్ఞా ప్రవర్తతే, స ఏవ తేషామాత్మగ్రాహో భవేత్, సత్త్వగ్రాహో జీవగ్రాహః పుద్గలగ్రాహ ఇతి. తత్కస్య హేతోః? న ఖలు పునః సుభూతే బోధిసత్త్వేన మహాసత్త్వేన ధర్మ ఉద్గ్రహీతవ్యో నాధర్మః తస్మాదియం తథాగతేన సంధాయ వాగ్భాషితా-కోలోపమం ధర్మపర్యాయమాజానద్భిర్ధర్మా ఏవ ప్రహాతవ్యాః ప్రాగేవాధర్మా ఇతి.

అనువాదం

సుభూతి:- భగవాన్, రాబోవు భవిష్యకాలములో చివరి ఐదవ

ఐదువందల సంవత్సరముల కాలములో (2500 ఏండ్ల తరువాత) సద్ధర్మము నశించిపోవు ఆ కాలములో ఇటువేవంటి గంభీరమైన సూత్రవాక్యములను భాషించినపుడు అర్థము చేసుకొనగలిగినవారలు ఎవరైనను ఉందురా?

భగవానుడు:- సుభూతీ, అటుల పలుకవద్దు. రాబోవు భవిష్యకాలములో చివరి ఐదవ ఐదువందల సంవత్సరముల కాలములోనూ సద్ధర్మము నశించిపోవుచున్న ఆ కాలములోనూ ఈ సూత్రవాక్యములను భాషించినపుడు అర్థము చేసుకొనువారలు కొందరు ఉందురు. అప్పుడు కూడా ఈ వాక్యములను అర్థము చేసుకొనగల గుణవంతులు, శీలవంతులు, ప్రజ్ఞావంతులు ఉందురు. అట్టివారు కేవలము ఒక బుద్ధుని మాత్రమే ఉపాసించినవారుగా, ఒక బుద్ధుని పర్యవేక్షణలో మాత్రమే కుశల మూలములను నాట్లు వేసుకొనినవారుగా ఉండబోరు. మరి ఎటువంటివారుగా ఉందురని అడిగెదవేని చెప్పెదను వినుము. ఈ సూత్ర వాక్యములను వినినపుడు వారిలో ఏకచిత్త ప్రసాదము (one single thought of serene faith) కలిగిననూ వారు ఆ క్షణమే అనేక లక్షల బుద్ధులను ఉపాసించిన పుణ్యాత్ములుగానూ అనేక లక్షల బుద్ధుల పర్యవేక్షణలో కుశల మూలములను నాట్లు వేసుకొనిన పుణ్యాత్ములుగానూ అయిపోవుదురు. బుద్ధజ్ఞానము ద్వారా తథాగతుడు వారిని తెలుసుకొనినాడు. బుద్ధచక్షువు ద్వారా తథాగతుడు వారిని

చూచినాడు. వారలందరూ తథాగతునికి బాగుగా తెలియబడినారు. వారలందరూ అప్రమేయమైన, అసంఖ్యేయమైన పుణ్యస్కంధమును (రాశిని) గడించబోవుచున్నారు. ఎందులకనగా మహాసత్త్వులయిన ఆ బోధిసత్త్వులయందు ఆత్మసంజ్ఞ కలుగబోదు కనుక. సత్త్వసంజ్ఞ జీవసంజ్ఞ పుద్గలసంజ్ఞ వారియందు కలుగబోదు కనుక. మరియూ వారియందు ధర్మసంజ్ఞయూ, అధర్మసంజ్ఞయూ కలుగబోదు. సుభూతీ, ఇంకనూ వారియందు సంజ్ఞయూ అసంజ్ఞయూ కూడా కలుగబోదు. ఎందుకని అడిగెదవేని, సుభూతీ వినుము. మహాసత్త్వులయిన ఆ బోధిసత్త్వులకు ధర్మసంజ్ఞ కలిగినచో అదియే వారిలో ఆత్మగ్రాహమును, సత్త్వగ్రాహమును, జీవగ్రాహమును, పుద్గలగ్రాహమును కలిగించివేయును. అటులనే అధర్మసంజ్ఞయూ ఆత్మగ్రాహమును, సత్త్వగ్రాహమును, జీవగ్రాహమును, పుద్గలగ్రాహమును కలిగించివేయును. కనుక సుభూతీ, మహాసత్త్వుడైన బోధిసత్త్వుడు ధర్మమునూ పట్టుకొని వ్రేలాడరాదు. అధర్మమునూ పట్టుకొని వ్రేలాడరాదు. కనుకనే తథాగతుడు సంధాభాషలో (language with hidden meaning) పూర్వము ఈ విధముగా భాషించియున్నాడు: "ధర్మపర్యాయము, (discourse on dharma) తెప్ప వంటిదని ఎరిగినవారలు ధర్మములను వదలివేయవలెను, అధర్మములను అంతకు మునుపే వదలివేయవలెను" అని.

వివరణం:- "శాసనం భిక్షుతావమూలం" అన్నాడు శాంతిదేవుడు. శాసనం అంటే ఇక్కడ బుద్ధుని బోధనలు. అహంకార మమకారాలు లేనివాళ్లు తలదాల్చే శాసనం ఇది. కనుక దీని మనుగడ భిక్షువుల మీదనే ఆధారపడియున్నది. భిక్షుసంఘం చక్కగా ఉంటే శాసనమూ చక్కగా ఉంటుంది. బుద్ధుని కాలంలోనే భిక్షువులకు శాసనం యొక్క చిరకాల మనుగడ మీద సంశయాలు తలెత్తాయి. కొందరు 500 ఏండ్ల ఆయుష్షు, కొందరు వెయ్యేండ్ల ఆయుష్షు, మరికొందరు వెయ్యిన్నీ ఐదువందల ఏండ్ల ఆయుష్షు జోస్యం చెప్పారు. రెండువేల ఐదువందల ఏండ్ల తరువాత చిరునామా కూడా లేకుండా అంతరిస్తుందనీ మళ్లీ దీర్ఘకాలం తరువాత తుషితలోకం నుండి మైత్రేయుడు (Future Buddha) వచ్చి శాసనాన్ని పునరుద్ధరిస్తాడని ఆనాటి నమ్మిక. ఈ పేరాలో వజ్రచ్ఛేదిక తనదైన శైలిలో అపనమ్మకాలను అన్నిటినీ కొట్టివేస్తుంది.

7. ప్రపంచోపశమం

పునరపరం భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్-తత్కిం మన్యసే సుభూతే, అస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేనానుత్తరా సమ్యక్సంబోధిరిత్యభిసంబుద్ధః, కశ్చిద్వా ధర్మస్తథాగతేన దేశితః? ఏవముక్తే ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-యథాహం భగవన్ భగవతో భాషితస్యార్థమాజానామి, నాస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన అనుత్తరా సమ్యక్సంబోధిరిత్యభిసంబుద్ధః, నాస్తి ధర్మో యస్తథాగతేన దేశితః. తత్కస్య హేతోః? యోఽసౌ తథాగతేన ధర్మోఽభిసంబుద్ధో దేశితో వా, అగ్రాహ్యో సోఽనభిలాప్యః. న స ధర్మో నాధర్మః. తత్కస్య హేతోః? అసంస్కృతప్రభావితాహ్యార్య పుద్గలాః

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? అనుత్తర సమ్యక్ సంబోధియని తథాగతుడు తెలుసుకొనిన ధర్మము ఏదైనా ఉన్నదా? తథాగతుడు బోధించిన ధర్మము ఏదైనా ఉన్నదా?

సుభూతి:- భగవానుడు భాషించిన వాక్యములను నేను అర్థము చేసుకొనిన ప్రకారము చెప్పవలసినచో తథాగతుడు అనుత్తర సమ్యక్

సంబోధియని తెలిసికొనిన ధర్మము ఏదియూ లేదు. బోధించిన ధర్మము కూడా ఏదియూ లేదు. ఎందులకనగా తథాగతుడు తెలుసుకొనిన ధర్మముగానీ బోధించిన ధర్మముగానీ అది అగ్రాహ్యము (cannot be grasped), అనభిలాప్యము (cannot be talked about). అది ధర్మమూ కాదు, అధర్మమూ కాదు. ఎందులకనగా ఆర్యపుద్గలులు (noble persons) అసంస్కృతము (unconditioned reality) వలన ప్రభావితులు కనుక.

Note:- అష్టసాహస్రిక ప్రజ్ఞాపారమిత నుండి కొన్ని వాక్యాలు .

భగవానుడు:- సుభూతీ, సర్వధర్మములను అకృతములుగా (not made) తథాగతుడు తెలుసుకొనినాడు.

సుభూతి: కనుక తథాగతుల వారికి ధర్మములు ఏవియూ తెలియబడలేదు!

భగవానుడు:- ప్రకృతిని (own essential nature) కలిగిన ధర్మములు ఏవియూ లేవు. ఏది ప్రకృతియో అది అప్రకృతి (no–nature). ఏది అప్రకృతియో అది ప్రకృతి. ఎందుకంటే అన్ని ధర్మాలు ఏకలక్షణం (one mark only) కలిగి యున్నాయి. అలక్షణమే (no mark) ఆ ఏకలక్షణం. కనుక సమ్యక్‌సంబోధి ద్వారా తథాగతుడు ఏ ధర్మములనూ తెలుసుకొనలేదు. ఎందుకంటే ధర్మములకు రెండు ప్రకృతులు (two natures) లేవు. అన్ని ధర్మముల ప్రకృతి ఒకటే. అన్ని ధర్మముల ఆ ప్రకృతి (true nature) ఏదియో అది అప్రకృతి (no–nature). ఏది అప్రకృతియో అది ప్రకృతి. ఇలా తెలిసినపుడు మాత్రమే అన్ని సంగకోటులు (all points of attachments) వదలిపోతాయి.

8. పుణ్యస్కంధము

భగవానాహ - తత్కిం మన్యసే సుభూతే యః కశ్చిత్కులపుత్రో వా కులదుహితా వా ఇమం త్రిసాహస్రమహాసాహస్రం లోకధాతుం సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, అపి ను స కులపుత్రో వా కులదుహితా వా తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసునుయాత్ ? సుభూతిరాహ-బహు భగవన్, బహు సుగత స కులపుత్రో వా కులదుహితా వా తతోనిదానం పుణ్యస్కంధం ప్రసునుయాత్. తత్కస్య హేతోః? యోఽసౌ భగవన్ పుణ్యస్కంధస్తథాగతేన భాషితః, అస్కంధః స తథాగతేన భాషితః. తస్మాత్తథాగతో భాషతే -పుణ్యస్కంధః పుణ్యస్కంధ ఇతి. భగవానాహ-యశ్చ ఖలు పునః సుభూతే కులపుత్రో వా కులదుహితా వా ఇమం త్రిసాహస్రమహాసాహస్రం లోకధాతుం సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, యశ్చ ఇతో ధర్మపర్యాయాదంతశశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య పరేభ్యో విస్తరేణ దేశయేత్, సంప్రకాశయేత్, అయమేవ తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్. తత్కస్య హేతోః? అతో నిర్జాతా హి సుభూతే తథాగతానామర్హతాం

సమ్యక్సంబుద్ధానామనుత్తరా సమ్యక్సంబోధిః, అతో నిర్జాతాశ్చ బుద్ధా భగవంతః. తత్కస్య హేతోః? బుద్ధధర్మా బుద్ధధర్మా ఇతి సుభూతే అబుద్ధధర్మాశ్చైవ తే తథాగతేన భాషితాః. తేనోచ్యంతే బుద్ధధర్మా ఇతి.

అనువాదం

భగవానుడు:- ఎవరయినా కులపుత్రుడుగానీ కులదుహితగానీ ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువును సప్తరత్నములతో నింపి అర్హతులు సమ్యక్సంబుద్ధులు అయిన తథాగతులకు దానము చేసినచో ఆ కులపుత్రునికిగానీ కులదుహితకుగానీ ఆ దానము వలన గొప్ప పుణ్యస్కంధము(రాశి) కలుగునుకదా! నీవేమనుకొనుచున్నావు?

సుభూతి:- బహుపుణ్యస్కంధము భగవాన్, బహుపుణ్యస్కంధము సుగతా! ఎందులకనగా తథాగతులవారు భాషించిన పుణ్యస్కంధము నిజమునకు అస్కంధము! కనుకనే తథాగతులవారు పుణ్యస్కంధము, పుణ్యస్కంధము అని భాషించుచున్నారు.

భగవానుడు: ఎవరయితే ఈ ధర్మపర్యాయమును కనీసము నాలుగు పాదములనైననూ గ్రహించి ఇతరులకు తెలియజేయుదురో అట్టివారు ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువును సప్తరత్నములతో నింపి సమ్యక్ సంబుద్ధులు అర్హతులు అయిన తథాగతులకు దానము చేసి పొందిన పుణ్యము కంటె ఎక్కువ

పుణ్యస్కంధమును గడించుదురు. ఆ పుణ్యము అప్రమేయము, అసంఖ్యేయము. ఎందులకనగా, సమ్యక్ సంబుద్ధులు అర్హతులు అయిన తథాగతులకు అనుత్తర సమ్యక్ సంబోధి, ప్రజ్ఞాపారమిత వలననే కలిగినది కనుక. ప్రజ్ఞాపారమితయే బుద్ధులకు జనని కనుక. ఎందులకనగా, బుద్ధధర్మములు బుద్ధధర్మములు అని తథాగతుడు భాషించినది నిజమునకు అబుద్ధ ధర్మములు! కనుకనే అవి బుద్ధధర్మములని చెప్పబడినవి.

వివరణం:- బుద్ధధర్మములను మూడు పట్టికల ద్వారా చెబుతారు. అష్టాదశ ఆవేణిక ధర్మములు అనేది ఒక పట్టిక. ఇంగ్లీషులో eighteen special/unique dharmas of Buddha *అని అనువాదం. రెండవ పట్టిక దశబలములు. మూడవ పట్టిక నాలుగు వైశారద్యములు. ఇంగ్లీషులో దీనిని* four grounds of self-confidence *అని అనువదిస్తారు. కొందరు* fearlessness *అని అనువదిస్తారు. విస్తరభయం చేత పట్టికలను పూర్తిగా చూపడం లేదు. ఇంతకు ముందు ముప్పైరెండు మహాపురుషలక్షణాలు, ఎనుబది అనువ్యంజనాల* (minor marks) *ప్రస్తావన వచ్చింది. అవి పుణ్యసంభారం వల్ల ఏర్పడినట్టివి. ఇక్కడ ప్రస్తావనకు వచ్చిన బుద్ధధర్మములు జ్ఞానసంభారానికి చెందినవి. పుణ్యసంభారం, జ్ఞానసంభారం అపారంగా కలిగినవాడు బుద్ధుడు.*

9. అరణావిహారి

తత్కిం మన్యసే సుభూతే, అపి ను స్రోతఆపన్నస్యైవం భవతి-మయా స్రోతఆపత్తిఫలం ప్రాప్తమితి? సుభూతిరాహ-నో హీదం భగవన్. న స్రోతఆపన్నస్యైవం భవతి-మయా స్రోతఆపత్తిఫలం ప్రాప్తమితి. తత్కస్య హేతోః? న హి స భగవన్ కంచిద్ధర్మమాపన్నః తేనోచ్యతే స్రోతఆపన్న ఇతి. న రూపమాపన్నో న శబ్దాన్ న గంధాన్ న రసాన్ న స్ప్రష్టవ్యాన్ ధర్మానాపన్నః. తేనోచ్యతే స్రోతఆపన్న ఇతి. సచేద్ భగవన్ స్రోతఆపన్నస్యైవం భవేత్-మయా స్రోతఆపత్తి ఫలం ప్రాప్తమితి, స ఏవ తస్యాత్మగ్రాహో భవేత్, సత్త్వగ్రాహో జీవగ్రాహః పుద్గలగ్రాహో భవేదితి.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే, అపి ను సకృదాగామిన ఏవం భవతి-మయా సకృదాగామిఫలం ప్రాప్తమితి? సుభూతిరాహ-నో హీదం భగవాన్ న సకృదాగామిన ఏవం భవతి-మయా సకృదాగామిఫలం ప్రాప్తమితి. తత్కస్య హేతోః? న హి స కశ్చిద్ధర్మో యః సకృదాగామిత్వమాపన్నః. తేనోచ్యతే సకృదాగామీతి.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే, అపి ను అనాగామిన ఏవం భవతి-మయానాగామిఫలం ప్రాప్తమితి? సుభూతిరాహ-నో హీదం భగవన్. న అనాగామిన ఏవం భవతి-

మయా అనాగామిఫలం ప్రాప్తమితి. తత్కస్య హేతోః? న హి స భగవన్ కశ్చిద్ధర్మో యోఽనాగామిత్వమాపన్నః. తేనోచ్యతే అనాగామీతి.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే, అపి ను అర్హత ఏవం భవతి-మయా అర్హత్వం ప్రాప్తమితి? సుభూతిరాహ-నో హీదం భగవన్. నార్హత ఏవం భవతి-మయా అర్హత్వం ప్రాప్తమితి. తత్కస్య హేతోః? న హి స భగవన్ కశ్చిద్ధర్మో యోఽర్హన్నామ. తేనోచ్యతే-అర్హన్నితి. సచేద్ భగవన్ అర్హత ఏవం భవేత్-మయా అర్హత్వం ప్రాప్తమితి, స ఏవ తస్యాత్మగ్రాహో భవేత్, సత్త్వగ్రాహో జీవగ్రాహః పుద్గలగ్రాహో భవేత్. తత్కస్య హేతోః? అహమస్మి భగవంస్తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన అరణావిహారిణామగ్ర్యో నిర్దిష్టః. అహమస్మి భగవన్ అర్హత్ వీతరాగః. న చ మే భగవన్నేవం భవతి-అర్హన్నస్మ్యహం వీతరాగ ఇతి. సచేన్మమ భగవన్నేవం భవేత్-మయా అర్హత్వం ప్రాప్తమితి, న మాం తథాగతో వ్యాకరిష్యద్ అరణావిహారిణామగ్ర్యః సుభూతిః కులపుత్రో న కశ్చిద్విహరతి, తేనోచ్యతే అరణావిహారీ అరణావిహారీతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? స్రోత ఆపన్నుడు "నేను స్రోతఆపత్తి ఫలమును పొందితిని" అనుకొనునా?

సుభూతి:- అనుకొనడు. 'స్రోత ఆపత్తి ఫలమును నేను పొందితిని' అని స్రోతఆపన్నుడు అనుకొనడు. ఎందులకనగా, అతడు, (స్రోతము అనెడి) ఏ ధర్మమునూ పొందలేదు. కనుకనే స్రోతఆపన్నుడని చెప్పబడుచున్నాడు. రూపములను పొందలేదు, శబ్దములను పొందలేదు, గంధములను పొందలేదు, రసములను పొందలేదు, స్ప్రష్టవ్యములను పొందలేదు, ధర్మములను పొందలేదు. కనుకనే స్రోతఆపన్నుడనబడుచున్నాడు. భగవాన్, ఒకవేళ అతనికి "నేను స్రోతఆపత్తిఫలమును పొందినాను" అను భావన కలిగినచో అదియే అతనిలో ఆత్మగ్రాహముగా అయిపోవును. సత్త్వగ్రాహముగా జీవగ్రాహముగా పుద్గలగ్రాహముగా అయిపోవును.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? సకృదాగామి "నేను సకృదాగామి ఫలమును పొందితిని" అనుకొనునా?

సుభూతి: అనుకొనడు. సకృదాగామిత్వమును పొందిన ధర్మము ఏదియూ లేదు. కనుకనే అతడు సకృదాగామి అనబడుచున్నాడు.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? అనాగామి అయినవాడు "నేను అనాగామి ఫలమును పొందితిని" అనుకొనునా?

సుభూతి:- అనుకొనడు. "నేను అనాగామి ఫలమును పొందితిని" అని అనాగామి అనుకొనడు. ఎందులకనగా, అనాగామిత్వమును పొందెడి అనాగామి అనెడి ధర్మము ఏదియూ లేదు. కనుకనే అతడు అనాగామి అనబడుచున్నాడు.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? అర్హతుడు (క్లేశములను సర్వనాశనం చేసినవాడు) "నేను అర్హత్వమును పొందితిని" అనుకొనునా?

సుభూతి:- అనుకొనడు. "నేను అర్హత్వమును పొందితిని" అని అనుకొనడు. ఎందులకనగా, అర్హతుడు అను ఒక ధర్మము లేదు కనుక. కనుకనే అతడు అర్హతుడు అనబడుచున్నాడు. ఒకవేళ అతనికి "నేను అర్హత్వము పొందితిని" అను (అహం) భావము కలిగినచో అదియే అతనికి ఆత్మగ్రాహముగా అయిపోవును. సత్త్వగ్రాహము, జీవగ్రాహము, పుద్గలగ్రాహము అయిపోవును. ఎందులకనగా, ఒకనాటి భిక్షు సమావేశములో తథాగతులవారు "అరణావిహారులలో అగ్రేసరుడు సుభూతి" అని నన్ను ప్రశంసించి యున్నారు. భగవాన్, నేను అర్హతుడను, వీతరాగుడను, కానీ "అర్హతుడను, వీతరాగుడను" అని నేను అనుకొనడము లేదు. ఒకవేళ నాయందు "నేను అర్హత్వము పొందినవాడను" అనెడి భావము కలిగియుండిన పక్షములో భగవానులు నన్ను ఉద్దేశించి ఇట్లు చెప్పియుండరు: "కులపుత్రుడు సుభూతి అరణావిహారులలో అగ్రేసరుడు (foremost of those who dwell in peace). అతడు ఎక్కడనూ విహరించడు కనుకనే అరణావిహారి అరణావిహారి అని చెప్పబడుచున్నాడు."

వివరణం:- అధ్యాత్మమార్గంలో అడుగుపెట్టినవాడు ఛేదించవలసిన సంకెళ్లు పది ఉన్నాయి. వీటికి సంయోజనములు

(fetters) అని పేరు. 1.సత్కాయదృష్టి (personality belief) 2. విచికిత్స (doubt) 3.శీలవ్రత పరామర్శ (clinging to mere rules and rituals) 4.కామరాగ (sensuous craving) 5.వ్యాపాద (ill-will) 6.రూపరాగ (craving for fine material existence) 7.అరూపరాగ (craving for immaterial existence) 8.మాన (conceit) 9.ఔద్ధత్య (restlessness) 10.అవిద్య (ignorance). ఈ సంకెళ్ళు ఏవీ దేహానికి కాదు. అన్నీ మనస్సుకే. కనుక అధ్యాత్మికత అంటే మనస్సును పూర్తిగా విముక్తం చేసుకొనే దిశగా ప్రయాణమే. మొదటి మూడు సంకెళ్లను ఛేదించినవాడు స్రోతాపన్నుడు. నాలుగు ఐదు సంకెళ్ల ప్రభావాన్ని చాలావరకు తగ్గించుకొన్నవాడు సకృదాగామి. కామరాగ వ్యాపాదాలను పూర్తిగా మనస్సు నుండి తొలగించుకొన్నవాడు అనాగామి. అనాగామి అయినవాడు అవరభాగీయ సంయోజనాలను (lower letters) త్రెంచివేసినవాడు. ఊర్ధ్వభాగీయ సంయోజనాలు (higher fetters) ఐదింటిని కూడా ఛేదించినవాడు అర్హతుడు. విస్తరభయం చేత సంయోజనాల గురించి విపులంగా చెప్పడం లేదు.

10. క్షేత్ర వ్యూహములు

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే-అస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన దీపంకరస్య తథాగతస్యార్హతః సమ్యక్సంబుద్ధస్యాంతి కాదుద్గృహీతః? సుభూతిరాహ-నో హీదం భగవన్. నాస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన దీపంకరస్య తథాగతస్యార్హతః సమ్యక్సం బుద్ధస్యాంతికాదుద్గృహీతః.

భగవానాహ-యః కశ్చిత్సుభూతే బోధిసత్త్వ ఏవం వదేత్-అహం క్షేత్రవ్యూహాన్ నిష్పాదయిష్యామీతి, స వితథం వదేత్. తత్కస్య హేతోః? క్షేత్రవ్యూహాః క్షేత్రవ్యూహా ఇతి సుభూతే, అవ్యూహాస్తే తథాగతేన భాషితాః. తేనోచ్యంతే క్షేత్రవ్యూహా ఇతి. తస్మాత్తర్హి సుభూతే బోధిసత్త్వేన మహాసత్త్వేన ఏవమప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం యన్న క్వచిత్ప్రతిష్ఠితం చిత్తముత్పాద యితవ్యం. న రూపప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం న శబ్దగంధరసస్ప్రష్టవ్యధర్మప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం. తద్యథాపి నామ సుభూతే పురుషో భవేదుపేతకాయో మహాకాయో యత్తస్యైవం రూప ఆత్మభావః స్యాత్ తద్యథాపి నామ సుమేరుః పర్వతరాజః. తత్కిం మన్యసే సుభూతే అపి ను మహాన్ స ఆత్మభావో భవేత్? సుభూతిరాహ-మహాన్ స భగవన్, మహాన్ సుగత స ఆత్మభావో భవేత్. తత్కస్య హేతోః? ఆత్మభావ ఆత్మభావ ఇతి భగవన్ న

భావః స తథాగతేన భాషితః. తేనోచ్యతే ఆత్మభావ ఇతి. న హి భగవన్ స భావో నాభావః. తేనోచ్యతే ఆత్మభావ ఇతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? దీపంకర తథాగతుని నుండి ఈ తథాగతుడు గ్రహించిన ధర్మము ఏద్దైనా ఉన్నదా?

సుభూతి:- లేదు భగవాన్. దీపంకర తథాగతుని నుండి తథాగతులవారు గ్రహించిన ధర్మము ఏదియూ లేదు.

భగవానుడు:- ఏ బోధిసత్త్వుడయిననూ "నేను క్షేత్ర వ్యూహములను నిష్పాదించెదను" అని ప్రణిధి (aspiration) చెప్పినచో అతడు వితథము చెప్పినవాడే అగును. ఎందులకనగా, క్షేత్రవ్యూహములు క్షేత్రవ్యూహములు అని తథాగతుడు అవ్యూహములనే చెప్పినాడు. కనుకనే అవి క్షేత్రవ్యూహములనబడుచున్నవి. కనుక సుభూతీ, మహాసత్త్వుడయిన బోధిసత్త్వుడు ఈ విధముగా అప్రతిష్ఠిత చిత్తమును కలిగియుండవలెను. దేనియందును చిత్తమును తగుల్కొననీయరాదు. రూపములయందు శబ్దములయందు గంధములయందు రసములయందు స్ప్రష్టవ్యములయందు ధర్మముల యందు చిత్తమును తగుల్కొననీయరాదు.

సుభూతీ, ఒకానొక పురుషుడు ఆత్మభావమును (body) ఒక మహాకాయముగా మేరుపర్వతము అంత (ఐదులక్షలమైళ్ల పొడవు,

ఐదులక్షలమైళ్ల వెడల్పు) పెద్దదిగా కలిగియున్నాడనుకొనుము. నీవేమనుకొనుచున్నావు? అది పెద్దదియేనా?

సుభూతి:- చాలా పెద్దది సుగతా, చాలా పెద్దదియే ఆ ఆత్మభావము. ఎందులకనగా, ఆత్మభావము ఆత్మభావము అని తథాగతులవారు చెప్పునది అభావమునే. కనుకనే అది ఆత్మభావము అనబడుచున్నది. భగవాన్, అది భావమూ కాదు, అభావమూ కాదు. కనుకనే ఆత్మభావము అనబడుచున్నది.

వివరణం:- జిరికి, తరికి అని రెండు అధ్యాత్మ ధోరణులు ఉన్నాయి. జిరికి అంటే స్వీయశక్తి (own power), తరికి అంటే పరశక్తి (other power). తరికిధోరణి నుండి భక్తి సంప్రదాయాలు వచ్చాయి. ఈ ధోరణి బౌద్ధంలోనూ ఉంది. సుఖావతీవ్యూహం ఇంకా కొన్ని ఇతర సూత్రాలు తరికికి ప్రాధాన్యం ఇస్తాయి. అమితాభదేవుణ్ణి స్మరించడం, ఆయన నిర్మించిన సుఖావతీవ్యూహాన్ని (array of happy land) ధ్యానించడం చేయాలి. వ్యూహం అంటే క్రమబద్ధమైన ఏర్పాటు (orderly arrangement). మనస్సులో చెలరేగే ఆలోచనలను, జల్పములను (murmerings) మనం కాగితం మీద వ్రాసి చూసుకొంటే అది ఒకదానికొకటి సంబంధం లేని పిచ్చి వాగుడు అని తెలిసిపోతుంది. మనస్సు చాలా disorderlyగా ఉండడమూ తెలుస్తుంది. సుఖావతీ వ్యూహంలాంటి సూత్రాల ఆవశ్యకత ఏమిటో అప్పుడు బోధపడుతుంది. జిరికి తరికి అనేవి జపాన్ భాషాపదాలు.

11. ఇసుక రేణువులు

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే-యావత్యో గంగాయాం మహానద్యాం వాలుకాస్తావత్య ఏవ గంగానద్యో భవేయుః. తాసు యా వాలుకాః, అపి ను తా బహవ్యో భవేయుః? సుభూతిరాహ-తా ఏవ తావద్భగవన్ బహవ్యో గంగానద్యో భవేయుః, ప్రాగేవ యాస్తాసు గంగానదీషు వాలుకాః. భగవానాహ-ఆరోచయామి తే సుభూతే, ప్రతివేదయామి తే. యావత్యస్తాసు గంగానదీషు వాలుకా భవేయుస్తావతో లోకధాతూన్ కశ్చిదేవ స్త్రీ వా పురుషో వా సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్. తత్ కిం మన్యసే సుభూతే-అపి ను సా స్త్రీ వా పురుషో వా తతోనిదానం బహు పుణ్యస్కంధం ప్రసునుయాత్?

సుభూతిరాహ-బహు భగవన్, బహు సుగత స్త్రీ వా పురుషో వా తతోనిదానం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్. భగవానాహ-యశ్చ ఖలు పునః సుభూతే స్త్రీ వా పురుషో వా తావతో లోకధాతూన్ సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్. యశ్చ కులపుత్రో వా కులదుహితా వా ఇతో ధర్మపర్యాయాదంత

శశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య పరేభ్యో దేశయేత్ సంప్రకాశయేత్, అయమేవ తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, గంగానది ఇసుక రేణువులు ఎన్ని ఉన్నవియో అన్ని గంగానదుల మొత్తము ఇసుక రేణువుల సంఖ్య బహుళమేనా?

సుభూతి:- నదుల సంఖ్యయే బహుళముగా ఉన్నది భగవాన్. ఇక వాటి ఇసుకరేణువుల గురించి చెప్పవలెనా?

*భగవానుడు:-*సుభూతీ, నేను నీకు ఒక ప్రకటన చేయుచున్నాను. ఒక విషయమును తెలుపుచున్నాను. వినుము. ఆ గంగానదుల ఇసుక రేణువులు ఎన్ని ఉన్నవియో అన్ని లోకధాతువులను సప్తరత్నములతో నింపి ఏ స్త్రీగానీ పురుషుడుగానీ తథాగతులకు దానము చేసినచో దాని వలన ఆ స్త్రీకిగానీ ఆ పురుషునికిగానీ లభించెడి పుణ్యస్కంధము (రాశి)బహుళమేనా?

సుభూతి:- బహుళమే భగవాన్.

భగవానుడు:- ఏ కులపుత్రుడుగానీ ఏ కులదుహితగానీ ఈ ధర్మ పర్యాయమునుండి కనీసము నాలుగు పాదములయిననూ గ్రహించి ఇతరులకు తెలియజెప్పునో ప్రకాశపరచునో అట్టి వ్యక్తి పొందెడి పుణ్యస్కంధము పైన తెలిపిన పుణ్యస్కంధముకన్ననూ

ఎంతో ఎక్కువగా ఉండును. అప్రమేయముగా అసంఖ్యేయముగా ఉండును.

వివరణం:- వజ్రచ్ఛేదిక ఏమి చెబుతున్నదో ప్రజలకు అర్థం కానప్పటికీ ఎందుకు ఈ సూత్రానికి మిక్కిలి ఆదరణ లభించింది? అనే ప్రశ్నకు సమాధానం ఇక్కడ దొరుకుచున్నది. కనీసం నాలుగు పంక్తులు చదివినా చాలు అపారమైన పుణ్యసంపద కలుగుతుంది! భౌతిక సంపద వచ్చి చేరుతుంటే కంటికి స్పష్టంగా కనిపిస్తుంది. పుణ్యసంపద అలా కంటికి కనిపించదు. శ్రద్ధ ఉన్నవాళ్లు నమ్ముతారు.

Note:- అష్టసాహస్రిక నుండి ఒకసన్నివేశం. బుద్ధుని అనుగ్రహబలంతో సుభూతి అక్కడి పర్షదంలో (assembly) ప్రజ్ఞాపారమిత గురించి ప్రసంగం చేస్తున్నాడు. ఆ సభలో ఉన్న శక్రుడు మిక్కిలి సంతుష్టుడై "ఆర్య సుభూతి భాషిస్తున్న ఈ ధర్మపర్యాయం (discourse on dharma) మహోన్నతంగా ఉన్నది. ఈ ధర్మపర్యాయము పట్ల నా భక్తిని తెలపడం కోసం దివ్యపుష్పములతో ఆర్య సుభూతిని పూజిస్తాను" అనుకొని తక్షణమే పుష్పములను సృజించి (conjured up) సుభూతి మీద వెదజల్లినాడు. ఆ పుష్పములను గురించి సుభూతి ఇలా అనదలచాడు: "ఇటువంటి పుష్పములను నేను పూర్వము చూచినది లేదు. ఇవి వృక్షముల నుండి జనించినవి కావు, గుల్మముల నుండి జనించినవి కావు. లతల నుండి జనించినవి కావు. ఇవి నిర్మిత పుష్పములు (conjured up flowers). కనుక మనోమయములు (mind-made)". సుభూతి మనస్సులో ఏమనుకొంటున్నాడో శక్రుడు తెలుసుకొని "ఆర్య సుభూతీ, ఈ పుష్పములు అనిర్జాతములు (did not issue forth at all). ఎందులకనగా, పుష్పములు ఏవియూ కూడా మనస్సునుండి పుట్టినవి కావు. వృక్షముల నుండి పుట్టినవి కావు. గుల్మముల నుండి పుట్టినవి కావు. లతల నుండి పుట్టినవి కావు. కనుక పుష్పములు అనిర్జాతములు కదా" అన్నాడు. సమాధానంగా సుభూతి "కౌశికా, ఏది అనిర్జాతమో అది పుష్పం కాదు కదా!" అన్నాడు. శక్రుడు మళ్లీ మాట్లాడలేదు. మనస్సులోనే ఇలా అనుకొన్నాడు: "అబ్బా, ఎంత గంభీరప్రజ్ఞుడు (profoundly wise) ఈ సుభూతి! పదప్రజ్ఞప్తిని (nominal existence) చాలా చక్కగా వివరిస్తున్నాడు! "

12. చైత్యం

అపి తు ఖలు పునః సుభూతే యస్మిన్ పృథివీప్రదేశే ఇతి
ధర్మపర్యాయాదంతశశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య భాష్యే
వా సంప్రకాశ్యేత వా, స పృథివీప్రదేశశ్చైత్యభూతో భవేత్ సదే
మానుషాసురస్య లోకస్య కః పునర్వాదో య ఇమం ధర్మపర్యాయ
సకలసమాప్తం ధారయిష్యంతి వాచయిష్యంతి పర్యవాప్స్యంతి
పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయిష్యంతి. పరమేణ తే సుభూ
ఆశ్చర్యేణ సమన్వాగతా భవిష్యంతి. తస్మింశ్చ సుభూ
పృథివీప్రదేశే శాస్తా విహరత్యన్యతరాన్యతరో వా విజ్ఞగురుస్థానీయ

అనువాదం

భగవానుడు:- సుభూతీ, ఏ పృథివీ ప్రదేశంలో ఈ ధ
పర్యాయమునుండి కనీసము నాలుగు పాదములనైననూ గ్రహిం
పలుకడము జరుగునో ప్రకాశపరచడము జరుగునో అట్టి పృథి
ప్రదేశము దేవతలకు మనుష్యులకు అసురులకు చైత్యముగ
మారిపోవును. ఇక మొత్తము ధర్మపర్యాయమును ధార
చేయడము, పలుకడము, అధ్యయనము చేయడము, ఇతరులక
వివరముగా తెలియజెప్పడము ఎవరు చేయుదురో వారికి కలిగెడ
మహత్త్వమును గురించి వేరుగా చెప్పడము ఎందులకు? వా
పరమాశ్చర్య వ్యక్తులగుదురు! ఆ పృథివీ ప్రదేశములో శాస్తగా

(బుద్ధుడు), శాస్త్రప్రతినిధిగానీ (sage) విహరించును.

వివరణం:- పుణ్యక్షేత్రాల దర్శనం కోసం వెళ్లలేనివాళ్లు తాము నివసిస్తున్న ప్రదేశాన్నే పుణ్యక్షేత్రంగా మార్చుకొనే వీలున్నది. వజ్రచ్ఛేదిక పఠింపబడే ప్రదేశం చైత్యంగా (shrine) మారిపోతుంది. సంశయం అక్కర్లేదు. అది దేవతలకు కూడా పూజనీయ ప్రదేశం అవుతుంది.

Note:- *ఈ వజ్రచ్ఛేదిక వాక్యాలకు సమానాంతరంగా ఉన్నట్టి అష్టసాహస్రిక వాక్యాలు:*

కులపుత్రుడుగానీ కులదుహితగానీ ఏ ప్రదేశములో ఈ ప్రజ్ఞా పారమితను గ్రహించునో ధారణచేయునో పఠించునో ప్రవర్తింపజేయునో (spreads), *దేశనము చేయునో* (demonstrates), *ఉపదేశించునో* (expounds), *ఉద్దేశించునో* (explains), *స్వాధ్యాయము చేయునో* (repeats) *అట్టి ప్రదేశములో సత్త్వులు* (beings) *మనుష్యులచేగానీ అమనుష్యులచేగానీ* (ghosts) *బాధింపబడరు, ఆక్రమింపబడరు- పూర్వకర్మవిపాకమును మినహాయించి. ఎందులకనగా, ఈ ప్రజ్ఞాపారమిత వలన ఆ పృథివీప్రదేశము చైత్యము అగును. వందనీయము, మాననీయము, పూజనీయము, అర్చనీయము, అపచాయనీయము, సత్కరణీయము, గురుకరణీయము అగును. అక్కడికి ఏతెంచువారలకు ఆ ప్రదేశము త్రాణము* (shelter), *శరణము* (refuge), *లయనము* (place of rest), *పరాయణము* (final relief) *అగును.*

13. ప్రజ్ఞాపారమిత

ఏవముక్తే ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-కో నామ అయం భగవన్ ధర్మపర్యాయః, కథం చైనం ధారయామి? ఏవముక్తే భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్-ప్రజ్ఞాపారమితా నామాయం సుభూతే ధర్మపర్యాయః. ఏవం చైనం ధారయ. తత్కస్య హేతోః? యైవ సుభూతే ప్రజ్ఞాపారమితా తథాగతేన భాషితా, సైవ అపారమితా తథాగతేన భాషితా. తేనోచ్యతే ప్రజ్ఞాపారమితేతి.

తత్కిం మన్యసే సుభూతే-అపి ను అస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన భాషితః? సుభూతిరాహ-నో హీదం భగవన్. నాస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన భాషితః.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే-యావత్ త్రిసాహస్రమహాసాహస్రే లోకధాతౌ పృథివీరజః కచ్చిత్ తద్బహు భవేత్? సుభూతిరాహ బహు భగవన్, బహు సుగత పృథివీరజో భవేత్. తత్కస్య హేతోః? యత్తద్భగవన్ పృథివీరజస్తథాగతేన భాషితం, అరజస్తద్భగవంస్తథాగతేన భాషితమ్. తేనోచ్యతే పృథివీరజ ఇతి. యోఽప్యసౌ లోకధాతుస్తథాగతేన భాషితః, అధాతుః స తథాగతేన భాషితః. తేనోచ్యతే లోకధాతురితి.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే ద్వాత్రింశన్మహాపురష లక్షణైస్తథాగతోఽర్హన్ సమ్యక్సంబుద్ధో ద్రష్టవ్యః? సుభూతిరాహ-నో హీదం భగవన్. న ద్వాత్రింశన్మహాపురుషలక్షణైస్తథాగతోఽర్హన్ సమ్యక్సంబుద్ధో ద్రష్టవ్యః. తత్కస్య హేతోః? యాని హి తాని భగవన్ ద్వాత్రింశన్మహా పురుషలక్షణాని తథాగతేన భాషితాని, అలక్షణాని తాని భగవంస్తథాగతేన భాషితాని. తేనోచ్యంతే ద్వాత్రింశన్మహాపురుషలక్షణానీతి.

భగవానాహ-యశ్చ ఖలు పునః సుభూతే స్త్రీ వా పురుషో వా దినే 'దినే గంగానదీవాలుకాసమానాత్మభావాన్ పరిత్యజేత్, ఏవం పరిత్యజన్ గంగానదీవాలుకాసమాన్ కల్పాంస్తానాత్మభావాన్ పరిత్యజేత్, యశ్చ ఇతో ధర్మపర్యాయాదంతశశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య పరేభ్యో దేశయేత్ సంప్రకాశయేత్, అయమేవ తతోనిదానం బహూతరం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్.

అనువాదం

సుభూతి:- భగవాన్, ఈ ధర్మపర్యాయమునకు పేరు ఏమి? దీనిని నేనెట్లు మనస్సులో నిలుపుకొనవలెను?

భగవానుడు:- ఈ ధర్మపర్యాయమునకు పేరు ప్రజ్ఞాపారమిత. ప్రజ్ఞాపారమితగానే నీవు దీనిని మనస్సులో నిలుపుకొనుము.

ఎందులకనగా, ప్రజ్ఞాపారమితయని తథాగతుడు అపారమితనే భాషించినాడు. కనుకనే ప్రజ్ఞాపారమిత అనబడుచున్నది. సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతుడు భాషించిన ధర్మము ఏదియైననూ ఉన్నదా?

సుభూతి:– లేదు భగవాన్. తథాగతుడు భాషించిన ధర్మము ఏదియూ లేదు.

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువులో ఉన్నట్టి పృథివీరజస్సు బహుళమేనా?

సుభూతి:– బహుళమే భగవాన్. బహుళమే సుగతా! ఎందులకనగా, తథాగతులవారు పృథివీరజస్సు అని అరజస్సునే భాషించినారు. కనుకనే అది పృథివీరజస్సు అనబడుచున్నది. మరియూ ఈ లోకధాతువు అని అధాతువునే తథాగతులవారు భాషించినారు. కనుకనే ఇది లోకధాతువు అనబడుచున్నది.

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? అర్హతుడు సమ్యక్ సంబుద్ధుడు అయిన తథాగతుడిని ముప్పైరెండు మహాపురుష లక్షణములు కలవానిగా చూడవలెనా?

సుభూతి:– చూడరాదు భగవాన్. ముప్పైరెండు మహాపురుష లక్షణములతో లక్షితుడుగా తథాగతులవారు చూడబడరాదు. ఎందులకనగా, ఏ ముప్పైరెండు మహాపురుష లక్షణములు

తథాగతులవారు భాషించినారో అవి అలక్షణములుగానే భాషించినారు. కనుకనే అవి ముప్పైరెండు మహాపురుషలక్షణములు అనబడుచున్నవి.

భగవానుడు:- సుభూతీ, ఎవరయిననూ స్త్రీగానీ పురుషుడుగానీ ప్రతిదినమూ గంగానదీ ఇసుకరేణువుల సంఖ్యకు సమాన సంఖ్యలో ఆత్మభావములను (belongings) పరిత్యజించెదరనుకొనుము. ఆ విధముగా పరిత్యజించుచు గంగానది ఇసుకరేణువుల సంఖ్యకు సమానసంఖ్య కల్పముల కాలము పరిత్యాగ జీవితములను జీవించెదరనుకొనుము. ఎవరయితే ఈ ధర్మపర్యాయమునుండి కనీసము నాలుగు పాదములయిననూ గ్రహించి ఇతరులకు తెలియజెప్పుదురో ప్రకాశపరచుదురో అట్టివారు పైన చెప్పబడిన వ్యక్తుల కంటే చాలా ఎక్కువ పుణ్యస్కంధమును - అప్రమేయము అసంఖ్యేయము అయిన పుణ్యస్కంధమును గడింతురు.

Neither heaven nor *earth give me shelter.*
I rejoice to know that all things are void,--myself and the world.
Honour to the sword wielded by the great Yuan swordsmen.
Strike, and it cuts through a spring breeze, like a lightning flash.

14. క్షాంతి

అథ ఖల్వాయుష్మాన్ సుభూతిర్ధర్మవేగేనా(శూణి (ప్రాముం
సోఽ(శూణి (ప్రమృజ్య భగవంతమేతదవోచత్-ఆశ్చర్యం భ
పరమాశ్చర్యం సుగత, యావదయం ధర్మపర్యాయస్తథా
భాషితోఽ(గయానసం(ప్రస్థితానాం సత్త్వానామర్థాయ, యతో
భగవన్ జ్ఞానముత్పన్నమ్. న మయా భగవన్ జాత్వేవంర
ధర్మపర్యాయః (శుతపూర్వః. పరమేణ తే భగవన్ ఆశ్చ
సమన్వాగతా బోధిసత్త్వా భవిష్యంతి, యే ఇహ సూ(త్రే భాష్య
(శుత్వా భూతసంజ్ఞాముత్పాదయిష్యంతి. తత్కస్య హేతోః?
చైషా భగవన్ భూతసంజ్ఞా, సైవ అభూతసంజ్ఞా. తస్మాత్తథా
భాషతే భూతసంజ్ఞా భూతసంజ్ఞేతి.

న మమ భగవన్ దుష్కరం యదహమిమం ధర్మపర్యా
భాష్యమాణమవకల్పయామి అధిముచ్యే. యేఽపి తే భ
సత్త్వా భవిష్యంత్యనాగతేఽధ్వని పశ్చిమే కాలే పశ్చిమే సమ
పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవి(ప్రలోపే వర్తమానే, యే ఇ
భగవన్ ధర్మపర్యాయముద్గ్రహీష్యంతి, ధారయిష్యంతి, వాచయిష్య
పర్యవాప్స్యంతి, పరేభ్యశ్చ విస్తరేణ సం(ప్రకాశయిష్యంతి
పరమాశ్చర్యేణ సమన్వాగతా భవిష్యంతి. అపి తు ఖలు పునర్భ

న తేషామాత్మసంజ్ఞా ప్రవర్తిష్యతే, న సత్త్వసంజ్ఞా, న జీవసంజ్ఞా, న పుద్గలసంజ్ఞా ప్రవర్తిష్యతే, నాపి తేషాం కాచిత్సంజ్ఞా నాసంజ్ఞా ప్రవర్తతే. తత్కస్య హేతోః? యా సా భగవన్ చాత్మసంజ్ఞా, సైవాసంజ్ఞా. యా సత్త్వసంజ్ఞా జీవసంజ్ఞా పుద్గలసంజ్ఞా, సైవాసంజ్ఞా. తత్కస్య హేతోః? సర్వసంజ్ఞాపగతా హి బుద్ధా భగవంతః.

ఏవముక్తే భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్- ఏవమేతత్ సుభూతే, ఏవమేతత్. పరమాశ్చర్యసమన్వాగతాస్తే సత్త్వా భవిష్యంతి, యే ఇహ సుభూతే సూత్రే భాష్యమాణే నో త్రసిష్యంతి న సంత్రసిష్యంతి న సంత్రాసమాపత్స్యంతే. తత్కస్య హేతోః? పరమపారమితేయం సుభూతే తథాగతేన భాషితా యదుతా పారమితా. యాం చ సుభూతే తథాగతః పరమపారమితాం భాషతే, తామపరిమాణా అపి బుద్ధా భగవంతో భాషంతే. తేనోచ్యతే పరమపారమితేతి.

అపి తు ఖలు పునః సుభూతే యా తథాగతస్య క్షాంతిపారమితా, సైవ అపారమితా. తత్కస్య హేతోః? యదా మే సుభూతే కలింగరాజా అంగప్రత్యంగమాంసాన్యచ్ఛైత్సీత్, నాసీన్మే తస్మిన్ సమయే ఆత్మసంజ్ఞా వా సత్త్వసంజ్ఞా వా జీవసంజ్ఞా వా పుద్గలసంజ్ఞా వా, నాపి మే కాచిత్సంజ్ఞా వా అసంజ్ఞా వా బభూవ. తత్కస్య హేతోః? సచేన్మే సుభూతే తస్మిన్ సమయే ఆత్మసంజ్ఞా అభవిష్యత్, వ్యాపాదసంజ్ఞాపి మే తస్మిన్ సమయేఽభవిష్యత్.

సచేత్సత్త్వసంజ్ఞా జీవసంజ్ఞా పుద్గలసంజ్ఞాభవిష్యత్, వ్యాపాదసంజ్ఞాపి మే తస్మిన్ సమయేఽభవిష్యత్. తత్కస్య హేతోః? అభిజానామ్యహం సుభూతే, అతీతేఽధ్వని పంచజాతిశతాని యదహం క్షాంతివాదీ ఋషిరభూవమ్. తత్రాపి మే నాత్మసంజ్ఞా బభూవ, న సత్త్వసంజ్ఞా, న జీవసంజ్ఞా, న పుద్గలసంజ్ఞా బభూవ. తస్మాత్తర్హి సుభూతే బోధిసత్త్వేన మహాసత్త్వేన సర్వసంజ్ఞా వివర్జయిత్వా అనుత్తర్యాం సమ్యక్సంబోధౌ చిత్తముత్పాదయితవ్యం, న రూపప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం, న శబ్దగంధరసస్ప్రష్టవ్యధర్మ ప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యం. న ధర్మ ప్రతిష్ఠితం చిత్తముత్పాద యితవ్యం, నాధర్మప్రతిష్ఠితం చిత్తముత్పాద యితవ్యం, న క్వచిత్ప్రతిష్ఠితం చిత్తముత్పాదయితవ్యమ్. తత్కస్య హేతోః? యత్ప్రతిష్ఠితం తదేవాప్రతిష్ఠితమ్. తస్మాదేవ తథాగతో భాషతే-అప్రతిష్ఠితేన బోధిసత్త్వేన దానం దాతవ్యం. న రూపశబ్దగంధర సస్పర్శధర్మప్రతిష్ఠితేన దానం దాతవ్యమ్.

అపి తు ఖలు పునః సుభూతే బోధిసత్త్వేన ఏవంరూపో దానపరిత్యాగః కర్తవ్యః సర్వసత్త్వానామర్థాయ. తత్కస్య హేతోః? యా చైషా సుభూతే సత్త్వసంజ్ఞా, సైవ అసంజ్ఞా. య ఏవం తే సర్వసత్త్వాస్తథాగతేన భాషితాస్త ఏవ అసత్త్వాః. తత్కస్య హేతోః? భూతవాదీ సుభూతే తథాగతః, సత్యవాదీ తథావాదీ అనన్యథావాదీ తథాగతః. న వితథవాదీ తథాగతః.

అపి తు ఖలు పునః సుభూతే యస్తథాగతేన ధర్మోఽభిసంబుద్ధో దేశితో నిధ్యాతో, న తత్ర సత్యం న మృషా. తద్యథాపి నామ సుభూతే పురుషోఽన్ధకార ప్రవిష్టో న కించిదపి పశ్యేత్, ఏవం వస్తుపతితో బోధిసత్త్వో ద్రష్టవ్యో యో వస్తుపతితో దానం పరిత్యజతి. తద్యథాపి నామ సుభూతే చక్షుష్మాన్ పురుషః ప్రభాతాయాం రాత్రౌ సూర్యేఽభ్యుద్గతే నానావిధాని రూపాణి పశ్యేత్, ఏవమవస్తుపతితో బోధిసత్త్వో ద్రష్టవ్యో యోఽవస్తుపతితో దానం పరిత్యజతి.

అపి తు ఖలు పునః సుభూతే యే కులపుత్రా వా కులదుహితరో వా ఇమం ధర్మపర్యాయముద్గ్రహీష్యంతి ధారయిష్యంతి వాచయిష్యంతి పర్యవాప్స్యంతి, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయిష్యంతి, జ్ఞాతాస్తే సుభూతే తథాగతేన బుద్ధజ్ఞానేన, దృష్టాస్తే సుభూతే తథాగతేన బుద్ధచక్షుషా, బుద్ధాస్తే తథాగతేన. సర్వే తే సుభూతే సత్త్వా అప్రమేయమసంఖ్యేయం పుణ్యస్కంధం ప్రసవిష్యంతి ప్రతిగ్రహీష్యంతి.

అనువాదం

ధర్మవేగం సుభూతిని కదిలించి వేసింది. కన్నుల నుండి ఆనందబాష్పాలు రాలినాయి. కన్నీళ్లను తుడుచుకొని "ఆశ్చర్యము భగవాన్, పరమాశ్చర్యము సుగతా, అగ్రయానికుల కొరకు

శ్రేష్ఠయానికుల కొరకు తథాగతులవారు భాషించిన ఈ ధర్మపర్యాయము వలన నాలో జ్ఞానము ఉత్పన్నమయినది. ఇంతకు పూర్వము నేను ఇటువంటి ధర్మపర్యాయమును ఎప్పుడూ వినలేదు. ఈ సూత్రమును విని ఏ బోధిసత్త్వులు భూతసంజ్ఞను (true perception) కలిగించుకొనుదురో అట్టివారు అదృష్టవంతులే అగుదురు. ఎందులకనగా ఈ భూతసంజ్ఞ ఏదియో అది వాస్తవమునకు అభూతసంజ్ఞ. కనుకనే తథాగతులవారు భూతసంజ్ఞ భూతసంజ్ఞ అని పలుకుచున్నారు.

భగవాన్, ఈ ధర్మపర్యాయమును అంగీకరించడము స్వీకరించడము నాకు కష్టము కాదు. కానీ భవిష్యత్తులో రాబోవు కాలములో చివరిదైన ఐదవ ఐదువందల సంవత్సరముల కాలములో సద్ధర్మము లోపించిపోయిన ఆ కాలములో ఎవరయితే ఈ ధర్మపర్యాయమును గ్రహింతురో, ధారణ చేయుదురో , వచింతురో, అధ్యయనము చేయుదురో , ఇతరులకు వివరముగా తెలియజెప్పుదురో వారు మిక్కిలి అదృష్టవంతులనియే చెప్పవలెను. భగవాన్, వారికి ఆత్మసంజ్ఞ కలుగదు. సత్త్వసంజ్ఞ జీవసంజ్ఞ పుద్గలసంజ్ఞ కలుగదు. వారికి సంజ్ఞయూ కలుగదు అసంజ్ఞయూ కలుగదు. ఎందులకనగా, ఏది ఆత్మసంజ్ఞయో అది అసంజ్ఞ. ఏది సత్త్వసంజ్ఞయో జీవసంజ్ఞయో పుద్గలసంజ్ఞయో అది అసంజ్ఞ. ఎందులకనగా, అన్ని సంజ్ఞలు వదిలించుకొనినవారుకదా తథాగతులు బుద్ధులు భగవంతులు.

భగవానుడు:- సుభూతీ, నీవు నిజమునే పలికితివి. రాబోవు

కాలములో ఎవరయితే ఈ సూత్రమును విని భయపడరో భీతిచెందరో జడుసుకొనరో వారు పరమాశ్చర్య సమన్వాగతులు ఎందులకనగా తథాగతుడు చెప్పినది పరమపారమిత. అపారమిత కనుక పరమపారమిత. ఈ పరమపారమితనే అసంఖ్యాకులైన బుద్ధులు కూడా భాషింతురు. కనుకనే పరమపారమిత అనబడుచున్నది.

సుభూతీ, మరియూ తథాగతుని క్షాంతిపారమిత ఏదియో అది అపారమిత. ఎందులకనగా, పూర్వము నేను క్షాంతివాదిగా ఉన్నప్పుడు కళింగరాజు నా అంగప్రత్యంగములను ఖండించినపుడు నాలో ఆత్మసంజ్ఞగానీ సత్త్వసంజ్ఞగానీ జీవసంజ్ఞగానీ పుద్గలసంజ్ఞగానీ ఏ సంజ్ఞగానీ అసంజ్ఞగానీ కలుగలేదు. ఎందులకనగా, ఆ సమయములో నాలో ఆత్మసంజ్ఞ తలెత్తియుండినచో వెనువెంటనే వ్యాపాదసంజ్ఞయూ కలిగియుండెడిది. సత్త్వసంజ్ఞగానీ జీవసంజ్ఞగానీ పుద్గలసంజ్ఞగానీ తలెత్తియుండినచో వెనువెంటనే వ్యాపాదసంజ్ఞయూ (perception of ill-will) కలిగియుండెడిది. ఎందులకనగా, గతించిన అసంఖ్యేయ కల్పములలో నేను ఐదువందలసార్లు క్షాంతివాది యనెడి ఋషిగా ఉండినాను. ఏ జన్మలోనూ నాలో ఆత్మసంజ్ఞ కలుగలేదు. సత్త్వసంజ్ఞ జీవసంజ్ఞ పుద్గలసంజ్ఞ కలుగలేదు. కనుక సుభూతీ, మహాసత్త్వుడయిన బోధిసత్త్వుడు అన్ని సంజ్ఞలను వదలివేసి అనుత్తర సమ్యక్ సంబోధియందు చిత్తమును ఉంచవలెను. చిత్తము రూప ప్రతిష్ఠితము కారాదు. శబ్ద గంధ రస స్ప్రష్టవ్య ప్రతిష్ఠితము కారాదు.

ధర్మ(mind-objects) ప్రతిష్ఠితము కారాదు. ధర్మప్రతిష్ఠితమూ కారాదు. అధర్మ ప్రతిష్ఠితమూ కారాదు. దేనియందును ప్రతిష్ఠితము కారాదు. ఎందులకనగా, ఏది ప్రతిష్ఠితమో అది అప్రతిష్ఠితము. కనుకనే తథాగతుడు భాషించుచున్నాడు-" బోధిసత్త్వుడు అప్రతిష్ఠితుడై దానము చేయవలెను. రూప శబ్ద గంధ రస స్పర్శ ధర్మ ప్రతిష్ఠితుడై దానము చేయరాదు."

సుభూతీ, బోధిసత్త్వుడు అప్రతిష్ఠితుడై దానమును సర్వ సత్త్వుల హితము కొరకు చేయవలెను. ఎందులకనగా, ఏది సత్త్వసంజ్ఞయో అది అసత్త్వసంజ్ఞ. సర్వసత్త్వులు అని తథాగతుడు అసత్త్వులనే భాషించినాడు. ఎందులకనగా, సుభూతీ తథాగతుడు భూతవాది, సత్యవాది, తథావాది, అనన్యథావాది (యథార్థవాది). తథాగతుడు వితథవాది కాడు.

సుభూతీ, తథాగతుడు అభిసంబోధి ద్వారా తెలుసుకొనినది బోధించినది, ధ్యానించినది అయిన ధర్మములో సత్యము లేదు, అసత్యము లేదు. అంధకారములో ప్రవేశించిన మనుష్యుడు ఏదియునూ చూడలేడు కదా! అటులనే వస్తుపతితుడయిన బోధిసత్త్వుడునూ. వస్తుపతితుడై దానము చేయువాడునూ. సూర్యుడు ఉదయించి వెలుగు నిండినపుడు కన్నులు కలవాడు నానావిధములయిన రూపములను చూడగలుగును కదా! అటులనే వస్తుపతితుడు కానట్టి బోధిసత్త్వుడునూ. వస్తుపతితుడు కాకుండా దానము చేయువాడునూ.

మరియూ సుభూతీ, ఏ కులపుత్రులుగానీ కులదుహితలు గానీ ఈ ధర్మపర్యాయమును గ్రహింతురో, ధారణ చేయుదురో, వచించుదురో అధ్యయనము చేయుదురో ఇతరులకు వివరముగా తెలియజేయుదురో వారలందరిని తథాగతుడు బుద్ధజ్ఞానముచే తెలుసుకొనినాడు, బుద్ధచక్షువుచే చూచినాడు, వారలందరూ తథాగతునికి బాగుగా తెలియబడినారు. వారందరూ అప్రమేయమైన అసంఖ్యేయమైన పుణ్యస్కంధమును గడించెదరు.

Note:- *అంతా శూన్యతయే అని భావన చేసేవాడు లోకధర్మములలో (లాభం - అలాభం, యశస్సు - అయశస్సు, నింద - ప్రశంస, సుఖము - దుఃఖము) చిక్కుకొనడు. లోకధర్మములను ఊతముగా గైకొనడు. లాభం కలిగినపుడు పొంగిపోడు. నష్టం కలిగినపుడు కుంగిపోడు. యశస్సు (fame) వల్ల విస్మయం (proud) చెందడు. అయశస్సు వల్ల సంకోచం (depress) పాలవడు. నిందవల్ల పరితాపం చెందడు. ప్రశంస వల్ల పరవశించిపోడు. సుఖం వల్ల రక్తుడయిపోడు. దుఃఖం వల్ల విరక్తుడయిపోడు. ఈ విధముగా లోకధర్మముల వలలో చిక్కుకోనివాడే శూన్యతను తెలిసినవాడు. శూన్యతను తెలిసినవాడు దేనియందునూ రాగమును గానీ (liking) విరాగమును గానీ (disliking) కలిగియుండడు. దేనియందు రాగము ఉత్పన్నమయినదో దానిని శూన్యముగానే తెలుసుకొనును, శూన్యముగానే చూచును. దేనియందైననూ రాగము (liking) లేదా విరాగము (disliking) ఉన్నచో అట్టివాడు శూన్యతను తెలియనివాడి క్రింద లెక్క. ఇతరులతో విగ్రహం (quarrel) వివాదం (dispute) చేసేవాడికి కూడా శూన్యత అంటే ఏమిటో తెలియదు. శూన్యత తెలిసినవాడు విగ్రహాన్ని వివాదాన్ని కూడా శూన్యతగానే చూస్తూ చిత్తశాంతిని రక్షించుకొంటాడు.*

-ఆర్య ధర్మ సంగీతి సూత్రం

15. అచింత్యం

యశ్చ ఖలు పునః సుభూతే స్త్రీ వా పురుషో వా పూర్వాహ్ణ కాలసమయే గంగానదీవాలుకాసమానాత్మభావాన్ పరిత్యజేత్, ఏవం మధ్యాహ్న కాలసమయే గంగానదివాలుకాసమానాత్మభావాన్ పరిత్యజేత్, సాయాహ్ణకాల సమయే గంగానదీవాలుకాసమానాత్మభావాన్ పరిత్యజేత్, అనేన పర్యాయేణ బహూని కల్పకోటినియుతశతసహస్రాణ్యాత్మభావాన్ పరిత్యజేత్, యశ్చేమం ధర్మపర్యాయం శ్రుత్వా న ప్రతిక్షిపేత్, అయమేవ తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయం, కః పునర్వాదో యో లిఖిత్వా ఉద్గృహ్ణీయాద్ధారయే ద్వాచయేత్పర్యవాప్నుయాత్, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయేత్.

అపి తు ఖలు పునః సుభూతే అచింత్యోఽతుల్యోఽయం ధర్మపర్యాయః. అయం చ సుభూతే ధర్మపర్యాయస్తథాగతేన భాషితోఽగ్రయానసంప్రస్థితానాం సత్వానామర్థాయ, శ్రేష్ఠయానసంప్రస్థితానాం సత్వానామర్థాయ. యే ఇమం ధర్మపర్యాయముద్గ్రహీష్యంతి ధారయిష్యంతి వాచయిష్యంతి పర్యవాప్స్యంతి, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయిష్యంతి, జ్ఞాతాస్తే సుభూతే తథాగతేన బుద్ధజ్ఞానేన, దృష్టాస్తే సుభూతే తథాగతేన

బుద్ధచక్షుషా, బుద్ధాస్తే తథాగతేన. సర్వే తే సుభూతే సత్త్వా అప్రమేయేణ పుణ్యస్కంధేన సమన్వాగతా భవిష్యంతి. అచింత్యేనాతుల్యేనాపరిమాణేన పుణ్యస్కంధేన సమన్వాగతా భవిష్యంతి. సర్వే తే సుభూతే సత్త్వాః సమాంశేన బోధిం ధారయిష్యంతి. తత్కస్య హేతోః? న హి శక్యం సుభూతే అయం ధర్మపర్యాయో హీనాధిముక్తికైః సత్త్వైః శ్రోతుమ్, నాత్మదృష్టికైర్న సత్త్వదృష్టికైర్న జీవదృష్టికైర్నపుద్గలదృష్టికైః. నాబోధిసత్త్వ ప్రతిజ్ఞైః సత్త్వైః శక్యమయం ధర్మపర్యాయః శ్రోతుం వా ఉద్గ్రహీతుం వా ధారయితుం వా వాచయితుం వా పర్యవాప్తుం వా నేదం స్థానం విద్యతే.

అపి తు ఖలు పునః సుభూతే యత్ర పృథివీప్రదేశే ఇదం సూత్రం ప్రకాశయిష్యతే, పూజనీయః స పృథివీప్రదేశో భవిష్యతి సదేవమానుషాసురస్య లోకస్య వందనీయః ప్రదక్షిణీయశ్చ స పృథివీప్రదేశో భవిష్యతి, చైత్యభూతః స పృథివీప్రదేశో భవిష్యతి.

అనువాదం

భగవానుడు:– సుభూతీ, ఏ స్త్రీగానీ పురుషుడుగానీ గంగానది ఇసుకరేణువుల సంఖ్యకు సమాన సంఖ్యలో ఆత్మభావములను (belongings) పొద్దునవేళ త్యాగము చేయుచు మరల మధ్యాహ్నవేళలోనూ గంగానది ఇసుక రేణువుల సంఖ్యకు సమాన

సంఖ్యలో ఆత్మభావములను త్యాగము చేయుచు మరల అదే సం
ఆత్మభావములను సాయంకాలమున త్యాగము చేయుచు
విధముగా కల్పకోటి నియుతశతసహస్ర సంవత్సరములు త్యాగ
జీవితమును జీవించుచు గడించిన పుణ్యస్కంధము కంటెనూ
ఎక్కువ పుణ్యస్కంధమును ఈ ధర్మపర్యాయమును వినిన
ఎవడయితే ప్రతిక్షేపించడో (not reject it) అట్టివాడు గడించును
పుణ్యము అప్రమేయము, అసంఖ్యేయము. ఇక దీనిని ఎవడ
లిఖించునో గ్రహించునో ధారణ చేయునో వచించునో అధ్యయ
చేయునో ఇతరులకు తెలియజేయునో అట్టి వ్యక్తి గు
ప్రత్యేకముగా చెప్పుట ఎందులకు?

సుభూతీ, ఈ ధర్మపర్యాయము అచింత్యము, అతుల
అగ్రయానికుల కొరకు శ్రేష్ఠయానికుల కొరకు తథాగతుడు
ధర్మపర్యాయమును భాషించినాడు. ఎవరు దీనిని గ్రహిం
ధారణ చేయుదురో వచియింతురో అధ్యయనము చేయు
ఇతరులకు తెలియజెప్పుదురో వారినందరిని తథాగత
బుద్ధజ్ఞానముచే తెలుసుకొనినాడు, బుద్ధచక్షువుచే చూచిన
వారినందరిని తథాగతుడు చక్కగా తెలుసుకొనినాడు. వారం
అప్రమేయమైన పుణ్యస్కంధమును కలిగినవారగుద
అచింత్యమయిన అతుల్యమయిన అమాప్యమయిన (measur
అపరిణామమయిన పుణ్యస్కంధము కలవారగుదురు. వారం
బోధిని సమానముగా పొందుదురు. ఎందులకనగా

ధర్మపర్యాయమును హీనాధిముక్తులు (beings of inferior resolve) వినుటకు శక్తులు కారు. ఆత్మదృష్టికులు సత్త్వదృష్టికులు జీవదృష్టికులు పుద్గలదృష్టికులు వినుటకు శక్తులు కారు. బోధిసత్త్వప్రతిజ్ఞ లేనివారలు కూడా ఈ ధర్మపర్యాయమును వినుటకు గ్రహించుటకు ధారణ చేయుటకు వచించుటకు అధ్యయనము చేయుటకు శక్తులు కారు. అది అసంభవము.

మరియూ సుభూతీ, ఏ పృథివీ ప్రదేశములో ఈ సూత్రము ప్రకటమగునో అది పూజనీయ ప్రదేశమగును. దేవతలు మనుష్యులు అసురులతో కూడిన ఈ సమస్త లోకమునకు వందనీయము ప్రదక్షిణీయము అగును. ఆ పృథివీప్రదేశము చైత్యసమానమగును.

He who clings to the Void
And neglects Compassion,
Does not reach the highest stage,
But he who practises only Compassion
Does not gain release from toils of existence.
He, however, who is strong in practice of both,
Remains neither in Samsara nor in Nirvana.

- *SARAHA*

16. కల్పములు

అపి తు యే తే సుభూతే కులపుత్రా వా కులదుహితరో వా ఇమానేవంరూపాన్ సూత్రాంతానుద్గ్రహీష్యంతి ధారయిష్యంతి వాచయిష్యంతి పర్యవాప్స్యంతి, యోనిశశ్చ మనసికరిష్యంతి, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయిష్యంతి, తే పరిభూతా భవిష్యంతి, సుపరిభూతాశ్చ భవిష్యంతి. తత్కస్య హేతోః? యాని చ తేషాం సుభూతే సత్త్వానాం పౌర్వజన్మికాన్యశుభాని కర్మాణి కృతాన్యపాయసంవర్తనీయాని, దృష్ట ఏవ ధర్మే పరిభూతతయా తాని పౌర్వజన్మికాన్యశుభాని కర్మాణి క్షపయిష్యంతి, బుద్ధబోధిం చానుప్రాప్స్యంతి. తత్కస్య హేతోః? అభిజానామ్యహం సుభూతే అతీతేఽధ్వన్యసంఖ్యేయైః కల్పైరసంఖ్యేయతరైర్దీపంకరస్య తథాగత స్యార్హతః సమ్యక్సంబుద్ధస్య పరేణ పరతరేణ చతురశీతి బుద్ధకోటినియుతశతసహస్రాణ్యభూవన్ యే మయారాగితాః, ఆరాగ్య న విరాగితాః. యచ్చ మయా సుభూతే తే బుద్ధా భగవంత ఆరాగితాః, ఆరాగ్య న విరాగితాః, యచ్చ పశ్చిమే కాలే పశ్చిమే సమమే పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవిప్రలోపకాలే వర్తమానే ఇమానేవంరూపాన్ సూత్రాంతానుద్గ్రహీష్యంతి ధారయిష్యంతి వాచయిష్యంతి పర్యవాప్స్యంతి, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశ

యిష్యంతి, అస్య ఖలు పునః సుభూతే పుణ్యస్కంధ స్యాంతికాదసౌ పౌర్వకః పుణ్యస్కంధః శతతమీమపి కలాం నోపైతి, సహస్రతమీమపి శతసహస్రతమీమపి కోటితమీమపి కోటిశతతమీమపి కోటిశతసహస్రతమీమపి కోటినియుతశతసహస్రతమీమపి. సంఖ్యామపి కలామపి గణనామపి ఉపమామపి ఉపనిషదమపి యావదౌపమ్యమపి న క్షమతే.

సచేత్పునః సుభూతే తేషాం కులపుత్రాణాం కులదుహితౄణాం వా అహం పుణ్యస్కంధం భాషయేయం, యావత్తే కులపుత్రా వా కులదుహితరో వా తస్మిన్ సమయే పుణ్యస్కంధం ప్రసవిష్యంతి, ప్రతిగ్రహీష్యంతి, ఉన్మాదం సత్త్వా అనుప్రాప్నుయుశ్చిత్తవిక్షేపం వా గచ్ఛేయుః. అపి తు ఖలు పునః సుభూతే అచింత్యోఽయం ధర్మపర్యాయస్తథాగతేన భాషితః. అస్య అచింత్య ఏవ విపాకః ప్రతికాంక్షితవ్యః.

అనువాదం

సుభూతీ, ఏ కులపుత్రులుగానీ కులదుహితలుగానీ ఈ సూత్రమును గ్రహింతురో ధారణ చేయుదురో వచియింతురో అధ్యయనము చేయుదురో యోనిశ మనసికారముతో (proper attention) చింతన చేయుదురో ఇతరులకు తెలియజెప్పుదురో అట్టివారు పరిభూతులు (humbled) సుపరిభూతులు (well humbled) అగుదురు. ఎందులకనగా, వారు పూర్వజన్మలలో చేసుకొన్నట్టి

అశుభకర్మలను, అధోగతికి నెట్టగల ఆ కర్మలను ఈ పరిభూతత (humiliation)ద్వారా వర్తమాన జన్మమునందే పూర్తిగా తుడిచిపెట్టగలరు. బుద్ధబోధిని పొందగలరు. ఎందులకనగా, అతీత కాలములో దీపంకర తథాగతుని కంటె పూర్వము అసంఖ్యేయ కల్పములకు పూర్వము అసంఖ్యేయతర కల్పములకు పూర్వము నుండియే నేను సాధన మార్గములో పయనించుచు నా సుదీర్ఘ ప్రయాణములో చతురశీతి బుద్ధ కోటి నియుత శత సహస్ర బుద్ధులను ఆరాధించాను. ఎన్నడూ విరాగితుడను (estranged from them) కాలేదు. ఈ విధముగా నేను గడించిన అంతటి పుణ్యస్కంధము రాబోవు కాలములోనివారు గడించబోయెడి పుణ్యస్కంధముతో పోల్చుకొనినచో అసలు పోలికకు నిలబడజాలదు. చివరి ఐదవదియైన ఐదువందల ఏండ్ల కాలములో సద్ధర్మము లోపించిన ఆ కాలములో ఎవరయితే ఈ సూత్రమును గ్రహింతురో ధారణ చేయుదురో వచియింతురో అధ్యయనము చేయుదురో ఇతరులకు తెలియజేయుదురో అట్టివారు పొందబోయెడి పుణ్యస్కంధములో నూరవ భాగము కూడా కాదు నేను గడించినది. వెయ్యవ భాగము కూడా కాదు. లక్షవ భాగము కూడా కాదు. కోటియవ భాగము కూడా కాదు. వందకోటియవ భాగము కూడా కాదు. వేయి కోటియవ భాగము కూడా కాదు. లక్షకోటియవ భాగము కూడా కాదు. కోటి నియుత శత సహస్రతమ భాగము కూడా కాదు (1,00,000 millionth part). పోలిక విషయముగా నా

గణనకు (counting), ఉపమకు (comparison), ఉపనిషదమునకు (resemblance) నిలువజాలదు.

సుభూతీ, నేను గనుక ఆ కులపుత్రులు, కులదుహితలు గడించబోవు పుణ్యస్కంధ పరిమాణమును గురించి ఇంకనూ ఎక్కువ భాషించినచో ఇక్కడ వినువారల చిత్తములు ఉన్మాదములగును లేదా విక్షేపములగును. సుభూతీ, ఈ ధర్మపర్యాయము అచింత్యమని తథాగతుడు భాషించినాడు. కనుక దీని పఠన ఫలము కూడా అచింత్యమే అగును.

Wherever the Buddha's teachings have been received, either in cities or countrysides, people would gain inconceivable benefits. The land and people would be enveloped in peace. The sun and moon will shine clear and bright. Wind and rain would appear accordingly, and there will be no disasters. Nations would be prosperous and there would be no use for soldiers or weapons. People would abide by morality and accord with laws. They would be courteous and humble, and everyone would be content without injustice. There would be no thefts or violence. The strong would not dominate the weak and everyone would be settled at their proper place in society.

-The Sutra of Amitabha's Purity, Equality, and Understanding

17. మహాసత్త్వుడు

అథ ఖల్వాయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-కథం భగవన్ బోధిసత్త్వయానసంప్రస్థితేన స్థాతవ్యం, కథం ప్రతిపత్తవ్యం, కథం చిత్తం ప్రగ్రహీతవ్యమ్? భగవానాహ-ఇహ సుభూతే బోధిసత్త్వయాన సంప్రస్థితేన ఏవం చిత్తముత్పాదయితవ్యమ్-సర్వే సత్త్వా మయా అను పధిశేషే నిర్వాణధాతౌ పరినిర్వాపయితవ్యాః. ఏవం చ సత్త్వాన్ పరినిర్వాప్య న కశ్చిత్సత్త్వః పరినిర్వాపితో భవతి. తత్కస్య హేతోః? సచేత్సుభూతే బోధిసత్త్వస్య సత్త్వసంజ్ఞా ప్రవర్తేత, న స బోధిసత్త్వ ఇతి వక్తవ్యః. జీవసంజ్ఞా వా యావత్పుద్గలసంజ్ఞా వా ప్రవర్తేత న స బోధిసత్త్వ ఇతి వక్తవ్యః. తత్కస్య హేతోః? నాస్తి సుభూతే స కశ్చిద్ధర్మో యో బోధిసత్త్వయానసంప్రస్థితో నామ.

తత్కిం మన్యసే సుభూతే అస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేన దీపంకరస్య తథాగతస్యాంతికాదనుత్తరాం సమ్యక్సంబోధిమభి సంబుద్ధః? ఏవముక్తే ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-యథాహం భగవన్ భగవతో భాషితస్యార్థమాజానామి, నాస్తి స భగవన్ కశ్చిద్ధర్మో యస్తథాగతేన దీపంకరస్య తథాగతస్యార్హతః సమ్యక్సంబుద్ధస్యాంతికాదనుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధః. ఏవముక్తే భగవానాయుష్మంతం సుభూతిమేతదవోచత్-

ఏవమేతత్సుభూతే ఏవమేతత్. నాస్తి సుభూతే స కశ్చిద్ధర్మో యస్తథాగతేన దీపంకరస్య తథాగతస్యార్హతః సమ్యక్సంబుద్ధ స్యాంతికాదనుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధః. సచేత్పునః సుభూతే కశ్చిద్ధర్మస్తథాగతేనాభిసంబుద్ధో ఽభవిష్యత్, న మాం దీపంకరస్తథాగతో వ్యాకరిష్యత్-భవిష్యసి త్వం మాణవ అనాగతేఽధ్వని శాక్యమునిర్నామ తథాగతోఽర్హన్ సమ్యక్సంబుద్ధ ఇతి. యస్మాత్తర్హి సుభూతే తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన నాస్తి స కశ్చిద్ధర్మో యోఽనుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధః తస్మాదహం దీపంకరేణ తథాగతేన వ్యాకృతః - భవిష్యసి త్వం మాణవ అనాగతేఽధ్వని శాక్యమునిర్నామ తథాగతోఽర్హన్ సమ్యక్సంబుద్ధః. తత్కస్య హేతోః? తథాగత ఇతి సుభూతే భూతతథతాయా ఏతదధివచనమ్. యః కశ్చిత్సుభూతే ఏవం వదేత్-తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన అనుత్తరా సమ్యక్సంబోధి రభిసంబుద్ధేతి, స వితథం వదేత్. అభ్యాచక్షీత మాం స సుభూతే అసతోద్గృహీతేన. తత్కస్య హేతోః? నాస్తి సుభూతే స కశ్చిద్ధర్మో యస్తథాగతేన అనుత్తరాం సమ్యక్సంబోధిరభిసంబుద్ధః. యశ్చ సుభూతే, తథాగతేన ధర్మోఽభిసంబుద్ధో దేశితో వా తత్ర న సత్యం న మృషా. తస్మాత్తథాగతో భాషతే-సర్వధర్మా బుద్ధధర్మా ఇతి. తత్కస్య హేతోః? సర్వధర్మా ఇతి సుభూతే అధర్మాస్తథాగతేన భాషితాః తస్మాదుచ్యంతే సర్వధర్మా బుద్ధధర్మా ఇతి.

తద్యథాపి నామ సుభూతే పురుషో భవేదుపేతకాయో మహాకాయః? ఆయుష్మాన్ సుభూతిరాహ యోఽసౌ భగవంస్తథాగతేన పురుషో భాషిత ఉపేతకాయో మహాకాయ ఇతి, అకాయః స భగవంస్తథాగతేన భాషితః. తేనోచ్యతే ఉపేతకాయో మహాకాయ ఇతి.

భగవానాహ-ఏవమేతత్సుభూతే యో బోధిసత్త్వ ఏవం వదేత్-అహం సత్త్వాన్ పరినిర్వాపయిష్యామీతి, న స బోధిసత్త్వ ఇతి వక్తవ్యః. తత్కస్య హేతోః? అస్తి సుభూతే స కశ్చిద్ధర్మో యో బోధిసత్త్వో నామ? సుభూతిరాహ-నో హీదం భగవన్. నాస్తి స కశ్చిద్ధర్మో యో బోధిసత్త్వో నామ. భగవానాహ-సత్త్వాః సత్త్వా ఇతి సుభూతే అసత్త్వాస్తే తథాగతేన భాషితాః, తేనోచ్యంతే సత్త్వా ఇతి. తస్మాత్తథాగతో భాషతే-నిరాత్మానః సర్వధర్మా నిస్సత్త్వాః నిర్జీవా నిష్పుద్గలాః సర్వధర్మా ఇతి.

యః సుభూతే బోధిసత్త్వ ఏవం వదేత్-అహం క్షేత్రవ్యూహాన్నిష్పాదయిష్యామీతి, సోఽపి తథైవ వక్తవ్యః. తత్కస్య హేతోః? క్షేత్రవ్యూహాః క్షేత్రవ్యూహా ఇతి సుభూతే అవ్యూహాస్తే తథాగతేన భాషితాః. తేనోచ్యంతే క్షేత్రవ్యూహా ఇతి.

యః సుభూతే బోధిసత్త్వో నిరాత్మానో ధర్మా నిరాత్మానో ధర్మా ఇత్యధిముచ్యతే స తథాగతేనార్హతా సమ్యక్సంబుద్ధేన బోధిసత్త్వో మహాసత్త్వ ఇత్యాఖ్యాతః.

అనువాదం

సుభూతి:- భగవాన్, బోధిసత్త్వయానములో ప్రయాణించువాడు ఎట్లు స్థిరుడై ఉండవలెను? ఎట్లు పురోగమించవలెను? చిత్తమును ఎట్లు అదుపు చేయువలెను?

భగవానుడు:- బోధిసత్త్వయానములో ప్రయాణించువాడు ఈ విధమైన సంకల్పము కలిగి యుండవలెను: "సకల సత్త్వులను నేను నిరుపధిశేష నిర్వాణ ధాతువునకు చేర్పించవలెను. నిర్వాణములో సత్త్వులను చేర్పించినప్పటికీ ఏ సత్త్వుడూ నిర్వాణములో చేర్పించబడనివాడే అగును!" ఎందులకనగా, బోధిసత్త్వునిలో సత్త్వసంజ్ఞ తలెత్తినచో ఇక అతడు బోధిసత్త్వుడనబడడు. జీవసంజ్ఞగానీ పుద్గలసంజ్ఞగానీ తలెత్తినచో ఇక అతడు బోధిసత్త్వుడనబడడు.

సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? సమ్యక్ సంబోధిని పొందుట కొరకు నేను దీపంకర తథాగతుని నుండి గ్రహించిన ధర్మము ఏదియైననూ ఉన్నదా?

సుభూతి:- భగవానులవారు భాషించినది నాకు అర్థమయినది. దీపంకర తథాగతునినుండి భగవానులు గ్రహించిన ధర్మము ఏదియూ లేదు.

భగవానుడు:- అవును సుభూతీ అవును. దీపంకర తథాగతుని నుండి సమ్యక్ సంబోధి పొందుట కొరకు నేను గ్రహించిన ధర్మము

ఏదియూ లేదు. అటుల నేను ఏదియేని గ్రహించియుండిన పక్షములో దీపంకర తథాగతుడు నన్ను ఉద్దేశించి ఇట్లు వ్యాకరించియుండడు. "మాణవకా, నీవు భవిష్యత్తులో శాక్యముని పేరున తథాగతుడవు అర్హతుడవు సమ్యక్ సంబుద్ధుడవు అగుదువు". ఎందులకనగా, తథాగత పదము భూతతథతా (true suchness) పదమునకు పర్యాయపదము. "తథాగతుడు, అర్హతుడు అయిన సమ్యక్ సంబుద్ధునిచే అనుత్తర సమ్యక్ సంబోధి సాధింపబడినది" అని ఎవడయిననూ పలికినచో అతడు వితథమునే (అబద్ధమునే) పలికినవాడగును. నన్ను దూషించినవాడే అగును. ఎందులకనగా అనుత్తర సమ్యక్ సంబోధి ద్వారా తథాగతుడు సాక్షాత్కరించుకొనిన ధర్మము ఏదియూ లేదు. తథాగతుడు తెలుసుకొనినది బోధించినది సత్యమూ (true) కాదు, మృషయూ (false) కాదు. కనుకనే "అన్ని ధర్మములు బుద్ధధర్మములు" అని తథాగతుడు భాషించుచున్నాడు. ఎందులకనగా, అధర్మములనే తథాగతుడు సర్వధర్మములు అనుచున్నాడు. కనుకనే అన్ని ధర్మములు బుద్ధధర్మములు అనబడుచున్నవి.

సుభూతీ, కాయుడు, మహాకాయుడైన పురుషుడు . . . .

సుభూతి:- తథాగతులవారు కాయుడు మహాకాయుడు అని పలుకుచున్నది నిజమునకు అకాయమునే (no-body). కనుకనే అది ఉపేతకాయము (endowed with body), మహాకాయము (huge body) అనబడుచున్నది.

భగవానుడు:- సుభూతీ, "నేను సత్త్వులను నిర్వాణమునకు చేర్పించెదను" అని ఏ బోధిసత్త్వుడయిననూ పలికినచో అతడు బోధిసత్త్వుడు కాడు. ఎందులకనగా, బోధిసత్త్వుడు అను ధర్మము ఏదియైననూ ఉన్నదా?

సుభూతి:- లేదు భగవాన్. బోధిసత్త్వుడనెడి ధర్మము ఏదియూ లేదు.

భగవానుడు:- సత్త్వులు సత్త్వులు అని తథాగతుడు అసత్త్వులనే భాషించుచున్నాడు. కనుకనే సత్త్వములు అనబడుచున్నవి. కనుకనే తథాగతుడు "సర్వధర్మములు నిరాత్మమములు, నిస్సత్త్వములు, నిర్జీవులు, నిష్పుద్గలులు" అనుచున్నాడు.

సుభూతీ, ఏ బోధిసత్త్వుడయిననూ "నేను క్షేత్రవ్యూహములను నిష్పాదించెదను" అని పలికినచో అతడు బోధిసత్త్వుడు కాడు. ఎందులకనగా, క్షేత్రవ్యూహములు క్షేత్రవ్యూహములు అని తథాగతుడు అవ్యూహములనే భాషించినాడు. కనుకనే క్షేత్రవ్యూహములు అనబడుచున్నవి.

సుభూతీ, ఏ బోధిసత్త్వుడు "సర్వధర్మములు నిరాత్మానములు, నిరాత్మానములు సర్వధర్మములు" అని గాఢముగా భావించునో అట్టి బోధిసత్త్వుడిని తథాగతుడు మహాసత్త్వుడని చెప్పినాడు.

18. పంచచక్షువులు

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే-సంవిద్యతే తథాగతాస్య మాంసచక్షుః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, సంవిద్యతే తథాగతస్య మాంసచక్షుః. భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే సంవిద్యతే తథాగతస్య దివ్యం చక్షుః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, సంవిద్యతే తథాగతస్య దివ్యం చక్షుః. భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే సంవిద్యతే తథాగతస్య ప్రజ్ఞాచక్షుః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, సంవిద్యతే, తథాగతస్య ప్రజ్ఞాచక్షుః. భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే సంవిద్యతే తథాగతస్య ధర్మచక్షుః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, సంవిద్యతే తథాగతస్య ధర్మచక్షుః. భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే సంవిద్యతే తథాగతస్య బుద్ధచక్షుః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, సంవిద్యతే తథాగతస్య బుద్ధచక్షుః.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే యావంత్యో గంగాయాం మహానద్యాం వాలుకాః, అపి ను తా వాలుకాస్తథాగతేన భాషితాః? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, ఏవమేతత్ సుగత-భాషితాస్తథాగతేన వాలుకాః. భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే యావత్యో గంగాయాం మహానద్యాం వాలుకాః, తావత్య ఏవ గంగానద్యో భవేయుః, తాసు యా వాలుకాః, తావంతశ్చ లోకధాతవో భవేయుః, కచ్చిద్బహవస్తే లోకధాతవో భవేయుః? సుభూతిరాహ-

ఏవమేతద్భగవన్, ఏవమేతత్ సుగత, బహవస్తే లోకధాతవో భవేయుః. భగవానాహ-యావంతః సుభూతే తేషు లోకధాతుషు సత్త్వాః, తేషామహం నానాభావాం చిత్తధారాం ప్రజానామి. తత్కస్య హేతోః? చిత్తధారా చిత్తధారేతి సుభూతే అధారైషా తథాగతేన భాషితా, తేనోచ్యతే చిత్తధారేతి. తత్కస్య హేతోః? అతీతం సుభూతే చిత్తం నోపలభ్యతే. అనాగతం చిత్తం నోపలభ్యతే. ప్రత్యుత్పన్నం చిత్తం నోపలభ్యతే.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతునికి మాంసచక్షువు కలదా?

సుభూతి:- తథాగతునికి మాంసచక్షువు ఉన్నది.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతునికి దివ్యచక్షువు ఉన్నదా?

సుభూతి:- ఉన్నది భగవాన్.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతునికి ప్రజ్ఞాచక్షువు ఉన్నదా?

సుభూతి:- ఉన్నది భగవాన్.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతునికి ధర్మచక్షువు ఉన్నదా?

సుభూతి:– ఉన్నది భగవాన్.

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతు బుద్ధచక్షువు ఉన్నదా?

సుభూతి:– తథాగతునికి బుద్ధచక్షువు కలదు.

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? గంగా ఇసుకరేణువుల గురించి తథాగతుడు భాషించినాడా?

సుభూతి:– అవును భగవాన్, అవును సుగతా, గంగా ఇసుకరేణువులను తథాగతుడు భాషించినాడు.

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? గంగా ఇసుక రేణువులు ఎన్ని ఉన్నవియో అన్ని గంగానదులు, ఆ ఆ గంగానదుల ఇసుకరేణువులు ఎన్ని ఉన్నవియో అన్ని లోకధాతువు ఉండినచో వాటి సంఖ్య బహుళమేనా?

సుభూతి:– అవును భగవాన్, అవును సుగతా, లోకధాతువుల సంఖ్య బహుళమే.

భగవానుడు:– సుభూతీ, ఆ అన్ని లోకధాతువులలో సత్త్వు ఎందరున్నారో ఆ అందరి నానా రకముల చిత్తధారలను (manifo trends of thought) నేను ఎరుగుదును. ఎందులకనగా చిత్తధ చిత్తధార అని తథాగతుడు పలుకుచున్నది అధారనే. ఎందులకన అతీత చిత్తము తెలియబడుట లేదు. అనాగత చిత్తమ తెలియబడుట లేదు. వర్తమాన చిత్తమూ తెలియబడుట లేదు.

19. అస్కంధము

తత్కిం మన్యసే సుభూతే యః కశ్చిత్కులపుత్రో వా కులదుహితా వా ఇమం త్రిసాహస్రమహాసాహస్రం లోకధాతుం సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, అపి తు స కులపుత్రో వా కులదుహితా వా తతోనిదానం బహుపుణ్యస్కంధం ప్రసునుయాత్ ? సుభూతిరాహ-బహు భగవన్, బహు సుగత. భగవానాహ-ఏవమేతత్ సుభూతే, ఏవమేతత్. బహు స కులపుత్రో వా కులదుహితా వా తతోనిదానం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్. తత్కస్య హేతోః? పుణ్యస్కంధః పుణ్యస్కంధ ఇతి సుభూతే అస్కంధః స తథాగతేన భాషితః. తేనోచ్యతే పుణ్యస్కంధ ఇతి. సచేత్ పునః సుభూతే పుణ్యస్కంధోఽభవిష్యత్ న తథాగతోఽభాషిష్యత్ పుణ్యస్కంధః పుణ్యస్కంధ ఇతి.

అనువాదం

భగవానుడు:- ఏ కులపుత్రుడుగానీ కులదుహితగానీ ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువును సప్తరత్నములతో నింపి అర్హతులు తథాగతులు అయిన సమ్యక్ సంబుద్ధులకు దానము చేసినచో కలిగెడి పుణ్యస్కంధము బహుళమేనా?

సుభూతీ:- బహుళమే భగవాన్.

భగవానుడు:- అవును సుభూతీ అవును. బహుళమే. ఆ పుణ్యస్కంధము అప్రమేయము (immeasurable), అసంఖ్యేయము (incalculable), ఎందులకనగా, పుణ్యస్కంధము పుణ్యస్కంధము అని తథాగతుడు భాషించుచున్నది అస్కంధమునే. కనుకనే పుణ్యస్కంధము అనబడుచున్నది. స్వభావతః (in it's own being) పుణ్యస్కంధము లేదు కనుకనే తథాగతుడు పుణ్యస్కంధము పుణ్యస్కంధము అనుచున్నాడు.

What the Diamond Sutra is actually delivering is not a systematic treatise, but a series of sledge hammer blows, attacking from this side and that, to try and break through our fundamental delusion. It is not going to make things easy for the logical mind by putting things in a logical form. This Sutra is going to be confusing, irritating, annoying and unsatisfying and perhaps we cannot ask for it to be otherwise. If it were all set forth neatly and clearly, leaving no loose ends, we might be in danger of thinking we had grasped the perfection of wisdom.

-Sangharakshitha

20. శూన్యత

తత్కిం మన్యసే సుభూతే రూపకాయపరినిష్పత్త్యా తథాగతో ద్రష్టవ్యః? సుభూతిరాహ-నో హీదం భగవన్. న రూపకాయపరి నిష్పత్త్యా తథాగతో ద్రష్టవ్యః. తత్కస్య హేతోః? రూపకాయ పరినిష్పత్తిః రూపకాయ పరినిష్పత్తిరితి భగవన్ అపరినిష్పత్తిరేషాం తథాగతేన భాషితా. తేనోచ్యతే రూపకాయపరినిష్పత్తిరితి.

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః? సుభూతిరాహ-నో హీదం భగవన్. న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః. తత్కస్య హేతోః? యైషా భగవన్ లక్షణసంపత్తథాగతేన భాషితా అలక్షణసంపదేషా తథాగతేన భాషితా. తేనోచ్యతే లక్షణసంపదితి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? రూపకాయ పరినిష్పత్తి (accomplishment of divine / celestial body) కలిగినవాడుగా తథాగతుడిని చూడదగునా?

సుభూతి:- చూడరాదు భగవాన్. ఎందులకనగా, రూపకాయ పరినిష్పత్తి రూపకాయ పరినిష్పత్తి అని తథాగతులవారు అపరినిష్పత్తినే

(no-accomplishment) భాషించుచున్నారు. కనుకనే రూపకాయ పరినిష్పత్తి అనబడుచున్నది.

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? లక్షణసంపద కలిగినవాడుగా తథాగతుడిని చూడదగునా?

సుభూతి:- చూడరాదు భగవాన్. ఎందులకనగా, తథాగతుల వారు భాషించిన లక్షణసంపద నిజమునకు అలక్షణ సంపద. కనుకనే లక్షణసంపద అనబడుచున్నది.

As all existence is so empty and transitory,
What can be gained, what can be taken away ?
Who can be honoured, who blamed ?
How can there be joy and sorrow, beloved objects
Or objects of hatred ? And greed, and non-greed,
Seek where you will, you will never find them.

- *SANTIDEVA*

21. సత్త్వులు

భగవానాహ-తత్కిం మన్యసే సుభూతే అపి ను తథాగతస్యైవం భవతి-మయా ధర్మో దేశిత ఇతి? సుభూతిరాహ-నో హీదం భగవన్. న తథాగతస్యైవం భవతి-మయా ధర్మో దేశిత ఇతి. భగవానాహ-యః సుభూతే ఏవం వదేత్-తథాగతేన ధర్మో దేశిత ఇతి, స వితథం వదేత్. అభ్యాచక్షీత మాం స సుభూతే అసతోద్గృహీతేన. తత్కస్య హేతోః? ధర్మదేశనా ధర్మదేశనేతి సుభూతే నాస్తి స కశ్చిద్ధర్మో యో ధర్మదేశనా నామోపలభ్యతే.

ఏవముక్తే ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-అస్తి భగవన్ కేచిత్సత్త్వా భవిష్యంత్యనాగతేऽధ్వని పశ్చిమే కాలే పశ్చిమే సమయే పశ్చిమాయాం పంచశత్యాం సద్ధర్మవిప్రలోపే వర్తమానే, య ఇమానేవంరూపాన్ ధర్మాన్ శ్రుత్వా అభిశ్రద్ధాస్యంతి? భగవానాహ-న తే సుభూతే సత్త్వా నాసత్త్వాః. తత్కస్య హేతోః? సత్త్వాః సత్త్వా ఇతి సుభూతే అసత్త్వాస్తథాగతేన భాషితాః. తేనోచ్యంతే సత్త్వా ఇతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? "నేను ధర్మమును ఉపదేశించితిని" అని తథాగతుడు అనుకొనునా?

సుభూతి:- తథాగతులవారు అటుల అనుకొనరు.

భగవానుడు:- సుభూతీ, "తథాగతుడు ధర్మమును ఉపదేశించెను" అని ఎవడయిననూ పలికినచో వితథమును (false) పలికినవాడే అగును. అసద్గ్రాహముచే(seizing on what is not) అతడు నన్ను అభ్యాచక్షించినవాడగును (misrepresent me). ఎందులకనగా, ధర్మదేశనము, ధర్మదేశనము అనదగిన ధర్మమేదియూ ప్రత్యేకముగా తెలియబడుట లేదు.

సుభూతి:- భగవాన్, భవిష్యత్తులో రాబోవు చివరి ఐదవ ఐదువందల కాలములో సద్ధర్మము లోపించిన ఆ కాలములో ఇటువంటి ధర్మములను విని శ్రద్ధ వహించు సత్త్వులు ఎవరయిననూ ఉందురా?

భగవానుడు:- సుభూతీ, వారలు సత్త్వులు కారు, అసత్త్వులు కారు. ఎందులకనగా సత్త్వులు సత్త్వులు అని అసత్త్వులనే తథాగతుడు భాషించినాడు. కనుకనే సత్త్వులు అనబడుచున్నారు.

22. సంబోధి

తత్కిం మన్యసే సుభూతే-అపి ను అస్తి స కశ్చిద్ధర్మో యస్తథాగతేనానుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధః? ఆయుష్మాన్ సుభూతిరాహ-నో హీదం భగవన్. నాస్తి స భగవన్ కశ్చిద్ధర్మో యస్తథాగతేనానుత్తరాం సమ్యక్సంబోధిమభిసంబుద్ధః. భగవానాహ-ఏవమేతత్సుభూతే, ఏవమేతత్. అణురపి తత్ర ధర్మో న సంవిద్యతే నోపలభ్యతే. తేనోచ్యతే అనుత్తరా సమ్యక్సంబోధిరితి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతుడు అనుత్తర సమ్యక్ సంబోధి ద్వారా తెలుసుకొనిన ధర్మము ఏదియైనను ఉన్నదా?

సుభూతి:- లేదు భగవాన్

భగవానుడు:- అవును సుభూతీ అవును. అణుమాత్రము ధర్మము కూడా కనుక్కోవడము జరుగలేదు, పొందడము జరుగలేదు. కనుకనే అనుత్తరా సమ్యక్ సంబోధి, అనుత్తరా సమ్యక్ సంబోధి అనబడుచున్నది.

23. సమత

అపి తు ఖలు పునః సుభూతే సమః స ధర్మో న తత్ర కించిద్విషమమ్. తేనోచ్యతే అనుత్తరా సమ్యక్సంబోధిరితి. నిరాత్మ త్వేన నిస్సత్త్వేన నిర్జీవత్వేన నిష్పుద్గలత్వేన సమా సా అనుత్తరా సమ్యక్సం బోధిః సర్వైః కుశలైర్ధర్మైరభిసంబుద్ధ్యతే. తత్కస్య హేతోః? కుశలా ధర్మాః కుశలా ధర్మా ఇతి సుభూతే అధర్మాశ్చైవ తే తథా గతేన భాషితాః తేనోచ్యతే కుశలా ధర్మా ఇతి.

అనువాదం

భగవానుడు:– సుభూతీ, మరియు ఆ ధర్మము సమము(self-identical). అందులో విషమము (variance)లేదు. కనుకనే అది అనుత్తరా సమ్యక్ సంబోధి అనబడుచున్నది. నిరాత్మత్వము వలన నిస్సత్త్వము వలన నిర్జీవత్వము వలన నిష్పుద్గలత్వము వలన అనుత్తరా సమ్యక్ సంబోధి సమము అయినది. అన్ని కుశల ధర్మముల ద్వారా అది తెలియబడును. కుశల ధర్మములు కుశల ధర్మములు అని తథాగతుడు అధర్మములనే (no-dharmas) భాషించినాడు. కనుకనే కుశల ధర్మములు అనబడుచున్నవి.

24. మేరువులు

యశ్చ ఖలు పునః సుభూతే స్త్రీ వా పురుషో వా యావంత స్త్రిసాహస్రమహాసాహస్రే లోకధాతౌ సుమేరవః పర్వతరాజానః, తావతోరాశీన్ సప్తానాం రత్నానామభిసంహృత్య తథాగతే భ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, యశ్చ కుల పుత్రో వా కులదుహితా వా ఇతః ప్రజ్ఞాపారమితాయా ధర్మపర్యా యాదంతశశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య పరేభ్యో దేశయేత్, అస్య సుభూతే పుణ్యస్కంధస్య అసౌ పౌర్వకః పుణ్యస్కంధః శతతమీమపి కలాం నోపైతి, యావదుపనిషదమపి న క్షమతే

అనువాదం

భగవానుడు:- సుభూతీ, ఏ పురుషుడుగానీ స్త్రీగానీ ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువులో ఎన్ని మేరు పర్వతము లున్నవియో (వందకోట్ల మేరుపర్వతాలు) అన్ని మేరుపర్వతముల ఎత్తున సప్తరత్నముల రాశులను పోసి ఒకటి చేసి ఆ మొత్తమును తథాగతులు అర్హతులు అయిన సమ్యక్ సంబుద్ధులకు దానము చేసి గడించిన పుణ్యస్కంధము కంటెనూ ఎక్కువ పుణ్యస్కంధమును ఈ ప్రజ్ఞాపారమిత అనెడి ధర్మపర్యాయము నుండి కనీసము నాలుగు

పాదములనయిననూ గ్రహించి ఇతరులకు తెలియజెప్పెడి కులపుత్రుడుగానీ కులదుహితగానీ గడించెదరు. సుభూతీ, ఈ పుణ్యస్కంధముతో పోల్చినచో పైన తెలిపిన పుణ్యస్కంధము నూరవ భాగము కూడా చేయదు ..... ఉపనిషదమునకు (comparison) అసలు తట్టుకొని నిలబడజాలదు.

Just as a grammarian makes
His students read the alphabet
So the Buddha taught his disciples
The doctrines they could forbear
To some, he taught doctrines
To turn away from wickedness,
To some, doctrines for acquiring merit,
To others doctrines based on duality.
To some, he taught doctrines based on non-duality;
To some he taught what is profound and frightening
to the timid,
Having an essence of emptiness and compassion,
The method for achieving enlightenment
- Acharya Nagarjuna

25. ఆత్మగ్రాహం

తత్కిం మన్యసే సుభూతే-అపి ను తథాగతస్యైవం భవతి-మయా సత్త్వాః పరిమోచితా ఇతి. న ఖలు పునః సుభూతే ఏవం ద్రష్టవ్యమ్. తత్కస్య హేతోః? నాస్తి సుభూతే కశ్చిత్సత్త్వో యస్తథాగతేన పరిమోచితః. యది పునః సుభూతే కశ్చిత్సత్త్వోఽభవిష్యద్యస్తథాగతేన పరిమోచితః స్యాత్, స ఏవ తథాగత స్యాత్మగ్రాహోఽభవిష్యత్ సత్త్వగ్రాహో జీవగ్రాహః పుద్గల గ్రాహోఽభవిష్యత్. ఆత్మగ్రాహ ఇతి సుభూతే అగ్రాహ ఏష తథాగతేన భాషితః. స చ బాలపృథగ్జనైరుద్గృహీతః. బాలపృథగ్జనా ఇతి సుభూతే అజనా ఏవ తే తథాగతేన భాషితాః. తేనోచ్యంతే బాలపృథగ్జనా ఇతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? "నావలన సత్త్వులు పరిమోచితులు" అని తథాగతుడు భావించునా? సుభూతీ, ఆ విధముగా భావించరాదు. ఎందులకనగా, తథాగతుని వలన పరిమోచితుడైన సత్త్వుడు ఎవడూ లేడు. తథాగతుని వలన పరిమోచితుడయిన సత్త్వుడు ఎవడైనా ఉండిన పక్షములో అదియే తథాగతునికి ఆత్మగ్రాహము అయియుండెడిది. సత్త్వగ్రాహము,

జీవగ్రాహము, పుద్గలగ్రాహము అయియుండెడిది. ఆత్మగ్రాహము అని తథాగతుడు అగ్రాహమునే (no-seizing) భాషించినాడు. కానీ బాలపృథక్‌జనులు దానిని పట్టుకొని యున్నారు. బాలపృథక్‌జనులు అని తథాగతుడు అజనులనే భాషించినాడు. కనుకనే బాలపృథక్‌జనులు (wordlings/foolish common people) అనబడినారు.

The Perfect Way is only difficult for those who
pick and choose;
Do not like, do not dislike; all will then be clear.
Make a hairbreadth difference, and Heaven and
Earth are set apart;
If you want the truth to stand clear before you,
never be for or against.
The struggle between 'for' and 'against' is the
mind's worst disease;
While the deep meaning is misunderstood,
it is useless to meditate on Rest.

- On Trust in the Heart

26. లక్షణములు

తత్కిం మన్యసే సుభూతే, లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః? సుభూతిరాహ-నో హీదం భగవన్. యథాహం భగవతో భాషితస్యార్థమాజానామి, న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః. భగవానాహ-సాధు సాధు సుభూతే, ఏవమేతత్సుభూతే, ఏవమేతత్యథా వదసి. న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః. తత్కస్య హేతోః? సచేత్పునః సుభూతే లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యోఽభవిష్యత్, రాజాపి చక్రవర్తీ తథాగతోఽభవిష్యత్. తస్మాన్న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః. ఆయుష్మాన్ సుభూతిర్భగవంతమేతదవోచత్-యథాహం భగవతో భాషితస్యార్థమాజానామి, న లక్షణసంపదా తథాగతో ద్రష్టవ్యః.

అథ ఖలు భగవాంస్తస్యాం వేలాయామిమే గాథే అభాషత-

యే మాం రూపేణ చాద్రాక్షుర్యే మాం ఘోషేణ చాన్వగుః
మిథ్యాప్రహాణప్రసృతా న మాం ద్రక్ష్యంతి తే జనాః
ధర్మతో బుద్ధా ద్రష్టవ్యా ధర్మకాయా హి నాయకాః
ధర్మతా చ న విజ్ఞేయా న సా శక్యా విజానితుమ్

అనువాదం

భగవానుడు:– సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? తథాగతుడిని లక్షణసంపద కలవాడుగా చూడవచ్చునా?

సుభూతి:– చూడరాదు భగవాన్. భగవానుడు భాషించినది నాకు అర్థమయిన ప్రకారముగా చెప్పవలసినచో తథాగతులవారిని లక్షణసంపద కలిగినవాడుగా చూడరాదు.

భగవానుడు:– సాధు సాధు(well said well said) సుభూతీ, లక్షణసంపదతో తథాగతుణ్ణి చూడరాదని నీవు నిజమునే పలికితివి. ఎందులకనగా, లక్షణసంపద కలవాడు తథాగతుడు అయిన పక్షములో చక్రవర్తి కూడా తథాగతుడు అయినట్లగును. కనుక లక్షణసంపద కలిగినవాడుగా తథాగతుడు చూడబడరాదు.

సుభూతి:– భగవానులు భాషించినది నాకు అర్థమయిన ప్రకారముగా తథాగతులను లక్షణసంపద కలవారుగా చూడరాదు.

ఆ తరువాత భగవానుడు క్రింది రెండు గాథలను పలికినాడు:

ఎవరు నన్ను ఒక రూపముగా చూచినారో ఎవరు నన్ను శబ్దముల ద్వారా అన్వేషించినారో వారు మిథ్యాప్రయత్నము చేసినవారలే అగుదురు. వారు నన్ను చూడలేరు. ధర్మతగా (true nature of dharmas) బుద్ధులను చూడవలెను. నాయకత్వము ధర్మకాయమునదే. ధర్మత అనునది అవిజ్ఞేయము. కనుక దానిని ఒక విషయముగా (object గా) తెలుసుకొనుట అసంభవము.

27. ప్రతీత్య సముత్పాదం

తత్కిం మన్యసే సుభూతే లక్షణసంపదా తథాగతేన అనుత్తరా సమ్యక్సంబోధిరభిసంబుద్ధా? న ఖలు పునస్తే సుభూతే ఏవం ద్రష్టవ్యమ్. తత్కస్య హేతోః? న హి సుభూతే లక్షణసంపదా తథాగతేన అనుత్తరా సమ్యక్సంబోధిరభిసంబుద్ధా స్యాత్. న ఖలు పునస్తే సుభూతే కశ్చిదేవం వదేత్-బోధిసత్త్వయానసంప్రస్థితైః కస్యచిద్ధర్మస్య వినాశః ప్రజ్ఞప్త ఉచ్ఛేదో వేతి. న ఖలు పునస్తే సుభూతే ఏవం ద్రష్టవ్యమ్. తత్కస్య హేతోః? న బోధిసత్త్వయాన సంప్రస్థితైః కస్యచిద్ధర్మస్య వినాశః ప్రజ్ఞప్తో నోచ్ఛేదః.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, నీవేమనుకొనుచున్నావు? లక్షణ సంపద వలన తథాగతుడు అనుత్తర సమ్యక్ సంబోధిని పొందెనా? సుభూతీ, అటుల చూడరాదు. ఎందులకనగా, లక్షణసంపద వలన నిశ్చయముగా తథాగతునికి అనుత్తర సమ్యక్ సంబోధి కలుగలేదు. సుభూతీ, "బోధిసత్త్వయానికులు ధర్మముల వినాశనమును, ఉచ్ఛేదమును(annihilation) తెలియుచున్నారు" అని ఎవడయిననూ నీముందర పలికినచో అటుల పలుకనీయవద్దు. (ధర్మములను) నీవు ఆ విధముగా చూడరాదు. ఎందులకనగా, ఏ ధర్మము యొక్క వినాశనమునుగానీ ఉచ్ఛేదమునుగానీ బోధిసత్త్వయానికులు అంగీకరించరు.

28. ధర్మక్షాంతి

యశ్చ ఖలు పునః సుభూతే కులపుత్రో వా కులదుహితా వా గంగానదీవాలుకాసమాంల్లోకధాతూన్ సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, యశ్చ బోధిసత్త్వో నిరాత్మకేష్వనుత్పత్తికేషు ధర్మేషు క్షాంతిం ప్రతిలభేత, అయమేవ తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసవేదప్రమేయమసంఖ్యేయమ్. న ఖలు పునః సుభూతే బోధిసత్త్వేన మహాసత్త్వేన పుణ్యస్కంధః పరిగ్రహీతవ్యః. ఆయుష్మాన్ సుభూతిరాహ-నను భగవన్ బోధిసత్త్వేన పుణ్యస్కంధః పరిగ్రహీతవ్యః? భగవానాహ-పరిగ్రహీతవ్యః సుభూతే నోద్గ్రహీతవ్యః. తేనోచ్యతే పరిగ్రహీతవ్య ఇతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, ఏకులపుత్రుడుగానీ కులదుహితగానీ గంగానది ఇసుకరేణువులు ఎన్ని ఉన్నవియో అన్ని లోకధాతువులను సప్తరత్నములతో నింపి తథాగతులు, అర్హతులు అయిన సమ్యక్ సంబుద్ధులకు దానము చేసి సంపాయించెడి పుణ్యస్కంధము కంటెనూ ఏ బోధిసత్త్వుడయితే నిరాత్మకమైన అనుత్పత్తికమైన ధర్మముల ఎడల క్షాంతిని (Patient acquiescence)కలిగియుండునో అతడు అధిక పుణ్యస్కంధమును సంపాదించును. అది

అప్రమేయము, అసంఖ్యేయము. (అయినప్పటికీ) బోధిసత్త్వుడు పుణ్యస్కంధమును గడించరాదు.

సుభూతి:- భగవాన్, బోధిసత్త్వుడు పుణ్యస్కంధమును ఎందులకు గడించరాదు?

భగవానుడు:- గడించవచ్చును కానీ స్వీకరించరాదు. (నేను సంపాయించాను. ఇది నాది అనే వ్యామోహం కూడదు). కనుకనే గడించవలెను అని చెప్పబడినది.

Buddhism is realistic, for it takes a realistic view of life and of the world. It does not falsely pull us into living in a fool's paradise, nor does it frighten and agonize us with all kinds of imaginary fears and guilt-feelings. It calls us exactly and objectively what we are and the world teaching of Gotama, revived and purified, may yet play a large part in the direction of human destiny.

-H.G.Wells

29. తథాగతుడు

అపి తు ఖలు పునః సుభూతే యః కశ్చిదేవం వదేత్-తథాగతో గచ్ఛతి వా ఆగచ్ఛతి వా తిష్ఠతి వా నిషీదతి వా, శయ్యాం వా కల్పయతి, న మే సుభూతే స భాషితస్యార్థమాజానాతి. తత్కస్య హేతోః? తథాగత ఇతి సుభూతే ఉచ్యతే న క్వచిద్గతో న కుతశ్చిదాగతః. తేనోచ్యతే తథాగతోఽర్హన్ సమ్యక్సంబుద్ధ ఇతి.

అనువాదం

భగవానుడు:- "తథాగతుడు పోవుచున్నాడు లేదా వచ్చుచున్నాడు లేదా నిలిచియున్నాడు లేదా కూర్చొనియున్నాడు లేదా పడుకొనియున్నాడు" అని ఎవడయిననూ పలికినచో అతనికి నా బోధనలు అర్థము కాలేదని చెప్పవచ్చును. ఎందులకనగా, తథాగతుడు ఎక్కడికీ వెళ్లినది లేదు, ఎక్కడనుంచి వచ్చినదీ లేదు. కనుకనే తథాగతుడు అర్హతుడు సమ్యక్ సంబుద్ధుడు అనబడుచున్నాడు.

30. పిండగ్రాహము

యశ్చ ఖలు పునః సుభూతే కులపుత్రో వా కులదుహితా వా యావంతి త్రిసాహస్రమహాసాహస్రే లోకధాతౌ పృథివీరజాంసి, తావతాం లోకధాతూనామేవంరూపం మషిం కుర్యాత్ యావ దేవమసంఖ్యేయేన వీర్యేణ తద్యథాపి నామ పరమాణు సంచయః, తత్కిం మన్యసే సుభూతే-అపి ను బహుః స పరమాణుసంచయో భవేత్? సుభూతిరాహ-ఏవమేతద్భగవన్, ఏవమేతత్సుగత. బహుః స పరమాణుసంచయో భవేత్. తత్కస్య హేతోః? సచేద్భగవన్ బహుః పరమాణుసంచయోఽభవిష్యత్, న భగవానవక్ష్యత్-పరమాణుసంచయ ఇతి. తత్కస్య హేతోః? యోఽసౌ భగవన్ పరమాణుసంచయస్తథాగతేన భాషితః అసంచయః స తథాగతేన భాషితః తేనోచ్యతే పరమాణుసంచయ ఇతి. యశ్చ తథాగతేన భాషితస్త్రిసాహస్రమహాసాహస్రో లోకధాతురితి, అధాతుః స తథాగతేన భాషితః. తేనోచ్యతే త్రిసాహస్రమహాసాహస్రో లోకధాతురితి. తత్కస్య హేతోః? సచేద్భగవన్ లోకధాతుర భవిష్యత్, స ఏవ పిండగ్రాహోఽభవిష్యత్.యశ్చైవ పిండగ్రాహస్తథా గతేన భాషితః, అగ్రాహః స తథాగతేన భాషితః. తేనోచ్యతే పిండగ్రాహ ఇతి. భగవానాహ-పిండగ్రాహశ్చైవ సుభూతే అవ్యవ

హారోఽనభిలాప్యః. న స ధర్మో నాధర్మః స చ బాలపృథగ్జనై రుద్గృహీతః.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, ఏ కులపుత్రుడుగానీ కులదుహితగానీ ఈ త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువులో ఎన్ని పృథివీరజస్సులు ఉన్నవియో అన్ని లోకధాతువులను అసంఖ్యేయమైన బలముతో అణువులుగా విడగొట్టినచో ఆ పరమాణు సంచయము బహుళ సంఖ్యయేనా?

సుభూతి:- అవును భగవాన్, అవును సుగతా, ఆ పరమాణు సంచయము బహుళమే. ఎందులకనగా, బహు పరమాణు సంచయము ఉండిన పక్షములో భగవానులు పరమాణు సంచయము అని పలికియుండరు. ఎందులకనగా అసంచయమునే తథాగతులవారు పరమాణు సంచయము అని భాషించుచున్నారు. కనుకనే పరమాణు సంచయము అనబడుచున్నది. మరియు అధాతువునే తథాగతులవారు త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువు అని భాషించుచున్నారు. కనుకనే అది త్రిసాహస్ర మహాసాహస్ర లోకధాతువు అనబడుచున్నది. ఎందులకనగా, లోకధాతువు ఉండిన పక్షములో అదియే పిండగ్రాహము (seizing on a material object) అయియుండెడిది. పిండగ్రాహము అని తథాగతులవారు అగ్రాహమునే భాషించినారు. కనుకనే పిండగ్రాహము అనబడుచున్నది.

భగవానుడు:- సుభూతీ, పిండగ్రాహము అనునది అవ్యవహారము (unspeakable), అనభిలాప్యము (unutterable). అది ధర్మము కాదు. అధర్మము కాదు. అయినప్పటికీ బాలపృథక్‌జనులు (worldlings/ foolish common people) దీనిని గట్టిగా పట్టుకొనియున్నారు.

The Buddha and the Lotus

As the lotus is born in the water
and grows up beneath the water,
Yet remains undefiled by the water,
fragrant and beautiful,
Just so the Buddha is born in the world,
grows up and dwells in the world,
But like the lotus unstained by water,
He is not defiled by the world.

31. ధర్మసంజ్ఞ

తత్కస్య హేతోః? యో హి కశ్చిత్సుభూతే ఏవం వదేత్ ఆత్మదృష్టిస్తథాగతేన భాషితా. సత్త్వదృష్టిర్జీవదృష్టిః పుద్గలదృష్టిస్తథాగతేన భాషితా, అపి ను స సుభూతే సమ్యగ్వదమానో వదేత్? సుభూతిరాహ-నో హీదం భగవాన్, నో హీదం సుగత, న సమ్యగ్వదమానో వదేత్. తత్కస్య హేతోః? యా సా భగవన్ ఆత్మదృష్టిస్తథాగతేన భాషితా, అదృష్టిః సా తథాగతేన భాషితా. తేనోచ్యతే ఆత్మదృష్టిరితి.

భగవానాహ-ఏవం హి సుభూతే బోధిసత్త్వయానసంప్రస్థితేన సర్వధర్మా జ్ఞాతవ్యా ద్రష్టవ్యా అధిమోక్తవ్యాః. తథా చ జ్ఞాతవ్యా ద్రష్టవ్యా అధిమోక్తవ్యాః, యథా న ధర్మసంజ్ఞా ప్రత్యుపస్థామహే. తత్కస్య హేతోః? ధర్మసంజ్ఞా ధర్మసంజ్ఞేతి సుభూతే అసంజ్ఞైషా తథాగతేన భాషితా. తేనోచ్యతే ధర్మసంజ్ఞేతి.

అనువాదం

భగవానుడు:- సుభూతీ, "ఆత్మదృష్టిని తథాగతుడు భాషించినాడు. సత్త్వదృష్టి, జీవదృష్టి, పుద్గలదృష్టి తథాగతుడు భాషించినాడు" అని ఎవడయిననూ పలికినచో అతడు సరిగా పలికినవాడేనా?

సుభూతి:- కాదు భగవాన్. కాదు సుగతా, ఎందులకనగా తథాగతులవారు అదృష్టినే ఆత్మదృష్టియని భాషించినారు. కనుకనే అది ఆత్మదృష్టి యనబడుచున్నది.

భగవానుడు:- సుభూతీ, బోధిసత్త్వయానములో ప్రయాణించుచున్నవాడు సర్వధర్మములను తెలుసుకొనవలెను చూడవలెను, తత్పరుడై యుండవలెను. ధర్మసంజ్ఞ తలెత్తనీయకుండా అధర్మసంజ్ఞ కూడా తలెత్తనీయకుండా వాటిని తెలుసుకొనవలెను, చూడవలెను, తత్పరుడై యుండవలెను. ఎందులకనగా ధర్మసంజ్ఞ ధర్మసంజ్ఞయని తథాగతుడు అసంజ్ఞనే భాషించుచున్నాడు. కనుకనే అది ధర్మసంజ్ఞ యనబడుచున్నది.

In the Bodhisattva ethics, you are concerned not only with not harming others but also restraining your own reluctance to help others. I usually say that the whole of Buddhism can be included in two sentences: "If you are able to, then help others. If not then at least do not harm them". Those are the essence of good ethics.

-Dalai Lama

32. బుద్బుదం

యశ్చ ఖలు పునః సుభూతే బోధిసత్త్వో మహాసత్త్వోఽప్రమే యాన సంఖ్యేయాంల్లోకధాతూన్ సప్తరత్నపరిపూర్ణం కృత్వా తథాగతేభ్యోఽర్హద్భ్యః సమ్యక్సంబుద్ధేభ్యో దానం దద్యాత్, యశ్చ కులపుత్రో వా కులదుహితా వా ఇతః ప్రజ్ఞాపారమితాయా ధర్మపర్యాయాదంతశశ్చతుష్పాదికామపి గాథాముద్గృహ్య ధారయేద్దేశయేద్వాచయేత్ పర్యవాప్నుయాత్, పరేభ్యశ్చ విస్తరేణ సంప్రకాశయేత్ అయమేవ తతోనిదానం బహుతరం పుణ్యస్కంధం ప్రసునుయాదప్రమేయమసంఖ్యేయమ్. కథం చ సంప్రకాశయేత్ ? యథా న ప్రకాశయేత్. తేనోచ్యతే సంప్రకాశయేత్ ఇతి.

తారకా తిమిరం దీపో మాయావశ్యాయ బుద్బుదమ్
స్వప్నం చ విద్యుదభ్రం చ ఏవం ద్రష్టవ్యసంస్కృతమ్

ఇదమవోచద్భగవాన్. ఆత్తమనాః స్థవిరసుభూతిస్తే చ భిక్షుభిక్షుణ్యు పాసకోపాసికాస్తే చ బోధిసత్త్వాః సదేవమానుషాసురగంధర్వశ్చ లోకో భగవతో భాషితమభ్యనందన్నితి.

ఆర్యవజ్రచ్ఛేదికా భగవతీ ప్రజ్ఞాపారమితా సమాప్తా

అనువాదం

భగవానుడు:- సుభూతీ, మహాసత్త్వుడయిన బోధిసత్త్వుడెవరయిననూ అప్రమేయములు అసంఖ్యేయములు అయిన లోకధాతువులను సప్తరత్నములతో నింపి తథాగతులు, అర్హతులు అయిన సమ్యక్ సంబుద్ధులకు దానము చేసెననుకొనుము. ఒకానొక కులపుత్రుడుగానీ కులదుహితగానీ ప్రజ్ఞాపారమితయైన ఈ ధర్మపర్యాయము నుండి కనీసము నాలుగు పాదములనయిననూ గ్రహించుటవలన ధారణ చేయుటవలన వచించుటవలన అధ్యయనము చేయుటవలన మరియు ఇతరులకు విస్తారముగా ప్రకాశపరచుటవలన పొందెడి పుణ్యస్కంధము పైన తెలిపిన పుణ్యస్కంధము కంటెనూ ఎంతయో ఎక్కువ. అప్రమేయము, అసంఖ్యేయము. ప్రజ్ఞాపారమితను ఎట్లు ప్రకాశపరచవలెను? ప్రకాశపరచకపోవడము ద్వారా ప్రకాశపరచవలెను. కనుకనే ప్రకాశపరచును అని చెప్పబడినది.

సంస్కృతములను(conditioned things) తారకలవలె, తిమిరమువలె, దీపమువలె, మాయాప్రదర్శనమువలె, నీటిబుడగవలె, స్వప్నమువలె, మెరుపుతీగెవలె, మబ్బుతునకవలె చూడవలెను.

భగవానుని భాషణమునకు సుభూతి మరియు భిక్షువులు, భిక్షుణిలు, ఉపాసకులు, ఉపాసికలు, బోధిసత్త్వులు మరియూ దేవతలు, మనుష్యులు, అసురులు, గంధర్వులు అభినందించినారు

ఆర్యవజ్రచ్ఛేదిక భగవతి ప్రజ్ఞాపారమిత అనువాదం సమాప్తం

ఉపమలు (parables)

భిన్నభిన్న మనస్తత్వాలకు సరిపడే విధంగా బుద్ధుని ఉపదేశాలు భిన్నభిన్నంగా ఉంటాయి. "ఈ ఉపదేశం నాలాంటివాడికే" అని భావించుకొని పాఠకులు ఉపదేశాలను తమకు తోచిన రీతిలోనూ అవగాహన చేసుకొనవచ్చును.

బుద్ధుడు ఉపాయ కౌశల్యంతో (skill in means) వినేయజనుల (trainees) దుఃఖ విముక్తి కోసం బోధనలు నానా విధాలుగా చేశాడు. ఆ వినేయజనుల్లో "నేనూ ఒకడిని" అనుకొని గ్రంథాన్ని పఠించాలి. బుద్ధుని ఉపాయ కౌశల్యాన్ని తెలిపే ఉపమలను* (parables) రెంటిని సద్ధర్మ పుండరీకం నుండి తీసుకొని పాఠకులకు అందిస్తున్నాను.

* * * *

ఏకయానం

ఒకానొక నగరంలో ధనికుడైన గృహపతి ఉన్నాడు. అతనికి ఒక పెద్ద భవనం ఉన్నది. అంత పెద్ద భవనమైనా దానికి ఉన్నది ఒకే ఒక ద్వారమే. ఒకనాడు ఆ భవనానికి నిప్పంటుకొని అన్ని వైపులా జ్వాలలు వ్యాపించాయి. గృహపతి వెంటనే క్షేమంగా బైటకు వచ్చేశాడు.

---

* ఉపమ = literary device

"హమ్మయ్య, బ్రతికి బయట పడ్డాను" అని అతను సంతుష్టి చెందలేదు. ఇలా విచారించాడు:

నాకు బలం ఉంది కనుక ఈ అగ్నిజ్వాలల్లో చిక్కుకోకుండా దగ్ధం కాకుండా బైటకు రాగలిగాను. కానీ నా పిల్లలు భవనం లోపల రకరకాల ఆటల్లో మునిగియున్నారు. ఈ భవనాన్ని జ్వాలలు చుట్టుముట్టి యున్నాయనే భయంకర సత్యాన్ని గమనించకుండానే చిత్తాలను ఆటల్లో లగ్నం చేసియున్నారు. నాకు బలం ఉంది, శక్తి ఉంది. లోనికి వెళ్లి నేను వాళ్లనందర్నీ నా మూపున పెట్టి తీసుకురాగలను. కానీ వాళ్లు నా చేతికి అందుతారా? ఆటలాడుకోనీయకుండా అడ్డు పడుతున్నాడని ఆ చపలురు, చంచలురు, బాలజాతీయులు (foolish fellows) నన్ను ధిక్కరిస్తారు. నాచేతికి అందకుండా ఇటుఅటూ ఈ భవనంలోనే పరుగులు తీస్తారు. ఏమి చేయాలి? సరే, వాళ్లను ఇక్కడ్నుంచే హెచ్చరించి చూస్తాను" అనుకొని "బాలకులారా, ఈ భవనం అగ్నిజ్వాలలచే ఆదీప్తమై ఉన్నది. ఆలస్యం చేశారంటే మాడి మసి అవుతారు. వేగిరంగా బయటకు వచ్చేయండి" అని అరచి చెప్పాడు. భవనంలోని ఆ బాలజాతీయులు (foolish fellows) ఆ హెచ్చరికను ఖాతరు చేయలేదు. "ఏమిటీ గోల" అని విసుక్కొంటూ ఆటల్లోనే ఉండిపోయారు. ఇక లాభం లేదనుకొని గృహపతి ఒక ఉపాయం ఆలోచించాడు. ఆ బాలస్వభావుల రుచులు (tastes and interests) ఏమిటో అతనికి తెలుసు. ఆ రుచుల గాలం వేసి వాళ్లనందరినీ బైటకు లాగాలనుకొన్నాడు. "కుమారులారా, ఇదిగో మీకిష్టమైన

ఆటవస్తువులు–గోరథాలు, ఒంటె రథాలు, జింక రథాలు తెప్పించాను. వేగంగా రండి. వచ్చి తీసుకోండి. ఆలస్యం చేశారంటే ఇంకెవర్తెనా వచ్చి పట్టుకెళ్లిపోతారు" అని అరచి చెప్పాడు. ఆ ఆకర్షణ వచనాలను వినీవినగానే ఆ బాలకులందరూ "నేను ముందు నేను ముందు" అని ఒకరితో ఒకరు పోటీ పడుతూ భవనం వెలుపలికి పరుగెత్తుకొని వచ్చేశారు. గృహపతి చాలా ఆనందించాడు. కానీ ఆ బాలకులకు నానా రకాల బొమ్మ రథాలకు బదులు చక్కని గోరథాలను నిజమైనవాటిని ఒకే విధంగా ఉన్నవాటిని తలా ఒకటి చూపించాడు. గృహపతికి మృషావాదం (falsehood) అంటగట్టడానికి లేదు. పిల్లల క్షేమం కోరి ఉపాయకౌశల్యాన్ని (skill in means) ప్రదర్శించాడు. అలాగే బుద్ధుడు కూడా నానా రకాల వినేయ జనులను (trainees) త్రివిధ దుఃఖజ్వాలల నుండి బయట పడవేయడం కోసం వారివారికి సరిపడే (suitable) శ్రావకయానం, ప్రత్యేకబుద్ధయానం, మహాయానం బోధనల ద్వారా వాళ్లను బయట పడవేసి ఆపైన అందరికీ ఒకే యానం– బుద్ధయానం చూపించాడు.

* * * * *

దరిద్రపురుషుడు

దరిద్రపురుషుడు చిన్నపిల్లవాడుగా ఉన్నప్పుడు తండ్రి మీద అలిగి ఇంటిని వదలి దేశాంతరం వెళ్లిపోయి పాతికేండ్లు ఎలాగో బ్రతుకును ఈడ్చుకొంటూ వచ్చాడు. బ్రతుకు మరీ దుర్భరం

అయిపోయింది. పని దొరకడం లేదు. పొట్టపోసుకొనేందుకు ఆ దరిద్రపురుషుడు పనులు వెదుక్కుంటూ జనపదం నుండి జనపదానికి తిరుగుతున్నాడు. దరిద్రపురుషుడు పాతికేండ్ల క్రితం ఇల్లు వదలిన కొన్నాళ్లకే దరిద్రపురుషుని తండ్రి కూడా స్వస్థలం వదలి వేరే నగరం చేరి అక్కడ చిన్న వాణిజ్యం మొదలు పెట్టాడు. అదృష్టం కలిసి వచ్చి అతడు కొన్నేండ్లకు మహాధనికుడయిపోయాడు. ఇంద్రభవనాన్ని తలదన్నే విధంగా కనిపించే అతని భవనం వందలకొలది పరిచారక జనంతో ఎప్పుడూ కోలాహలంగా ఉంటుంది. ఎంత సంపద చేరినా అతని హృదయంలో వెలితిని అది పోగొట్టలేకపోయింది. ఇల్లు వదలి పారిపోయిన పుత్రకుణ్ణి అనుదినం స్మరిస్తూ ఉండేవాడు. "నేనిప్పుడు జీర్ణుడనయ్యాను, వృద్ధుడనయ్యాను, మహల్లికుడనయ్యాను. ఈ అవసాన దశలో ఎన్నో ఏండ్ల క్రితం నష్టపోయిన నా కుమారుడు తటాలున కనిపిస్తే ఎంత బాగుండును! అతనికి ఈ సమస్త సంపదను అప్పగించినపుడు కలిగే ఆనందాన్ని అనుభవించే రాత నా నుదట ఉందో లేదో? బాబూ, ఎక్కడున్నావురా?" అని పరితపిస్తూ ఉండేవాడు.

దరిద్రపురుషుడు పని వెదుక్కుంటూ ఆ నగరం వచ్చి చేరాడు. ఆ నగర పౌరుడొకడు అతని దీనస్థితికి జాలి చెంది "ఓయీ దీనుడా, అదిగో కనిపిస్తున్నదే మాయామహలు లాంటి ఆ పెద్ద భవనం. అక్కడికి వెళ్లావంటే నీకు ఏదో ఒక పని తప్పక దొరుకుతుంది" అన్నాడు.

దరిద్రపురుషుడు ఆ భవనాన్ని సమీపించాడు. భవన మహాద్వారం ముందు రత్నఖచిత బంగారు సింహాసనం మీద ఠీవిగా

ఆసీనుడైయున్న వృద్ధ తేజోమూర్తిని చూశాడు. బ్రాహ్మణ క్షత్రి
వైశ్య ప్రముఖులు అనేకమంది ఆయన ముందు చేతులు కట్టుకొ
నిలబడి ఏవేవో విజ్ఞాపనలు చేస్తుండడం కూడా చూశాడు.
దృశ్యాన్ని చూడగానే దరిద్రపురుషుడు బెదిరిపోయాడు. అది
రాజదర్బారు అనుకొన్నాడు. రాజభటులు చూశారంటే చావగొట్టారే
అని భయపడి "ఇంకొక క్షణం కూడా ఇక్కడ నిలబడి యుండ
క్షేమం కాదు. వెంటనే ఇక్కడ్నుంచి ఏ దరిద్రవీధికైనా వేగంగా వెళ్లిపోవ
మంచిది" అనుకొని పరుగెత్తాడు.

ఆ మహాధనికవృద్ధుడు అతణ్ణి చూడగానే తన కుమార
అతడు అని గుర్తించాడు. తప్పిపోయిన కుమారుడు చిరకాలా
మళ్లీ కనబడగానే అతడు తుష్టుడయ్యాడు (contente
ఉదగ్రుడయ్యాడు (elated). ఆత్తమనస్కుడయ్యాడు (joyfu
ప్రముదితుడయ్యాడు (over joyed). ప్రీతిసౌమనస్యజాతుడయ్యా
(jubilant)." "ఆశ్చర్యం పరమాశ్చర్యం" అనుకొని "పారిపోతున్న అత
పట్టుకోండి" అని తన మనుషులను ఆజ్ఞాపించాడు. వాళ్లు
దరిద్రపురుషుణ్ణి వెంబడించి పట్టుకొన్నారు. దరిద్ర పురుషు
భీతుడయ్యాడు. త్రస్తుడయ్యాడు. సంవిగ్నుడయ్యాడ
ఉద్విగ్నమానసుడయ్యాడు. బిగ్గరగా ఏడుస్తూ "దొరలారా, మీ కా
పట్టుకొంటాను. నన్ను వదలండి. నేను ఏ తప్పూ చేయలేదు. దేవ
మీద ఒట్టు" అని దీనదీనంగా మొరపెట్టుకొన్నాడు. వాళ్లు అత
మాటలను పట్టించుకోలేదు. కుయ్యో మొర్రో అని ఏడుస్తున్న అత

బరబరా లాక్కెళ్లారు. తనకు పడబోయే దండన గురించి లేనిపోనివి ఊహించుకొని దరిద్రపురుషుడు మూర్ఛ చెందాడు.

వృద్ధగృహపతి ఉపాయకౌశల్యం (skill in means) కలిగినవాడు. "ఆ దరిద్ర పురుషుణ్ణి ప్రేమగా దగ్గరకు చేర్చి 'నాయనా, నీవు దరిద్ర పురుషుడవు కావు. ఈ అపార సంపదకు ఏకైక వారసుడవు' అంటే ఆ దరిద్రపురుషుడు నమ్మడు. మరింతగా బెదిరిపోయి సందు చిక్కితే ఏ దరిద్రవీధికో పారిపోయి దాక్కుంటాడు. కనుక అతణ్ణి మెల్లమెల్లగా దారిలోకి తీసుకరావాలి" అనుకొని కార్యనిర్వహణాధికారితో (manager) "ఆ దరిద్రపురుషుడు మూర్ఛనుండి లేచాక 'బంధవిముక్తుడవు (free man) నీవు. ఇక నీ ఇష్టం వచ్చిన దిక్కుకు వెళ్లవచ్చు' అని చెప్పి మొదట అతని భయాన్ని పోగొట్టుము. పని దొరక్క అల్లాడే వ్యక్తిలా కనిపిస్తున్నాడు. పారిశుద్ధ్యం పని ఇచ్చి ఉండటానికి ఒక కుటీరం కేటాయించు" అన్నాడు.

* * *

దరిద్ర పురుషుడు పరమానందంగా అక్కడ పారిశుద్ధ్యం పనిలో చేరాడు. కొన్నాళ్లు గడిచింది. గృహపతి ప్రతిదినమూ మేడ మీది గదినుండి ఆ దరిద్ర పురుషుణ్ణి గమనిస్తూనే ఉన్నాడు. ఒకనాడు గృహపతి తన అమూల్య వస్త్రాభరణాలను తీసివేసి మారువేషం ధరించాడు. ఆ దరిద్ర పురుషుడు ఏ అవతారంగా కనిపిస్తున్నాడో అదే విధమైన వేషం వేసుకొన్నాడు. ఒక చేత చీపురుకట్ట మరో చేత

ఒక చిన్న గంప పట్టుకొని తనూ అచ్చం ఒక పనివానిలా కనిపిసు
దరిద్రపురుషుడు పని చేసే చోటుకు వెళ్లి "ఎవరు నాయనా
ఇక్కడ కొత్తగా పనిలో చేరావా? నిన్ను చూస్తుంటే చచ్చి స్వర్గ
ఉన్న నా కుమారుణ్ణి చూసినట్లే ఉంది. 'పుత్రా' అని నిన్ను న
పిలుస్తాను. నీవు 'నాన్నా' అని బదులు పలికితే అదే నాకు చా
ఇలా పరిచయం ప్రారంభించి ప్రతిదినమూ దరిద్రపురుషుడికి కని
ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చాడు. ఇలా కొన్నాళ్లు గడిచాక ద
పురుషుడు ఆ వృద్ధ కార్మికునిపట్ల తండ్రి అనే భావన కలిగించుకొన

* * * * *

ఒకనాడు గృహపతికి తన మరణ గడియలు సమీపిస్తున్నా
పించి అధికారులను, పురప్రముఖులను, పురోహితులను, భృత్యు
తన శయనం వద్దకు రప్పించి పాతికేండ్ల నాటి తన గత జీ
వివరాలు చెప్పి నష్టపుత్రకుడు మళ్లీ ఎలా కనిపించాడో కూడా
ఆస్తికంతటికీ అతణ్ణి వారసుడుగా ప్రకటించాడు.

దరిద్రపురుషుడికి భవనం నుండి పిలుపు వచ్చింది. "ఈ
నాన్నగారు కనిపించడం లేదు. నాకు చెప్పకుండా ఎక్కడికెళ్లా
అని బెంగతో ఉన్నట్టి ఆ దరిద్ర పురుషుడు అన్యమనస్కంగానే భవనం
వెళ్లాడు. అధికారులు, పురప్రముఖులు, పురోహితులు, భృతు
పరివేష్టితుడై శయ్య మీద ఒక వైపుగా తిరిగి పడుకొనియున్న
చూశాడు. దరిద్రపురుషుడికి నమ్మశక్యం కావడం లేదు. పరమాశ

చెందాడు. 'పుత్రా పుత్రా' అని ఇన్నాళ్లు ఆప్యాయంగా పలకరిస్తూ వాత్సల్యాన్ని కుండపోతగా తన మీద కుమ్మరిస్తూ వచ్చిన తోటి పనిమనిషి ఆ శయ్య మీద అలా కనిపించడం ఆశ్చర్యం కాక మరేమిటి? "నేనొక దరిద్ర పురుషుడను" అని ఇన్నాళ్లుగా భావిస్తూ వచ్చిన అతడు ఆ క్షణంలోనే ఆ హీనభావాన్ని త్యజించాడు. "నేనొక మహాధనికుడను" అనుకొన్నాడు.

ఇక్కడికి ఉపమ (parable) అయిపోయింది. ఆ గృహపతిలాగానే బుద్ధుడు కూడా వినేయజనుల్లోని న్యూనతా భావాన్ని, దైన్యభావాన్ని తొలగిస్తాడు. బుద్ధుని బోధనలు కొంచెం అర్థమైనా చాలు మనిషిలో అధ్యాత్మిక అభిజాత్యం (spritual aristocracy) కలుగుతుంది. దైన్యం పటాపంచలవుతుంది.

* * * * *

అనువాదకుని ప్రణిధి:

ఈ సూత్రాన్ని చదివినందువల్ల, అనువదించినందు వల్ల కొంతమేరకు వివరించి ఇతరులకు తెలియజెప్పినందు వల్ల నాకు లభించిన అప్రమేయము, అసంఖ్యేయము అయిన పుణ్యస్కంధము సర్వ సత్త్వహితానికి వినియోగమగునుగాక !